


www.aksharamtelugudaily.com

RNI NO: TELTEL/2018/75419

# సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

SUPHALA AKSHARAM

Sunday, 27th July 2025 EDITOR: SHAIK.YACOOB PASHA PAGES: 12 VOLUME: 08 ISSUE: 121 COST: 3/- TELANGANA

ఆదివారం 27 జూలై 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 121 వెల : రూ.3/- తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## భారత సైనిక వ్యవస్థ మరింత పటిష్టం

భవిష్యత్ ముప్పును ఎదుర్కొనేలా వ్యూహం
దళాలతో కలిపి ప్రత్యేంగా రుద్ర విభాగం
సైన్యాధిపతి జనరల్ ఉపేంద్ర ద్వివేది వెల్లడి



# సిద్ధాంత రాజకీయలు లేవు..స్విగ్గీ పాలిటిక్స్ నడుస్తున్నాయ్

తెలంగాణ ఏర్పాటులో జైపాల్ రెడ్డి కీలకభూమిక
సిద్ధాంత రాజకీయాలకు కట్టుబడ్డ నేత జైపాల్
జైపాల్ రెడ్డి డెమక్రసీ అవార్డు ప్రదాన కార్యక్రమంలో సీఎం రేవంత్

**హైదరాబాద్,జూలై26** : ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో దివంగత నేత జైపాల్ రెడ్డి పాత్ర ఎన్నటికీ మరువలేనిదని, ఆయన సహకారం లేకుంటే పృత్రేక రాష్ట్రం వచ్చేది కాదని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమ సమయంలో ఆయన సమయస్ఫూర్తి ఎంతో పనికొచ్చిం దన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం జైపాల్ రెడ్డి ఎంతో చొరవ చూపారని సోనియా గాంధీ కూడా ఓసారి చెప్పారని రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. శనివారం హైదరాబాద్‌లో క్యాపిటల్ ఫౌండేషన్ సొసైటీ-, ఇక్‌ఫై నిర్వహించిన ఎస్. జైపాల్ రెడ్డి స్మారక అవార్డు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ప్రముఖ ఆర్థిక నిపుణులు మోహన్ గురుస్వామికి జైపాల్ రెడ్డి డెమెక్రసీ తొలి అవార్డు అందజేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. జైపాల్ రెడ్డికి ప్రతిపక్ష పార్టీలతో కేవలం సిద్ధాంతపరంగా మాత్రమే విభేదాలు ఉండేవని, రాజకీయాల్లో ఆయన 40 ఏళ్ల పాటు- అజాతశత్రువుగా ఉన్నారని కొనియాడారు. సమాచార హక్కు చట్టం రావడంలో జైపాల్ రెడ్డి పాత్ర ఎంతో ఉందన్నారు. సంస్కరణల అమలుకు






# డిఎ శివకుమార్, సిద్దరామయ్యల మధ్య తీవ్ర విభేదాలు

ఢిల్లీలో ఇరు నేతల అధికారులు బాహాబాహీ
ఆలస్యంగా వెలుగు చూసిన ఘటన

న్యూఢిల్లీ,జూలై24: 'సీఎం మార్పు' అంశంపై కర్ణాటక రాజకీయాల్లో తీవ్ర చర్చ జరుగుతున్న వేళ అనూహ్య ఘటనలు చోటుచేసుకుంటున్నాయి. ఐదేళ్లూ తానే ముఖ్యమంత్రినని సిద్ధరామయ్య చెబుతున్నా.. తన చేతుల్లో ఏమీ లేదని డీకే శివకుమార్ అంటున్నా సీఎం పీఠం విషయంలో సిద్ధూ, డీకే వర్గాల మధ్య మాటల యుద్ధం కొనసాగుతూనే ఉంది. ఈ నేపథ్యంలో మరో కీలక విషయం తెరపైకి వచ్చింది. ఇటీవల దిల్లీలోని కర్ణాటక భవన్‌లో కర్ణాటక సీఎం, డిప్యూటీ- సీఎంల ప్రత్యేక అధికారులు పరస్పరం దాడి చేసుకున్నట్లు- పార్టీ వర్గాలు వెల్లడిస్తున్నాయి. దీంతో కర్ణాటక ప్రభుత్వంలో లుకలుకలు మరోసారి బయటపడ్డాయి. పార్టీ వర్గాల ప్రకారం.. సిద్ధరామయ్య వద్ద ప్రత్యేక అధికారిగా విధులు నిర్వహిస్తున్న మోహన్‌కుమార్ అనే అధికారి తనను షూతో కొట్టినట్లు- శివకుమార్ వద్ద పనిచేసే ప్రత్యేక అధికారి ఆంజనేయ ఆరోపించారు.



# భద్రాద్రి వద్ద పెరుగుతున్న గోదావరి మట్టం



**భద్రాచలం,జూలై26:** ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలతో భద్రాచలం వద్ద గోదావరిలో క్రమంగా నీటిమట్టం పెరుగుతున్నది. శనివారం 11 గంటలకు భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం 34.4 అడుగులకు చేరింది. దీంతో స్నాన ఘట్టాల ప్రాంతం వద్ద మెట్లు- వరద నీటిలో మునిగిపోయాయి. ఎగువ నుంచి వస్తున్న వరదతో నీటిమట్టం మరింత పెరుగుతుందని అధికారులు తెలిపారు. వరద ఉధృతి నేపథ్యంలో లోతట్టు- ప్రాంతాల ప్రజలకు హెచ్చరికలు జారీచేశారు. కాగా, దుమ్ముగూడం మండలం పర్ణశాల వద్ద పర్యాటక ప్రదేశం నార చీరల ప్రాంతం వరద నీటిలో మునిగిపోయింది. దీంతో పర్యాటకులను ఆపివేశారు. చర్ల మండలంలోని తాలిపేరు ప్రాజెక్టుకు కూడా భారీగా వరద నీరు వచ్చి చేరుతున్నది. ఈ నేపథ్యంలో లోతట్టు- ప్రాంతాల ప్రజలను అధికారులు అప్రమత్తం చేశారు. వరద ప్రభావిత ప్రాంతాల నుంచి సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు ఏర్పాట్లు- చేస్తున్నారు.

## సిఎం రేవంత్‌పై అనుచిత వ్యాఖ్యలు

### ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిపై కేసు నమోదు



హైదరాబాద్,జులై 26: సిఎం రేవంత్ రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు గాను బీఆర్ఎస్ నాయకుడు, హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిపై కేసు నమోదైంది. రాజేంద్ర నగర్ పోలీసులు ఆయనపై కేసు నమోదు చేశారు. శుక్రవారం నాడు మిడియాతో మాట్లాడిన ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి.. సీఎం రేవంత్ రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేశారు. దీంతో ఈ వ్యాఖ్యలపై కాంగ్రెస్ శ్రేణులు ఆగ్రహం వ్యక్తం చేశాయి. ఈ క్రమంలో రాజేంద్రనగర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి.. కౌశిక్ రెడ్డిపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు మేరకు ఆయనపై కేసు నమోదు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కౌశిక్‌రెడ్డి అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారని రాజేంద్రనగర్‌కు చెందిన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో ఎమ్మెల్యేపై పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్టు- రాజేంద్రనగర్ పోలీసులు తెలిపారు. సిఎంపై చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపాయి. దీంతో కౌశిక్‌రెడ్డి నివాసానికి ఆయన మద్దతుదారులు, బిఆర్ఎస్ శ్రేణులు భారీగా చేరుకున్నారు. కొండాపూర్‌లోని కొల్లా లగ్జరీస్‌లో ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి నివాసం ఉండగా, ఆయన ఇంటిపై ఏ క్షణమైన దాడి జరిగే అవకాశం ఉందనే సమాచారంతో పోలీసులు భారీగా మోహరించారు. కాంగ్రెస్ పార్టీ శ్రేణులు దాడి చేస్తే అడ్డుకునేందుకు తామంతా సిద్ధంగా ఉన్నామని బిఆర్ఎస్ కార్యకర్తలు తెలిపారు.

# గోవా గవర్నర్‌గా అశోక్‌గజపతి ప్రమాణం

### హాజరైన లోకేశ్ పలువురు టిడిపి నేతలు

పనాజి,జూలై24: గోవా గవర్నర్‌గా పూసపాటి అశోక్ గజపతిరాజు శనివారం ప్రమాణ స్వీకారం చేశారు. బాంబే హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఆలోక్ అరాధే ఉదయం 11.30 గంటలకు రాజ్‌భవన్ బంగ్లా దర్బార్ హాల్‌లో అశోక్ గజపతిరాజుతో ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమానికి కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు, ఎపి మంత్రులు నారా లోకేష్, సంధ్యారాణి, కొండపల్లి శ్రీనివాస్‌తో పాటు- పలువురు టిడిపి ఎంపీలు హాజరయ్యారు. ప్రమాణ స్వీకారం నేపథ్యంలో అశోక్ గజపతి రాజు తన కుటుంబ సభ్యులతో కలసి శుక్రవారం ఉదయమే గోవాకు చేరుకున్నారు. ఆయన వెంట కుమార్తె స్థానిక ఎమ్మెల్యే పూసపాటి అదితి విజయలక్ష్మి, భార్య సునీలాగజపతి, ఇతర కుటుంబ సభ్యులు వెళ్లారు. అశోక్ గజపతిరాజు ప్రమాణ స్వీకారానికి జిల్లాలో ఉన్న అభిమానులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు వందల సంఖ్యలో గోవాకు తరలి వెళ్లారు. గోవా గవర్నర్‌గా పూసపాటి అశోక్ గజపతిరాజు ప్రమాణ స్వీకారంలో పాల్గొనేందుఉ టిడిపి శ్రేణులు కూడా హాజరయ్యారు. ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రమోద్ సావంత్, మంత్రివర్గ సభ్యులు, ఏపీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు, కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు, ఏపీ మంత్రులు నారా లోకేశ్, సంధ్యారాణి, తెలుగుదేశం ఎంపీలు, ఏపీ బీజేపీ అధ్యక్షుడు, నేతలు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ప్రమాణస్వీకారం అనంతరం అశోక్ గజపతిరాజును గోవా అధికారులు పరిచయం చేసుకున్నారు. ముఖ్యమంత్రి ప్రమోద్ సావంత్ స్వయంగా పరిచయం చేశారు. అనంతరం మంత్రి నారా లోకేష్.. గజపతిరాజుకు బొకే ఇచ్చి.. శాలువా కప్పి సన్మానించారు.



# సిద్ధాంత రాజకీయాలు లేవు..స్విగ్గీ పాలిటిక్స్ నడుస్తున్నాయ్

జైపాల్ రెడ్డి ఎంతో తాపత్రయపడేవారన్నారు. కల్వకుర్తి ప్రాంతంలో మార్పుల కోసం జైపాల్ రెడ్డి ఎంతో కృషి చేశారని అన్నారు. తెలంగాణ నుంచి పీవీ నర్సింహా రావు తర్వాత అంత పేరు తెచ్చుకున్నది జైపాల్ రెడ్డి మాత్రమేనన్నారు. రాజకీయాల్లో ధన ప్రవాహం తగ్గాలని జైపాల్ రెడ్డి చెప్తుండేవారని ఆయన నమ్మిన సిద్ధాంతాన్ని మేం ముందుకు తీసుకెళ్తామని స్పష్టం చేశారు. వ్యక్తిగత రాజకీయాలకంటే సిద్ధాంతపరమైన రాజకీయాలు ముఖ్యమన్నారు. ప్రస్తుతం ఐడియోలాజికల్ పాలిటిక్స్ పోయి స్విగ్గీ పాలిటిక్స్ వచ్చాయని.. సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేసేవాళ్లు దేశ రాజకీయాల్లో తగ్గుతూ వస్తున్నారని.. ఇది ప్రజాస్వామ్యానికి ప్రమాదమని అభిప్రాయపడ్డారు. యూనివర్శిల నుంచే సిద్ధాంత పరమైన రాజకీయాలు తయారు అవుతాయని పేర్కొన్నారు. జైపాల్‌రెడ్డి నమ్మిన సిద్ధాంతాన్ని ముందుకు తీసుకెళ్తామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ఇవాళ రాజకీయాలు ప్రమాదకరమైన దిశలో వెళ్తున్నాయి. ప్రజాస్వామిక విలువలు తగ్గి.. పొలిటికల్ మెనేజ్‌మెంట్ పెరిగిందని రేవంత్‌రెడ్డి అన్నారు. నాటి ఐడియాలజికల్ పాలిటిక్స్ పోయి ఇవాళ స్విగ్గీ పాలిటిక్స్ వచ్చాయని సీఎం రేవంత్ రెడ్డి ఆవేదన చెందారు.. దేశ రాజకీయాల్లో సైద్ధాంతిక రాజకీయాలు పోయి, మేనేజ్మెంట్ పాలిటిక్స్ కీరోల్ ప్లే చేస్తున్నాయని అభిప్రాయపడ్డారు. కార్యకర్తలు పోయి వాలంటీర్ వ్యవస్థ వస్తోందన్నారు. కార్యకర్తలు లేని రాజకీయాలు దేశ భవిష్యత్ కు ప్రమాదకరమన్న రేవంత్.. యూనివర్సిటీలలో విద్యార్థి రాజకీయలను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని అన్నారు.దేశ రాజకీయాల్లో ధన ప్రవాహం తగ్గించాల్సిన అవసరం ఉందని, ప్రతిపక్షాలు సహేతుకమైన సూచన చేస్తే తీసుకోవడానికి మాకు ఇబ్బంది లేదని రేవంత్ స్పష్టం చేశారు. అందుకే తాను ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి ఇప్పటి వరకు శాసనసభ నుంచి ఎవరినీ సస్పెండ్ చేయలేదని కూడా రేవంత్ రెడ్డి చెప్పారు.

# భారత సైనిక వ్యవస్థ మరింత పటిష్టం

న్యూఢిల్లీ,జూలై26): పాక్‌తో యుద్ధం, చైనాతో సరిహద్దు వివాదాల నేపథ్యంలో భారత సైన్యం ఎప్పటికప్పుడు వ్యూహాలను మారుస్తూ బలోపేతం అవుతోంది. ఇటీవలి ఆపరేషన్ సిందూర్‌లో మన బలగాల సత్తా చాటాయి. అయితే దీనిని మరింత ముందుకు తీసుకెళ్లే ప్రయత్నాలు జరుగుతూనే ఉన్నాయి. ఈ క్రమంలో శత్రుమూకల ఆట కట్టించేలా భారత సైన్యంలో ఓ శక్తిమంతమైన దళం ఏర్పాటైంది. భవిష్యత్తు ముప్పును ఎదుర్కొనేలా 'ఆల్ ఆర్మ్స్ బ్రిగేడ్'ను ఏర్పాటుచేసినట్లు సైన్యాధిపతి జనరల్ ఉపేంద్ర ద్వివేది వెల్లడించారు. దీనికి 'రుద్ర' అని పేరు పెట్టినట్లు తెలిపారు. శనివారం 'కార్గిల్ విజయ్ దివస్ ' సందర్భంగా ఆయన అమరవీరులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా రుద్ర ఏర్పాటును ప్రస్తావించారు. భారత సైన్యం ప్రస్తుత సవాళ్లను విజయవంతంగా ఎదుర్కోవడంతో పాటు- భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా ఉండేలా ఈ యూనిట్‌ను ఏర్పాటు చేసినట్లు- జనరల్ ద్వివేది వెల్లడించారు. పదాతిదళం, యాంత్రిక పదాతిదళం, సాయుధ యూనిట్లు- ఫిరంగిదళం, ప్రత్యేక దళాలు, మానవరహిత వైమానిక వ్యవస్థలు వంటి వ్యవస్థలతో కూడిన దళం ఇదని వెల్లడించారు. అన్ని దళాలకు ఇందులో భాగస్వామ్యం ఉంటుంది. సరిహద్దులోని శత్రువుల వెన్నులో వణుకు పుట్టించేందుకు భైరవ్ అనే లైట్ కమాండో బెటాలియన్ యూనిట్లను కూడా ఏర్పాటు-చేసినట్లు- తెలిపారు. కాగా.. ఇప్పటికే రెండు పదాతిదళ బ్రిగేడ్‌లు రుద్రలో భాగమైనట్లు అధికారిక వర్గాలు తెలిపాయి. ఈసందర్భంగా ఆపరేషన్ సిందూర్ గురించి కూడా ఆయన మాట్లాడారు. పహల్గాంలో జరిగిన ఉగ్రదాడి దేశం మొత్తాన్ని కలచివేసిందన్నారు. దీనికి ప్రతిస్పందనగా ఆపరేషన్ సిందూర్ చేపట్టి ఉగ్రవాదాన్ని సహించేది లేదనే గట్టి సందేశాన్ని పాకిస్థాన్‌కు ఇచ్చామన్నారు. దేశ ప్రజల విశ్వాసం, ప్రభుత్వం ఇచ్చిన స్వేచ్ఛ కారణంగా ఇది సాధ్యమైందన్నారు. మన ఐక్యత, సార్వభౌమత్వాన్ని సవాలు చేయడంతో పాటు- ప్రజలకు హాని చేయాలని చూసేవారికి ఇది సరైన సమాధానం చెప్పిందన్నారు. పాక్‌లోని ఉగ్రమూకల సదుపాయాలను నేలమట్టం చేయడంతో పాటు- ఆ దేశ దుందుడుకు చర్యలను కూడా అరికట్టామన్నారు. భారత్ నిర్ణయాత్మకమైన విజయం సాధించిందని వ్యాఖ్యానించారు. ఇదిలావుంటే కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా అమరవీరులకు భారత వాయుసేన ఘనంగా నివాళులర్పించింది. కార్గిల్ యుద్ధం నాటి చిత్రాలతో ప్రత్యేక వీడియోను రూపొందించింది. ఆ వీడియోను వాయుసేన తమ అధికారిక ఎక్స్ ఖాతాలో పంచుకుంది. అమరవీరుల ధైర్యం, త్యాగం దేశ ప్రజలకు స్ఫూర్తినిస్తూనే ఉంటుందని పేర్కొంది. 1999 మే-జులై మధ్య భారత్, పాకిస్థాన్ మధ్య కార్గిల్ యుద్ధం జరిగిన విషయం తెలిసిందే. ముజాహిదీన్ల ముసుగులో నియంత్రణ రేఖ దాటి భారత భూభాగంలోకి చొచ్చుకు వచ్చిన శత్రు సైన్యాలు కార్గిల్‌లో ఖాళీగా ఉన్న కీలక స్థావరాలను వశం చేసుకున్నాయి. వీరి ఆక్రమణను తెలుసుకున్న భారత సైన్యం 'ఆపరేషన్ విజయ్'ను ప్రారంభించి.. ఎదురుదాడి చేసి స్థావరాలను తిరిగి సొంతం చేసుకుంది. ఇది జరిగి నేటికి సరిగ్గా 26 ఏళ్లు పూర్తయింది. అప్పటి నుంచి ప్రతి ఏటా జులై 26న కార్గిల్ విజయ్ దివస్‌ను నిర్వహించుకుంటూ అమరవీరులకు నివాళులర్పిస్తున్నారు.

# 30న నిసార్ రాకెట్ ప్రయోగం

## అమెరికాతో సంయుక్తంగా తయారీ
## క్రయోజనిక్ ఇంజన్ సాంకేతికతలో భారత్ విజయం

బెంగలూరు,జూలై26: భారత్, అమెరికా కలిసి సంయుక్తంగా తయారు చేసిన 'ఎర్త్ ఇమేజింగ్ శాటిలైట్ అయిన సింథటిక్ ఎపర్చర్ రాడార్ శాటిలైట్ ప్రయోగానికి సిద్ధంగా ఉంది. ఇది ఒక సాంకేతిక అద్భుతం, గేమ్ ఛేంజర్‌గా మారుతుందని చెబుతున్నారు. ప్రకృతి వైపరీత్యాలు నుంచి ప్రాణాలను కాపాడేందుకు ఈ శాటిలైట్ ఉపయోగపడుతుంది. 1.3 బిలియన్ డాలర్ల పైగా ఖర్చుతో భారత్, అమెరికాలు కలిసి ఈ శాటిలైట్‌ని రూపొందించాయి. భారత్ లోని శ్రీహరికోట లాంచింగ్ సెంటర్ నుంచి ఈ ఉపగ్రహ ప్రయోగం జరుగుతుంది. భారతీయ రాకెట్ ద్వారా నిసార్‌ని కక్ష్యలోకి ప్రవేశపెట్టనున్నారు. ఒకప్పుడు, 90లలో అమెరికన్లు ఈ రాకెట్ అభివృద్ధిని దెబ్బతీయాలని చూశారు, ఇప్పుడు అదే రాకెట్ ద్వారా నిసార్ అంతరిక్షంలోకి ప్రవేశపెట్టబడుతుంది. జూలై 30న ఈ రాకెట్ శ్రీహరికోట నుంచి లాంచ్ చేయబడుతుంది.

ఇస్రో చెబుతున్న దాని ప్రకారం.. నిసార్ ఉపగ్రహం 2392 కిలోల బరువు ఉంటుంది. 12 రోజుల వ్యవధిలో ఇది మొత్తం భూమిని అన్ని వాతావరణాలు, పగలు, రాత్రుల్ని స్కాన్ చేసి డేటా ఇస్తుంది. నిసార్ భూమి ఉపరితలంపై మార్పులను, మంచు పలకల కదలికలు, వృక్ష సంపద మార్పులు చేర్పులను గుర్తించగలదు. దీనిని జియోసింక్రోనస్ శాటిలైట్ లాంచ్ వెహికల్ మార్క్ 2 రాకెట్ ఉపయోగించి ప్రయోగిస్తారు. ఇది దేశీయంగా అభివృద్ధి చేసిన క్రయోజనిక్ ఇంజన్‌తో పనిచేసే రాకెట్. 90లలో ఈ సాంకేతికత భారత్‌కు రష్యా నుంచి అందకుండా అమెరికా అడ్డుకుంది. ఎక్కువ బరువు ఉండే, ఎర్త్ సింక్రోనస్ ఆర్బిట్‌లో ఉపగ్రహాలను ప్రవేశపెట్టడానికి భారీ రాకెట్లు- అవసరం అవుతాయి. ఇది క్రయోజనిక్ టెక్నాలజీ ఉపయోగించుకుంటుంది. భారత్ సొంతగా తన క్రయోజనిక్ టెక్నాలజీని అభివృద్ధి చేసుకునేందుకు 20 ఏళ్లు కష్టపడింది. అమెరికా తిరస్కణలు భారత్‌ని మరింత సమర్థంగా పనిచేసేలా చేసింది. ఈ టెక్నాలజీ పొందకుండా భారత్‌పై ఆంక్షలు, ఒత్తిడిని కూడా ప్రయోగించింది. భారత శాస్త్రవేత్తలు ఎంతో కష్టపడి ఈ టెక్నాలజీని అభివృద్ధి చేశారు. ప్రస్తుతం, ఈ



నిసార్ శాటిలైట్‌ని జీఎస్ఎల్వీ మార్క్ -2 రాకెట్ ద్వారా ప్రయోగిస్తున్నారు. దీనికి స్వదేశీ క్రయోజనిక్ ఇంజన్లను వాడుతున్నారు. చివరకు అమెరికా అహంకారాన్ని భారత్ సవాల్ చేసి ఈ టెక్నాలజీని సాధించింది. నిసార్ నాసా, ఇస్రోల 50:50 శాతం భాగస్వామ్యంతో తయారవుతోంది. నిసార్ ప్రాజెక్ట్ కోసం భారత్ ఏకంగా రూ. 800 కోట్లు- ఖర్చు చేసింది.ఈ శాటిలైట్ భూమి, మంచు ఉపరితలాలను ప్రతీ 12 రోజులకు రెండుసార్లు స్కాన్ చేస్తుంది. భారత్ ఎస్-బ్యాండ్ రాడార్‌ను అందించడమే కాకుండా, రాకెట్ లాంచింగ్, ప్రయోగ సేవలను కూడా అందిస్తోంది. నిసార్ నిర్మాణానికి దాదాపుగా 11 ఏళ్లు పట్టింది.

# డిఎ శివకుమార్, సిద్దరామయ్యల మధ్య తీవ్ర విభేదాలు

షూతో కొట్టి పార్టీ నేతల ముందు తన గౌరవానికి భంగం కలిగించి నందువల్ల.. అతడిపై చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. గతంలో కూడా మోహన్‌కుమార్‌కు పలువురు ఉన్నతాధికారులతో దురుసుగా ప్రవర్తించిన చరిత్ర ఉందని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ విషయం తన దృష్టికి వచ్చిందని రెసిడెంట్ కమిషనర్ ఇమ్‌కోంగ్ల జమీర్ తెలిపారు.

ఆంజనేయ తనతో దురుసుగా ప్రవర్తించినట్లు- సీఎం ప్రత్యేక అధికారి మోహన్‌కుమార్ ఆరోపించారు. ఆయనే తన ఛాంబర్‌లోకి వచ్చి బెదిరింపులకు పాల్పడ్డాడని తెలిపారు. అయితే ఈ ఘర్షణకు సంబంధించిన సీసీటీ-వీ ఫుటేజీని కార్యాలయంలోని అవుట్ సోర్సింగ్ సిబ్బంది తొలగించినట్లు- తెలుస్తోంది. ఈ విషయంపై ముఖ్యమంత్రి సిద్ధరామయ్యను అడుగగా ఇరువురు అధికారుల మధ్య జరిగిన ఘర్షణ విషయం తన దృష్టికి రాలేదని అన్నారు. అసలు ఏం జరిగిందో పూర్తి వివరాలు తెలుసుకున్నాక దీనిపై మాట్లాడతానని పేర్కొంటూ సమాధానం దాటవేశారు. అయితే పదోన్నతులు, పోస్టింగ్‌ల విషయంలో ఇరువురు అధికారుల మధ్య పలుమార్లు విభేదాలు తలెత్తినట్లు- పార్టీ వర్గాలు పేర్కొంటు-న్నాయి. రాష్ట్రంలో సీఎం మార్పు వార్తల వేళ ఈ ఘటన చోటుచేసుకోవడం చర్చనీయాంశంగా మారింది.

## ఛత్తీస్‌ఘడ్‌లో ఎన్‌కౌంటర్

రాయ్‌పూర్,జూలై26: ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ జిల్లాలో మరోమారు ఎన్‌కౌంటర్ చోటుచేసుకుంది. ఈ ఘటనలో నలుగురు మావోయిస్టులు మృతి చెందారు. ఘటనాస్థలి నుంచి భారీగా ఆయుధాలను భద్రతాబలగాలు స్వాధీనం చేసుకున్నాయి. బీజాపూర్ జిల్లాలోని నైరుతి ప్రాంతంలో మావోయిస్టుల ఉనికికి సంబంధించి సమాచారం అందగా భద్రతా బలగాలు కూంబింగ్ చేపట్టాయి. ఈ క్రమంలో ఎదురుకాల్పులు చోటు-చేసుకున్నాయి. కాల్పులు ఇంకా కొనసాగుతున్నట్లు- సమాచారం. ఈనెల 28 నుంచి ఆగస్టు 3 వరకు అమరవీరుల వారోత్సవాలకు మావోయిస్టులు పిలుపునిచ్చారు. ఈ వారోత్సవాలకు ముందే ఎన్‌కౌంటర్ చోటు-చేసుకోవడం గమనార్హం.

## సృష్టి టెస్ట్‌ట్యూబ్ బేబీ సెంటర్ దగా

### ఇతరుల వీర్యకణాలతో స్త్రీకి గర్భం
### డిఎన్ఎ టెస్టుతో బట్టబయలైన మోసం
### కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు



హైదరాబాద్,జూలై26: సికింద్రాబాద్‌లోని టెస్ట్ ట్యూబ్ బేబీ సెంటర్ బాగోతం బయటపడింది. భరత్ వీర్యంతో కాకుండా ఇతరుల వీర్యంతో ఓ స్త్రీకి గర్భం వచ్చేలా చేశారు.ఈ సెంటర్‌పై పోలీసులు శనివారం తనిఖీలు నిర్వహించారు. పిల్లల కోసం టెస్ట్ ట్యూబ్ బేబీ సెంటర్‌ను ఓ మహిళ ఆశ్రయించారు. తన భర్త వీర్య కణాలతో సంతానం కలిగించాలని ఆమె కోరారు. వేరే వారి వీర్యకణాలతో సంతానం కలిగించారు వైద్యురాలు. అనుమానం వచ్చి డీఎన్ఏ టెస్ట్ చేయించారు దంపతులు. కడుపులో ఉన్న శిశువు డీఎన్ఏ వేరే వారిదిగా తేలడంతో ఆ దంపతులు పోలీసులను ఆశ్రయించారు. వారి ఫిర్యాదు మేరకు సృష్టి టెస్ట్ ట్యూబ్ బేబీ సెంటర్‌పై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. టెస్ట్ ట్యూబ్ బేబీ కోసం వచ్చిన దంపతులకు మగ బిడ్డ జన్మించింది. బిడ్డ ఎదుగుతున్న కొద్దీ అనారోగ్య సమస్యలు వచ్చాయి. కొన్ని రోజుల క్రితమే పుట్టిన బాబుకి కేన్సర్ అని తేలడంతో దంపతులు షాక్‌కి గురయ్యారు. ఈ విషయం తెలియడంతో వెంటనే మరో డాక్టర్‌ను కలిశారు దంపతులు. డీఎన్ఏ టెస్ట్ చేయించడంతో అసలు విషయం వెలుగులోకి వచ్చింది. అయితే తొమ్మిదేళ్ల క్రితం సృష్టి టెస్ట్ ట్యూబ్ బేబీ సెంటర్‌ను సీజ్ చేశారు. అక్రమంగా అనుమతులు పొంది.. మళ్లీ నిర్వహిస్తున్నారు డాక్టర్ నమ్రత. రెండు గంటలుగా రెవెన్యూ, పోలీస్, వైద్య శాఖల ఉన్నతాధికారులు సృష్టి సెంటర్‌లో తనిఖీలు చేపట్టారు. అక్రమంగా పెద్దఎత్తున వీర్యం నిల్వలు ఉన్నట్లు గుర్తించారు. కొంతమంది యువకులకు డబ్బు ఆశ చూపించి వీర్యం సేకరిస్తున్నారని అధికారులు గుర్తించారు. ఎవరైనా దంపతులు టెస్ట్ ట్యూబ్ బేబీ కోసం వస్తేనే.. విజయవాడ నుంచి డాక్టర్ నమ్రత వస్తున్నారు. నమ్రతను విజయవాడ నుంచి సికింద్రాబాద్‌కి టాస్క్‌ఫోర్స్ పోలీసులు తీసుకువచ్చి విచారణ చేస్తున్నారు. ఈ విచారణలో పలు కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఎంత మందికి ఇలా ట్రీ-ట్ మెంట్ ఇచ్చారు అనేదానిపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# భాగ్యనగర సౌభాగ్యం నిలిపేదెలా? !

చిన్న వర్షం వచ్చినా హైదరాబాద్ రోడ్లు వరదలను తలపిస్తున్నాయి. మామూలు రోజుల్లో ట్రాఫిక్ చిర్రెత్తు కొచ్చేలా చేస్తోంది. ఎక్కడికి వెళ్లాలన్నా ఇబ్బందిగా మారుతోంది. వర్షాం వస్తే నరకం కనిపిస్తోంది. హైదరాబాద్ విస్తరిస్తున్నా అందుకు తగ్గట్లుగా డ్రైనేజీని ఆధునీకరించడం లేదు. అలాగే వానవస్తే నీరు పోయేలా చేయడం లేదు. వేలకోట్ల ఆదాయం వస్తున్నా నగరం అభివృద్ధి విషయంలో పాలకులు శ్రద్ధ వహించడం లేదు. కెసిఆర్ హైదరాబాద్ గురించి కాకమ్మ కబుర్లు ఎన్నో చెప్పారు. హుస్సేన్ సాగర్‌ను కొబ్బరినీళ్లలా తయారు చేస్తానని ప్రగల్భాలు పలికారు. దాదాపు పదేళ్లు అధికారంలో ఉన్నా ఆ వైపు కన్నెత్తి చూడలేదు. ఇప్పుడు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర కావస్తోంది. అయినా ఎలాంటి పురోగతి కానరావడం లేదు. ప్రలను బుజ్జగించే పనులు తప్ప కఠినంగా నగర సుందరీకరణ, ట్రాఫిక్ ఫ్రీ రోడ్లను అభివృద్ధి చేయడం లేదు. హైదరాబాద్ సమగ్రాభివృద్దికి ప్రణాళికలు సిద్ధం కావాలి. ప్రధానంగా మురుగునీరు, చెత్త, ప్లాస్టిక్ వ్యర్థాలు,ట్రాఫిక్ సమస్యలు ఎప్పటినుంచో వేధిస్తున్నాయి. నగరంలో చెత్తను ఎక్కడపడితే అక్కడ వేసేస్తున్నారు. ఈ విషయంలో కఠిన నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంది. చెత్తను వీధుల్లో ఎక్కడ పడితే అక్కడ పడేసే విధానాలకు స్వస్తి పలకాలి. అవసరమైతే జరిమానాలు విధించాలి. దీనికితోడు నగరంలో రోడ్లపై వెలసిన ఆలయాలు,దర్గాలు, ఇతర కట్టడాల తొలగింపుపై కఠిన చర్చలకు ఉపక్రమించాలి. లేకుంటే అవి రోడ్లకు అడ్డంగా ఉండడం వల్ల ట్రాఫిక్ సమస్యలు వస్తున్నాయి. వీటి గురించి ఏ పార్టీ వారు కూడా మాట్లాడడం లేదు. మత కట్టడాలను తొలగించడం పాపమనా లేక, పార్టీలకు భయపడో కానీ వాటి జోలికి వెళ్లడం లేదు. హైదరాబాద్‌తో అనుబంధం ఉన్న వారిని, రాజకీయ పార్టీలను కూర్చోబెట్టి ఈ సమస్యలపై చర్చించాలి. రోడ్డు మధ్యలో ఉన్న ప్రార్థనా స్థలాలు, దర్గాల తొలగింపు అనివార్యం కావాలి. నగర సుందరీకరణ, విస్తరణలో వీటి తొలగింపు అత్యంత ముఖ్యం. అలాగే నాలాల ఆక్రమణలపై ఉక్కుపాదం మోపాలి. హైడ్రా కొంతమేర కూల్చివేతలు చేపట్టడం ఆహ్వానించదగ్గదే. అయితే నాలాల ఆక్రమణలను పెద్ద ఎత్తున తొలగించాలి. డ్రైనేజీ వ్యవస్థను పటిష్టం చేసుకోవాలి. వర్షం వస్తే కాలనీలు మునిగే పరిస్థితి నుంచి బయటపడేలా ప్రణాళికలు సిద్దం చూసుకోవాలి. హైదరాబాద్ రూపు రేఖలు మారబోతున్నాయన్న విశ్వాసం ప్రజల్లో కలగాలి. ప్రజలను కూడా ఇందులో బాధ్యులను, భాగస్వాములను చేయాలి. ఇప్పటికే శివారు ప్రాంతాలు బాగా అభివృద్ధి చెందాయి. తెలంగాణకు మణిహారమైన హైదరాబాద్ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని సిఎం రేవంత్ రెడ్డి పదేపదే చెప్పడం కాకుండా ప్రణాళికలు సిద్ధం చేయాలి. నగరంలో పారిశుద్ధ్య, మురుగు నీటి, తాగునీటి సమస్యలు గత కొన్నేళ్లుగా నిర్లక్ష్యానికి గురైనట్లు ఎవరైనా అంగీకరించాల్సిందే. భాగ్యనగరాన్ని మరింత ప్రణాళికా బద్ధంగా తీర్చిదిద్దేందుకు చర్యలు చేపట్టాల్సి ఉంది. దీనికితోడు మెట్రో విస్తరణ, మూసీ సుందరీకరణతో నగర రూపురేఖలు మారుతాయి. పట్టణ విపత్తుల నివారణకు, వాటిని ఎదుర్కొన డానికి తీసుకోవాల్సిన చర్యలను చేపట్టడంతో పాటు, ఎలాంటి విపత్కర పరిస్థితినైనా ఎదుర్కొని తక్షణ రక్షణ చర్యలు తీసుకొనే విషయంలో జాతీయ, రాష్ట్రేతర సంస్థలతో సమన్వయం చేసుకోవాలి. ఇప్పుడు హైడ్రా తన పనిని వేగంగా చురుకుగా చేపట్టడం కలసి వస్తోంది. అలాగే అన్యక్రాంతం అయిన భూములను పరిరక్షించేందుకు చర్యలు తీసుకుంటోంది. ఇకపోతే ప్రధానంగా నగరంలో డ్రైనేజీ సమస్య తీవ్రంగా ఉంది. సరైన డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో పాటు శివారు ప్రాంతాలు విస్తరించి, నగరంలో కలిసి పోవడం, పట్టణీకరణ విషయంలో క్రమపద్ధతి లేకపోవడంతో నగరం నరకకూపంగా మారుతోంది. మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టులో భాగంగా సుమారు 110 చదరపు కి.మీల పట్టణ ప్రాంతం పునరుజ్జీవనం చేస్తామని సిఎం రేవంత్ పదేపదే ప్రకటించారు. అలాగే, నదీ తీర ప్రాంతంలో క్రొత్త వాణిజ్య, నివాస కేంద్రాలు వెలిసి, పాత హెరిటేజ్ ప్రాంతాలు క్రొత్తదనాన్ని సంతరించు కుంటాయి. ఇకపోతే జిహెచ్‌ఎంసి పరిధిలో మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక నిధులు కేటాయించాలి. ఎయిర్ పోర్ట్ వరకూ మెట్రో విస్తరణ సాకారమయితే మరింత సౌకర్యంగా ఉంటుంది. పాత నగరానికి మెట్రో విస్తరణ, మల్టీ మోడల్ సబర్బన్ రైలు ట్రాన్స్‌పోర్ట్ సిస్టమ్ వంటివన్నీ కూడా ట్రాఫిక్‌ను కంట్రోల్ చేసేవే. ఇకపోతే నగరంలో విలువైన భూములు అన్యాక్రాంతం అయినా గత పదేళ్లుగా పట్టింపు లేకుండా పోయింది. ఉమ్మడి రాష్ట్రంలో హైదరాబాద్‌లోని ప్రభుత్వ భూములు ఏ విధంగానైతే అన్యాక్రాంతమయ్యాయో, స్వరాష్ట్రంలో దానికి రెట్టింపు భూ విధ్వంసం జరిగింది. ఆనాటి గొలుసుకట్టు చెరువులు చాలా మాయం చేసి, కొండలు, గుట్టలను పిండి చేసి రియల్ ఎస్టేట్ ప్లాట్లుగా మార్చేసి అమ్మేశారు. గత ప్రభుత్వం క్షేత్రస్థాయిలో ప్రభుత్వ భూములకు రక్షణగా ఉండే వీఆర్ఓ, వీఆర్ఏలను రెవెన్యూశాఖ నుంచి దూరం చేయడంతో కబ్జాలకు ప్రభుత్వమే ఉసిగొలిపినట్టయ్యింది. అధికార అండతో విలువైన భూములను కాజేశారు. ఈ నేపథ్యంలో ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం హైదరాబాద్‌లో జరిగిన భూ విధ్వంసంపై దృష్టి పెట్టి కఠిన చర్యలకు ఉపక్రమించాలి. ప్రభుత్వ భూములను, చెరువులను కాపాడేందుకు హైడ్రా చేస్తున్న కృషికి అందరూ తోడ్పాటు అందించాలి. జీహెచ్ఎంసీ పరిధిని ఔటర్ రింగు రోడ్డు వరకు విస్తరించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నందున, జీహెచ్ఎంసీతో పాటు ఔటర్ వరకు ఉన్న ప్రాంతాలు హైడ్రా పరిధిలోకి వచ్చాయి. చెరువుల కబ్జాలకు అడ్డుకట్ట వేయడం, ప్రభుత్వ స్థలాల పరిరక్షించడం, అక్రమ నిర్మాణాలను నియంత్రించడంలో ప్రధాన భూమికను పోషించనుంది. ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణతో పాటు విపత్తుల నిర్వహణలోనూ అది కీలకం. జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ పరిధిలో వేలాది ఎకరాల ప్రభుత్వ, చెరువు, వక్ఫ్, దేవాదాయశాఖ, పార్కులు, ఇనాం భూములు కబ్జాదారుల చెరల్లో ఉన్న విషయం తెలిసిందే. గత కొన్నేళ్లుగా ఈ ఆక్రమణలపై అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో ఇంకా చెరువులు, కుంటలు, నాలాలు, ప్రభుత్వ భూములు కబ్జాల పాలవుతూనే ఉన్నాయి. ఈ నేపథ్యంలో కబ్జాదారుల బారి నుంచి సర్కారు భూములకు విముక్తి కల్పించడంతోపాటు ఇకముందు ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా నిరోధించడం కోసం హైడ్రా చేపట్టిన పనులను స్వాగతించాలి.ఈ నేపథ్యంలో చెరువులు, కుంటల కబ్జాలపై వచ్చే ఫిర్యాదుల మీద హైడ్రా తక్షణమే స్పందిస్తుంది. హైదరాబాద్ నగరంలో శాటిలైట్ ఉపగ్రహ ఛాయాచిత్రాలతో ప్రభుత్వ రికార్డులను ఆధారంగా చేసుకొని హైడ్రా అధికారులు నీటిపారుదల, రెవెన్యూ, ఇంజినీరింగ్, టౌన్ ఎ÷-లానింగ్ అధికారులతో కలిసి సర్వే చేసి ఆక్రమిత భూముల వివరాలను వెలికితీసి, అక్రమ నిర్మాణాలను క్షేత్రస్థాయిలో పరిశీలించాలి. నగరంతో పాటు నగర శివారు ప్రాంతాల్లో ట్రాఫిక్ ఇబ్బందులు తగ్గించేలా పోలీసులతో సమన్వయం చేయాలి. ప్రధాన రహదారుల పక్కన ఫుట్‌పాత్‌లపై శాశ్వత ఆక్రమణల తొలగింపుపై ప్రత్యేక దృష్టిసారించాలి. వరద నిర్వహణకు జీహెచ్ఎంసీ, వాటర్ బోర్డు, ట్రాఫిక్ పోలీసులు ఏర్పాటు చేసిన బృందాల పనితీరును క్షేత్రస్థాయిలో నిరంతరం అప్రమత్తం చేయాలి. నిర్దిష్టమైన బృహత్ లక్ష్యాలతో సాగితేనే హైదరాబాద్ మంచి నగరంగా రాణించగలదు.



# నగర అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా చర్యలు



**రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు**

**విలీన గ్రామాల మౌళిక వసతుల కల్పనకు అధిక ప్రాధాన్యత**

**మహిళల సమగ్ర అభివృద్ధికి పటిష్ట చర్యలు**

**200 కోట్లతో భూగర్భ డ్రైనేజీ నిర్మాణానికి చర్యలు**

**ఖమ్మం ఖిల్లా రోప్ వే పనులను త్వరలో ప్రారంభిస్తాం**

**ఖమ్మం నగరంలో పర్యటించి 3వ డివిజన్ లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన మంత్రి తుమ్మల**

**ఖమ్మం, జులై 26 (అక్షరం న్యూస్)**

ఖమ్మం నగర అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. మంత్రి, ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ, ఖమ్మం నగరపాలక సంస్థ కమిషనర్ అభిషేక్ అగస్త్య లతో కలిసి శనివారం ఖమ్మం నగరంలో పర్యటించి 3వ డివిజన్ లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. ఖమ్మం నగర పాలక సంస్థ 3వ డివిజన్ లో ఎల్.ఆర్.ఎస్. నిధులు 50 లక్షలతో చేపట్టిన సిసి రోడ్ల నిర్మాణ పనులకు, 50 లక్షల టి.యూ.ఎఫ్.ఐ.డి.సి. నిధులతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు, ఈనాడు బైపాస్ రోడ్డు నుంచి బల్లెపల్లి వరకు కోటి 80 లక్షలతో చేపట్టిన బీటీ రోడ్డు నిర్మాణ పనులకు, బల్లేపల్లి ఎస్సీ కాలనీలో 80 లక్షల రూపాయలతో నిర్మించనున్న సీసీ రోడ్లు, డ్రైన్ల నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ తన ఆప్త మిత్రుడు జగన్ లేకుండా డివిజన్ 3 లో సమావేశం ఏర్పాటు చేయడం బాధాకరంగా ఉందని అన్నారు. జగన్ ఆశయాలను తన పదవి కాలంలో తప్పనిసరిగా పూర్తి చేస్తానని, ప్రజల సౌకర్యార్థం జగన్ కు ఇచ్చిన ప్రతి మాటను నెరవేరుస్తానని మంత్రి అన్నారు. డివిజన్ 3 కు సంబంధించి ప్రతి పని చేస్తామని అన్నారు. ఖమ్మం కార్పొరేషన్ లో విలీన గ్రామాల్లో అంతర్గత సిసి రోడ్ల నిర్మాణం, డ్రైయిన్ల నిర్మాణానికి ప్రాధాన్యత కల్పించి ఇప్పటివరకు 200 కోట్లరూపాయల విలువ గల పనులు మంజూరు చేశామని అన్నారు. ముఖ్యమంత్రి వద్ద మరో 150 కోట్లు ఖమ్మం కార్పొరేషన్ కు మంజూరు చేయవలసిందిగా ప్రతిపాదనలు పంపానని, ఆగస్టు 15 నాటికి కనీసం మరో 100 కోట్లు మన నగరానికి ప్రభుత్వం మంజూరు చేస్తుందని మంత్రి తెలిపారు.



ఖమ్మం నగరంలో 280 కోట్లతో కేబుల్ బ్రిడ్జి నిర్మాణ పనులు, 160 కోట్లతో మోడల్ మార్కెట్ నిర్మాణ పనులు జరుగుతున్నాయని, 30 కోట్లతో ఖమ్మం ఖిల్లా రోప్ వే పనులు త్వరలో ప్రారంభిస్తామని తెలిపారు. ఖమ్మం నగరంలో భూ గర్భ డ్రైనేజీ కోసం 200 కోట్ల మంజూరు చేశామని, నగరంలో మరో 220 కోట్లు అమృత్ నిధులు తీసుకొని వచ్చి త్రాగునీటి సమస్యలు శాశ్వతంగా పరిష్కరిస్తామని, విలీన గ్రామంలో మౌళిక వసతులు కల్పనకు అధిక ప్రాధాన్యత కల్పిస్తున్నామన్నారు. మనల్ని నమ్ముకున్న ప్రజల కోసం ఆర్థికంగా భారం ఉన్నప్పటికీ ఇందిరమ్మ ఇండ్లు, సన్న బియ్యం, రేషన్ కార్డులు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ వంటి అనేక పథకాలను అమలు చేస్తున్నామని, మహిళలు 200 కోట్ల ప్రయాణాలు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా పూర్తి చేసుకున్నారని, మహిళలు నెలకు సరాసరి 3 వేల రూపాయలు ఆదా చేస్తున్నారని, ప్రభుత్వం ఆర్టీసీ సంస్థకు 6700 కోట్ల రూపాయలు చెల్లించిందన్నారు. విద్యార్థులకు, యువకులకు, అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి చర్యలు చేపట్టామని, గత పాలకులు చేసిన అప్పులకు వడ్డీ భారం కూడా అధికంగా ఉందని అన్నారు. రైతులకు సన్న రకం ధాన్యంపై క్వింటాల్ కు 500 రూపాయల బోనస్ ఇస్తున్నామని, రేషన్ కార్డు ద్వారా సన్న బియ్యం సరఫరా చేస్తున్నామని అన్నారు.

రెసిడెన్షియల్ విద్యాసంస్థలలో కూడా సన్నబియ్యం పెడుతున్నామని అన్నారు. పాఠశాలలను మహిళా సంఘాల ద్వారా బాగు చేస్తున్నామని, పిల్లల ఏకరూప దుస్తులు మహిళా సంఘాల ద్వారా కుట్టించడం జరిగిందని అన్నారు. సోలార్ విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్, పెట్రోల్ బంక్ వంటి అనుకూలంగా ఉన్న ప్రతి రంగంలో మహిళలను ప్రోత్సహిస్తున్నామని అన్నారు. ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ మాట్లాడుతూ 3వ డివిజన్ అభివృద్ధికి ప్రాధాన్యత కల్పిస్తూ మంత్రి చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. నగరంలో అన్ని సౌకర్యాలతో 3వ డివిజన్ ను ఆదర్శవంతంగా తయారు చేసేందుకు కృషి చేస్తామని అన్నారు. ఖమ్మం నగర పాలక సంస్థ కమిషనర్ అభిషేక్ అగస్త్య మాట్లాడుతూ 3వ డివిజన్ లో సీసీ రోడ్డు , డ్రైన్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసుకున్నామని అన్నారు. నగరంలో రోడ్లు, ఫుట్ పాత్, పార్కు, డ్రైయిన్ వంటి అనేక అభివృద్ధి పనులు జరుగుతున్నాయని అన్నారు. విలీన గ్రామాల్లో అధికంగా నిధులు ఖర్చు చేస్తున్నామని అన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు మంత్రి క్రొత్త రేషన్ కార్డుల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంతరావు, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, పబ్లిక్ హెల్త్ ఎస్ఇ రంజిత్, మున్సిపల్ ఇఇ కృష్ణలాల్, నగరపాలక సంస్థ సహాయ కమీషనర్ అనిల్, ఏసీపీ వసుంధర, విద్యుత్ శాఖ డిఇ రామారావు, ఖమ్మం అర్బన్ తహసీల్దార్ సైదులు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సైనికుల త్యాగాలను ఎప్పటికి స్మరించుకోవాలి.





**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**కార్గిల్ దివస్ సిల్వర్ జూబ్లీ వేడుకల్లో పాల్గొన్న జిల్లా కలెక్టర్**

**ఖమ్మం, జులై 26 (అక్షరం న్యూస్)**

సైనికుల త్యాగాలను ఎప్పటికి స్మరించుకోవాలని, వారి సేవలను మనసులో ఉంచుకోవాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. శనివారం స్థానిక ఫ్రీడం పార్క్ లో చేపట్టిన కార్గిల్ విజయ్ దివస్ సిల్వర్ జూబ్లీ వేడుకల్లో కలెక్టర్ పాల్గొని అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ,జూలై 26న భారత దేశ అఖండ విజయాన్ని మననం చేసుకుంటూ కార్గిల్ విజయ్ దివస్ జరుపుకుంటున్నామన్నారు. మనం ప్రశాంతంగా ఉండి, అభివృద్ధి పథంలో వెళుతున్నామంటే, సరిహద్దులో మన హద్దుల్ని కాపాడే సైనికుల వల్లే నని ఆయన తెలిపారు. కుటుంబాలకు దూరంగా, మనకోసం హద్దుల్లో చలికి, ఎండకి లెక్కచేయక కాపలాకాస్తున్న సైనికుల త్యాగాలు వెలకట్టలేనివన్నారు. భారత దేశ సరిహద్దులో 25 సంవత్సరాల క్రితం మన సైన్యం అధికారులు, జవాన్లు ప్రాణాలకు తెగించి పోరాడి, ప్రాణాలు సైతం పోగొట్టుకొని దేశానికి కార్గిల్ యుద్ధ విహాయాన్ని అందించారని అన్నారు. సైనికులు నిబద్ధత, క్రమశిక్షణ కు మారుపేరని, మనం రోజువారీ చర్యల్లో క్రమశిక్షణ అలవర్చుకోవాలని తెలిపారు. సైనికుల స్ఫూర్తి యువతలో నిండి వుండాలన్నారు. మాజీ సైనికులు, సైనికుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని కలెక్టర్ అన్నారు. ఈ సందర్భంగా అమరవీరుల కుటుంబ సభ్యులను సన్మానించారు. ఫ్రీడమ్ పార్క్ లో కలెక్టర్ మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ పగడాల శ్రీవిద్య, ప్రాంతీయ సైనిక సంక్షేమ అధికారి ఎం. చంద్రశేఖర్, ఇంటలిజెన్స్ అడిషనల్ డిసిపి రామోజీ రమేష్, వింగ్ కమాండర్ సురేంద్ర, జిల్లా మాజీ సైనికుల అసోసియేషన్ బాధ్యులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## జాతీయస్థాయి కబడ్డీ జట్టుకు ఎంపిక

**హుజురాబాద్, జూలై 26 (అక్షరం న్యూస్)**

తెలంగాణ రాష్ట్ర కబడ్డి అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 13వ తేదిన జరిగిన రాష్ట్రస్థాయి సీనియర్ కబడ్డీ పోటీలలో పాల్గొని జాతీయస్థాయికి ఎంపికైన హుజురాబాద్ కబడ్డీ క్రీడాకారులు కాశిరెడ్డి గౌతమ్, మేకల ప్రభాత్, విష్ణు వర్ధన్, వేల్పుల రమ్య ఈనెల 25, 26, 27, 28 తేదీలలో చండీగర్ రాష్ట్రంలో జరుగుతున్న జాతీయస్థాయి పోటీలలో పాల్గొంటున్నట్టుగా కరీంనగర్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎస్. సారయ్య, సెక్రెటరి తిరుపతి గౌడ్, జాయింట్ సెక్రెటరి అంజయ్య ఒక ప్రకటనలో తెలిపారు. వీరి ఎంపిక పట్ల సీనియర్ క్రీడాకారులు, పలువురు అభినందించారు.



# నగర ప్రజలకు మెరుగైన వసతుల కల్పన

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**పారిశుద్ధ్యాన్ని పకడ్బందీగా చేపట్టాలి**

**వందశాతం పన్నుల వసూలుకు కార్యాచరణ**

**అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలి**

**ఖమ్మం నగరపాలక సంస్థ కార్యకలాపాలపై సమీక్షించిన జిల్లా కలెక్టర్**

**ఖమ్మం, జులై 26 (అక్షరం న్యూస్)**

నగర ప్రజలకు మెరుగైన వసతుల కల్పన చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. శనివారం కలెక్టర్, ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య తో కలిసి నగరపాలక సంస్థ వివిధ విభాగాల అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, పన్నులు చెల్లించే ప్రజలకు మెరుగైన వసతుల కల్పన బాధ్యత నగరపాలక సంస్థ పై ఉందన్నారు. రహదారులు, పారిశుద్ధ్యం, వసతుల కల్పన పై అధికారులు దృష్టి పెట్టాలన్నారు. పారిశుద్ధ్యం విషయంలో అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. రోడ్లు, డివైడర్లు, కూడళ్లు పరిశుభ్రంగా ఉండాలన్నారు. ప్రతిరోజూ పారిశుద్ధ్యం పై దృష్టి పెట్టనున్నట్లు కలెక్టర్ అన్నారు. డివైడర్ల వెంబడి, రోడ్డు కిరువైపుల పిచ్చి మొక్కలు శుభ్రపరచాలన్నారు. మీడియన్స్ లో అతిగా పెరిగిన మొక్కలు కట్ చేయడం జరగాలన్నారు. సైన్ బోర్డ్, సూచికలు ఒరగడం, పడిపోవడం జరిగితే సరిదిద్దాలన్నారు. పబ్లిక్ టాయిలెట్ ల నిర్వహణ పటిష్టంగా చేయాలన్నారు. ప్రతి పబ్లిక్ టాయిలెట్ వద్ద క్యూఆర్ కోడ్ ఏర్పాటుచేసి, ప్రజల నుండి ఫీడ్ బ్యాక్ తీసుకోవాలని, ప్రజల్లో ఈ దిశగా అవగాహన కల్పించాలని అన్నారు. అందుబాటులో ఉన్న మెషినరీ, వాహనాలు రన్నింగ్ కండీషన్ లో ఉండాలని, సమర్థవంతంగా అంతటిని ఉపయోగించుకోవాలని తెలిపారు. ప్లాంటేషన్ చక్కగా చేపట్టాలన్నారు. అన్ని రోడ్లు, డివైడర్లలో వంద శాతం ప్లాంటేషన్ చేయాలన్నారు. ఈ సంవత్సరం పన్నుల డిమాండ్. 31 కోట్లు, బకాయిలు 14 కోట్లు, మొత్తం 57 కోట్లు ఉన్నట్లు కలెక్టర్ అన్నారు. బకాయిల వసూలుకు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. బకాయిదారులపై రెవెన్యూ రికవరీ యాక్ట్ ప్రకారం చర్యలు తీసుకోవాలని అన్నారు. ఆర్థిక సంవత్సరం చివరి వరకు కాకుండా డిసెంబర్ లోగానే పన్నుల వంద శాతం వసూలుకు కార్యాచరణ చేసి, బిల్ కలెక్టర్ లకు రోజువారీ లక్ష్యం పెట్టి, ఆ దిశగా వసూలుకు చర్యలు చేపట్టాలన్నారు. రోడ్ల విస్తరణ పనుల్లో వేగం పెంచాలన్నారు. ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. నగరంలో 4 మేజర్ రోడ్ల విస్తరణ పనులు పురోగతి లో ఉన్నట్లు, డిమాలిష్ పూర్తయి, డ్రయినేజీ నిర్మాణ పనులు జరుగుతున్నట్లు తెలిపారు. పనుల్లో స్థలాలు కోల్పోతున్న అర్హులైన అందరికి పరిహారం అందజేయాలన్నారు. నిరుపేదలు స్థలాలు కోల్పోతే, డబల్ బెడ్ రూమ్ లు అందించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. వాణిజ్య సముదాయాల దగ్గర ఫుట్ పాత్ ఉండాలన్నారు. నగరంలో 40265 ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు వచ్చినట్లు, దరఖాస్తు రుసుము చెల్లించిన దరఖాస్తుదారుల క్షేత్ర పరిశీలన పూర్తిచేయాలన్నారు. నగరంలో చేపడుతున్న అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలన్నారు. పబ్లిక్



హెల్త్ విభాగంచే చేపడుతున్న అమృత్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. 100 కోట్లతో 68 వివిధ అభివృద్ధి పనులు మంజూరు కాగా, 24 పనులు పూర్తి అయినట్లు, 19 పనులు పురోగతి లో ఉండగా, 24 పనులు ఇంకనూ ప్రారంభం కాలేదన్నారు. ఖిలా రోప్ వె కి భూసేకరణ పూర్తయినట్లు అన్నారు. కబేలా కు రెవెన్యూ శాఖ సహకారంతో స్థల సేకరణ చేయాలన్నారు. నగరంలో 105.65 కోట్లతో 388 సివిల్ పనులు మంజూరు కాగా, 190 పనులు పూర్తి అయినట్లు, 112 పనులు పురోగతి లో ఉండగా, 30 పనులు ఇంకనూ ప్రారంభం కాలేదన్నారు. అగ్రిమెంట్ పూర్తయిన పనులు వెంటనే మొదలెట్టేలా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ఒకే కాంట్రాక్టర్ కొన్ని పనులు చేస్తున్నప్పుడు, అన్ని పనులు సమాంతరంగా జరిగేలా చూడాలన్నారు. పనుల వెనుకబాటు, నిర్లక్ష్యం వహించిన కాంట్రాక్టర్లను బ్లాక్ లిస్టులో పెట్టాలని కలెక్టర్ అన్నారు. నెల రోజుల్లో నగరంలో స్పష్టమైన మార్పు రావాలని, నగరం పరిశుభ్రంగా, పచ్చగా ఆహ్లాదకరమైన వాతావరణం లో ఉండాలని కలెక్టర్ అన్నారు. ఖమ్మం నగరం ఆదర్శంగా తీర్చిదిద్దే దిశగా అధికారులు వ్యక్తిగత శ్రద్ధ తో పనిచేయాలన్నారు. ఈ సమీక్ష లో సహాయ మున్సిపల్ కమీషనర్ అనిల్, పబ్లిక్ హెల్త్ ఎస్ఇ రంజిత్, మున్సిపల్ ఇఇ కృష్ణలాల్, డిసిపి రాజ్ కుమార్, ఏసిపి వసుంధర, డిఇ లు, ఏఇ లు, సానిటరీ సూపర్ వైజర్ సాంబయ్య, జవాన్ లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నిర్ణీత గడువు లో ఖమ్మంలోని అభివృద్ధి పనులు పూర్తి చేయాలి.

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**అండర్ గ్రౌండ్ డ్రయినేజీ నిర్మాణం పనులు సకాలంలో నాణ్యతతో చేయాలి**

**సర్దార్ పటేల్ స్టేడియం లోని నూతన క్రీడా కోర్టు లను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలి**

**ఖమ్మం నగరంలో జరుగుతున్న పలు అభివృద్ధి నిర్మాణ పనులను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్**

**ఖమ్మం, జులై 26 (అక్షరం న్యూస్)**

ఖమ్మం నగరంలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులు నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని, నగరాభివృద్ధికి ప్రణాళికాబద్ధ చర్యల పై అధికారులు దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. జిల్లా కలెక్టర్, ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్యతో కలిసి శనివారం నగరంలో పర్యటించి కొనసాగుతున్న పలు అభివృద్ధి నిర్మాణ పనులను తనిఖీ చేశారు. ఖానాపురంలోని నూతనంగా నిర్మిస్తున్న యు.పి.హెచ్.సి. భవన పనులు, బైపాస్ రోడ్, ఖానాపురం ప్రధాన రహదారి లో జరుగుతున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజి (యుజిడి) పనులు, సర్దార్ పటేల్ స్టేడియంలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న అథ్లెటిక్ కోర్టు, ఇండోర్ స్టేడియం పనులు, ఇల్లందు క్రాస్ రోడ్ లో ఫుట్ పాత్ పనులను కలెక్టర్ పరిశీలించి, పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ, నగర ప్రజలే కాక, జిల్లా ప్రజలు ఆరోగ్యంగా, సంతోషంగా ఉండాలంటే పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచాలని అన్నారు. మునిసిపల్ అధికారులు, సిబ్బంది ఇంకా శ్రద్ధ పెట్టి అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. ఖమ్మం నగరం ఇతర నగరాలకు ఆదర్శంగా నిలిచేలాగా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఖమ్మం నగరం అండర్ గ్రౌండ్ డ్రైనేజీ క్రింద మురుగు నీటి కాల్వ నిర్మాణ పనులు పూర్తి స్థాయిలో జరుగుతున్నాయని అన్నారు. సర్దార్ పటేల్ స్టేడియంలో ఏర్పాటు చేస్తున్న క్రీడా వసతుల పనులను నాణ్యతతో ప్రజలకు అందుబాటులోకి తేవాలని తెలిపారు. స్టేడియాల ద్వారా ప్రజలకు మంచి ఆరోగ్యం లభిస్తుందని అన్నారు. కలెక్టర్ వెంట జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి సునీల్ రెడ్డి, పబ్లిక్ హెల్త్ ఎస్ఇ రంజిత్ కుమార్, మున్సిపల్ ఇఇ కృష్ణలాల్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# బనకచర్ల పేరుతో చంద్రబాబు కుట్రలు

**కృష్ణా నీటిని రాయలసీమకు తరలించే ఎత్తులు**
**నికరజలాలే లేనప్పుడే మిగులు జలాలు ఎక్కడివి**
**చంద్రబాబుకు రేవంత్ రెడ్డి పరోక్ష సహకారం**
**కృష్ణా,గోదావరి జలాలపై మరోమారు ఉద్యమిస్తాం**
**బిఆర్ఎస్ విద్యార్థి విభాగం సమావేశంలో హరీష్ రావు**



హైదరాబాద్,జూలై24: సీఎం రేవంత్‌రెడ్డికి నిద్రలో కూడా కేసీఆర్ గుర్తుకు వస్తున్నారని, అందుకే ఆయన పేరును పదే పదే ప్రస్తావిస్తున్నారని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో హైదరాబాద్ మల్లాపూర్‌లోని ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు- చేసిన సదస్సులో గోదావరి-బనకచర్ల ప్రాజెక్టు వల్ల కలిగే నష్టంపై ప్రజంటేషన్ ఇచ్చారు. ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అంశాలు, భవిష్యత్ కార్యాచరణపై బీఆర్ఎస్వీ నేతలకు హరీశ్‌రావు దిశానిర్దేశం చేశారు. రేవంత్‌రెడ్డి ఏనాడూ జై తెలంగాణ అనలేదు. ఉద్యమ గుర్తులు, చరిత్ర చెరిపేసే ప్రయత్నం చేస్తున్నారు. రేవంత్‌రెడ్డి పాలనలో నీళ్లు ఆంధ్రాకు, నిధులు దిల్లీకి వెళ్తున్నాయి. కాంగ్రెస్, భాజపా, చంద్రబాబు కలిసి రాష్ట్ర ప్రయోజనాలకు భంగం కలిగిస్తున్నారని ధ్వజమెత్తారు. ప్రజలకు వాస్తవాలు చెప్పాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని.. కృష్ణా, గోదావరి జలాల్లో వాటాను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. గురు శిష్యులు కలిసి తెలంగాణకు చేస్తున్న అన్యాయాన్ని ప్రజలకు వివరిస్తామన్నారు. గోదావరి జలాలను ఏపీకి తరలించే
కుట్ర చేస్తున్నారని, రేవంత్‌రెడ్డి నిలదీసే పరిస్థితి లేదన్నారు. కేసీఆర్ నేతృత్వంలో మరో ఉద్యమానికి శ్రీకారం చుడతామని, అసవరమైతే భారత రాష్ట్రసమితి తరఫున సుప్రీంకోర్టుకు వెళ్తాం అని హరీశ్‌రావు తెలిపారు. గోదావరిలో తెలంగాణకు 967 టీ-ఎంసీలు, ఏపీకి 513 టీ-ఎంసీలు కేటాయించారని హరీశ్‌రావు తెలిపారు. తెలంగాణ చర్చ సందర్భంగా ఇవి కూడా చర్చకు వచ్చాయని అన్నారు. కానీ తెలంగాణకు రావాల్సిన 967 టీ-ఎంసీలను కూడా ఏపీ వ్యతిరేకిస్తుందని మండిపడ్డారు. తెలంగాణ ప్రాజెక్టులను వ్యతిరేకిస్తూ రాసిన లేఖలను ఏపీ ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. వరద జలాలు అంటున్నాడని.. లెక్క తేలకుండా వాటిని ఎలా తీసుకెళ్తావని చంద్రబాబుపై హరీశ్‌రావు మండిపడ్డారు. నీళ్లు నిండుగా ఉంటే గోదావరిపై తెలంగాణ ప్రాజెక్టులను ఎందుకు వ్యతిరేకించావని చంద్రబాబును హరీశ్‌రావు నిలదీశారు. చంద్రబాబు ఉమ్మడి ఏపీలోనే కేటాయించిన నీళ్లనే అడ్డుకుంటు న్నాడని మండిపడ్డారు. కచ్చితంగా బనకచర్ల ప్రాజెక్టును అడ్డుకోవాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. కేసీఆర్ 2020లోనే కేంద్రమంత్రి గజేంద్ర సింగ్ షెకావత్‌కు లేఖ రాశారని.. సముద్రంలో కలుస్తున్న 3000 టీఎంసీల గోదావరి జలాల్లో తెలంగాణకు 1950 టీ-ఎంసీలు కేటాయించాలని కోరారని హరీశ్‌రావు తెలిపారు. హైదరాబాద్ నీటి అవసరాలు, పరిశ్రమల కోసం వాటిని వినియోగించుంటామని లేఖలో పేర్కొన్నారని చెప్పారు. ఇప్పుడు చంద్రబాబు 400 టీ-ఎంసీలు వినియోగించుకునేందుకు కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. తెలంగాణ లెక్క తేలకుండా బనకచర్ల ప్రాజెక్టు ఎట్లా కడుతావని రేవంత్ రెడ్డి అడుగాలి కదా అని ఆయన ప్రశ్నించారు. గోదావరి నీళ్ల లెక్క తేలకుండా, వాటా తేలకుండా రాత్రికి రాత్రి ప్రాజెక్టు కడితే తెలంగాణ ఊరుకోదని హరీశ్‌రావు స్పష్టం చేశారు. దీనికి రేవంత్ రెడ్డి ఒప్పుకున్నా తెలంగాణ సమాజం ఒప్పుకోదని అన్నారు. నీళ్ల కోసం మరోసారి తెలంగాణ ఉద్యమం ఉవ్వెత్తున ఎగుస్తుందని.. మరోసారి యూనివర్సిటీలు ఉద్యమ వేదికలు అవుతాయని హెచ్చరించారు. బనకచర్ల ప్రాజెక్టు కోసం రేవంత్ రెడ్డి సంతకాలు పెడితే కేసీఆర్ ఊరుకోడు.. రైతులు ఊరుకోరని అన్నారు. సుప్రీంకోర్టుకైనా వెళ్తాం.. రోడ్లను దిగ్బంధం చేస్తామని హెచ్చరించారు. తెలంగాణ వాటాలో చుక్క నీటిని వదలుకోమని స్పష్టం చేశారు.ఏపీ ప్రభుత్వం పోలవరం ప్రాజెక్టుకు రూపకల్పన చేసిందని హరీశ్‌రావు అన్నారు. పోలవరం ప్రాజెక్టును కట్టి కృష్ణా పరివాహక ప్రాంతానికి నీటిని తీసుకెళ్తామని చెప్పారని తెలిపారు. 1980లో బచావత్ ట్రిబ్యునల్ 80 టీఎంసీలను కృష్ణా నదికి తరలిస్తే, నాగార్జునసాగర్ మీద ఉన్న 45 టీఎంసీలు తెలంగాణకు ఇవ్వాలని చెప్పారని అన్నారు. ఆ 45 టీ-ఎంసీలు మాకు ఇవ్వడానికి చంద్రబాబు ఒప్పుకోవాలని డిమాండ్ చేశారు. నదీ పరివాహక ప్రాంతంలో నాగరికత ఉంటు-ందని అన్నారు. కృష్ణా, గోదావరి జలాల్లో మన వాటా మనం దక్కించుకోవాలని పిలుపునిచ్చారు. గోదావరి బనకచర్ల ద్వారా తెలంగాణకు తీరని అన్యాయం జరుగుతుందని హరీశ్‌రావు అన్నారు. దీనిపై గెల్లు శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో యూనివర్సిటీ-ల్లో అవగాహన కల్పించారని తెలిపారు. పోతిరెడ్డి పాడు వెనుక కాంగ్రెస్ రెగ్యులటరే బనకచర్ల అని ఆయన స్పష్టం చేశారు. బనకచర్ల క్రాస్ రెగ్యులేటర్ ద్వారా రాయలసీమకు తరలిస్తారని తెలిపారు. పోలవరం నుంచి 2 టీఎంసీల నీటిని తరలించేందుకే బనకచర్ల ప్రాజెక్టును తెరపైకి తెచ్చారని అన్నారు. గోదావరి నది ఏడు రాష్ట్రాల్లో ప్రవహిస్తుందని తెలిపారు. నదీపరివాహక ప్రాంతాల ఆధారంగా ట్రిబ్యునల్ నీళ్ల పంపిణీ చేస్తారని అన్నారు. ముగ్గురు సభ్యులతో ట్రిబ్యునల్ ఏర్పాటు- చేస్తారని వివరించారు. ఏ రాష్ట్రానికి ఎన్ని నీళ్లు అవసరమో ట్రిబ్యునల్ కేటాయిస్తుందని తెలిపారు. ట్రిబ్యునల్ ఒక్కసారిగా నీటి కేటాయింపులు చేస్తే సుప్రీంకోర్టు కూడా జోక్యం చేసుకోలేదని పేర్కొన్నారు. వరద జలాలతోనే బనకచర్ల కడుతామని
చంద్రబాబు అంటు-న్నారని అన్నారు. కానీ ఇంకా నికర జలాల లెక్కే తేలలేదు, వరద జలాలు ఎక్కడివని ఆయన ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు అన్ని అనుమతులు తీసుకొచ్చామని గుర్తుచేశారు. 240 టీఎంసీల నీళ్లు వాడుకునేలా 18రకాల అనుమతులు తీసుకొచ్చామని చెప్పారు. 2018లో కాళేశ్వరం ప్రాజెక్టు అనుమతులు నిలిపివేయాలని చంద్రబాబు లేఖ రాశారని గుర్తుచేశారు. తెలంగాణ ప్రాజెక్టులను చంద్రబాబు అడ్డుకున్నారని మండిపడ్డారు. అయినప్పటికీ ఖమ్మంలో భక్తరామదాసు ప్రాజెక్టు 10 నెలల్లో పూర్తి చేశామని చెప్పారు. పాలేరు నియోజకవర్గానికి కేసీఆర్ సాగునీరు ఇచ్చారని అన్నారు. కల్వకుర్తి ప్రాజెక్టుకు 25 టీ-ఎంసీలు సరిపోతలేదని 40 టీ-ఎంసీలకు పెంచుకున్నామని తెలిపారు. దాన్ని కూడా 2015లో చంద్రబాబు ప్రభుత్వం లేఖ రాసిందని పేర్కొన్నారు. పాలమూరు-రంగారెడ్డి డిండి ప్రాజెక్టులను కూడా ఆపాలని బాబు లేఖ రాసిందని అన్నారు. ఇప్పుడేమో ఏపీ, తెలంగాణ రెండు కండ్లు అంటు-న్నాడని మండిపడ్డారు. నేను ఎప్పుడూ తెలంగాణ ప్రాజెక్టులను అడ్డుకోలేదని చంద్రబాబు చెబుతున్నాడని గుర్తుచేశారు. చంద్రబాబు ఎన్ని కుట్రలు చేసినా కేసీఆర్ ఊరుకోలేదని తెలిపారు. కేసీఆర్ మంచినీటి కోసం అంటూ రూ.30వేల కోట్లతో పాలమూరు ప్రాజెక్టును 80 శాతం పూర్తి చేశారని తెలిపారు. ఏపీ ప్రభుత్వం ఒక పథకం ప్రకారం కుట్ర చేస్తున్నదని ధ్వజమెత్తారు. అందుకే బనకచర్లను అడ్డుకోవాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు.

# భారీ వర్షాలతో పొంగుతున్న వాగులు, వంకలు

**హుస్సేన్ సాగర్‌లో నాలుగు తూములు ఎత్తివేత**
**పూర్తిస్థాయికి లక్నవరం సరస్సు నీటిమట్టం**
**కడెంలో పూర్తిస్థాయికి చేరిన నీటిమట్టం**



హైదరాబాద్,జూలై26: హైదరాబాద్‌లో గత కొన్ని రోజులుగా ఎడతెరిపి లేకుండా భారీ వాన కురుస్తోంది. ఈ వర్షంతోపాటు- నగరంలోని పలు ప్రాంతాల నుంచి వచ్చే వరదనీటితో హుస్సేన్ సాగర్ నిండుకుండలా మారింది. దీంతో అధికారులు నాలుగు తూము గేట్లు- ఎత్తి దిగువకు నీటిని విడుదల చేశారు.
ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు చెరువుల్లో జలకళ సంతరించుకుంది. వాగుల్లో క్రమంగా వరద ఉధృతి పెరుగుతుంది. ఈ నేపథ్యంలో లక్నవరం సరస్సు జలమయంగా మారింది. గత నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలకు ఈ సరస్సులో వరద నీరు 28 అడుగులకు చేరుకుంది. దీంతో పాటు- మేడారంలోని జంపన్న వాగు వద్ద వరద బ్రిడ్జిని తాకేలా ప్రవహిస్తుంది. దర్శనానికి వచ్చిన భక్తులు జల్లుస్నానాలు చేస్తూ.. ప్రవాహాన్ని ఆసక్తిగా తిలకిస్తున్నారు. నీటి ప్రవాహం ఎక్కువగా ఉండటంతో వాగు వైపు వెళ్లకుండా అధికారులు రక్షణ చర్యలు చేపట్టారు. గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలకు నిర్మల్ జిల్లాలోని కడెం జలాశయం జలకళను సంతరించుకుంది. ఈ వరద నీరు చేరడంతో కడెం ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటిమట్టం 700 అడుగులు కాగా.. ప్రస్తుతం 695.150 అడుగులకు చేరుకుంది. అధికారులు జలాశయం గేట్లు- ఎత్తడంతో పాలనురుగులా వరద నీరు దిగువకు ప్రవహించింది. భారీగా కురుస్తున్న వర్షాలకు కామారెడ్డి జిల్లాలోని వాగులు, వంకలు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. గాంధారి మండలం పోతంగల్ కుర్దు- నాగ్లూర్ శివారులోని పొలాలకు సుమారు 30 మంది రైతులు వరినాట్లు- వేయడానికి వెళ్లారు. పనులు ముగించుకుని సాయంత్రం తమ ఇళ్లకు వెళ్లేందుకు వారంతా ఆ ప్రాంతంలోని కాటేవాడి వాగును దాటు-తుండగా.. వరద ఉధృతి పెరగడంతో వారంతా చిక్కుకున్నారు. సుమారు మూడు గంటలపాటు- వరదలో నిరీక్షించారు. వరద తగ్గుముఖం పట్టిన తర్వాత గుంపుగా వాగు దాటారు.

# బిఆర్ఎస్వీ సభలో కెటిఆర్ సంచలన వ్యాఖ్యలు

హైదరాబాద్,జూలై26:తెలంగాణలో పోలీసు వ్యవస్థ ఘోరంగా ఉందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్లకుంట్ల తారక రామారావు ఆరోపించారు. ఎవరు సోషల్ మీడియాలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోస్టులు పెడుతున్నారో కనుక్కోవడమే పోలీసుల పనిగా మారిందని విమర్శించారు. పోలీసుల మెడకాయపైన తలకాయ ఉన్న పనే చేస్తున్నారా అని నిలదీశారు. పోలీసులు అన్నం తింటున్నారా? గడ్డి తింటున్నారా? అని ప్రశ్నించారు. తెలంగాణ పోలీసులు రేవంత్ రెడ్డి కట్టుబానిసలుగా పనిచేస్తున్నారని షాకింగ్ కామెంట్స్ చేశారు. తెలంగాణ పోలీసులపై సంచలన వ్యాఖ్యలు చేశారు. పోలీసులు చేయాల్సిన పని ఎందుకు చేయడం లేదని ప్రశ్నించారు. శనివారం హైదరాబాద్‌లో నిర్వహించిన బీఆర్ఎస్వీ సభలో కేటీఆర్ ప్రసంగించారు. అధికారం శాశ్వతం కాదని.. రేవంత్ బానిసలుగా పని చేస్తున్న ఒక్కో పోలీసు పేరు రాసి పెట్టుకోవాలని బీఆర్ఎస్ శ్రేణులకి పిలుపునిచ్చారు. కేసీఆర్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే అన్ని లెక్కలు వడ్డీతో సహా కలిపి చెల్లిస్తామని హెచ్చరించారు. బనకచర్ల ప్రాజెక్ట్ ఆపేదాక తాము పోరాటం చేస్తామని ఉద్ఘాటించారు. తెలంగాణ నీటి వాట మనకి ఇచ్చిన తర్వాత ఎవరూ ఏ ప్రాజెక్ట్ కట్టుకున్నా మనకి అభ్యంతరం లేదని స్పష్టం చేశారు. ఎలాంటి పర్మిషన్ లేకుండా ప్రాజెక్ట్ కడుతామంటే ఎలా? అని ప్రశ్నించారు. పోస్ట్ కార్డు, ఆన్‌లైన్ పిటిషన్ ద్వారా మన డిమాండ్ తెలియ చేద్దామని అన్నారు. అన్ని ప్రభుత్వాలు ఫోన్ ట్యాపింగ్ చేస్తున్నాయని.. తాము కూడా ట్యాపింగ్ చేస్తున్నామని సీఎం రేవంత్‌రెడ్డి ఒప్పుకున్నారని గుర్తుచేశారు. అధికారులు ట్యాపింగ్ చేస్తే చేయొచ్చని రేవంత్‌రెడ్డి అన్నారని చెప్పారు. రేవంత్ ప్రభుత్వంలో ట్యాపింగ్ చేస్తే అధికారుల తప్పా? అని నిలదీశారు. కేసీఆర్ ప్రభుత్వంలో ట్యాపింగ్ చేస్తే కేసీఆర్, కేటీ-ఆర్‌లది తప్పా? అని ప్రశ్నించారు. కేసీఆర్ నాట్ల సమయంలో రైతుబంధు ఇస్తే... రేవంత్‌రెడ్డి ఓట్లప్పుడు ఇస్తున్నారని విమర్శించారు. మనకి సోషల్ మీడియా సపోర్ట్ తప్పా.. ఏ మీడియా సపోర్ట్ లేదని చెప్పుకొచ్చారు. సోషల్ మీడియాలో మన తడాఖా చూపెట్టాలని మాజీ మంత్రి కేటీ-ఆర్ సూచించారు.అలాగే బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలపై పోలీసుల తీరుపై వర్కింగ్ కేటీఆర్ మండిపడ్డారు. అధికారం ఎవరికీ శాశ్వతం కాదని పోలీసులను ఉద్దేశించి అన్నారు. మళ్లీ కేసీఆర్ ప్రభుత్వం వచ్చాక మిత్తితో సహా జవాబు చెబతామని హెచ్చరించారు. బీఆర్ఎస్వీ రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్ అరెస్టయి పోలీస్ స్టేషన్‌లో ఉంటే ఆయనింటికి పోలీసులు వెళ్లారని కేటీఆర్ తెలిపారు. గెల్లు భార్య ఫోన్ ఇవ్వనని చెప్పినందుకు ఆమెపై అటెంప్ట్ మర్డర్ కేసు పెట్టారని మండిపడ్డారు. రాహుల్ గాంధీ చెప్పే మొహబ్బత్ కా దుఖాన్ ఇదేనా అని నిలదీశారు. అధికారం ఎవరికీ శాశ్వతం కాదని.. రేవంత్ రెడ్డికి బానిసలా పనిచేస్తున్న అధికారులను హెచ్చరించారు. మళ్లీ వచ్చేది కేసీఆర్ ప్రభుత్వమేనని.. మిత్తీతో సహా జవాబు చెబుతామని వార్నింగ్ ఇచ్చారు. మూసీలో లక్షన్నర కోట్ల కుంభకోణం బయటపెడితే సీఎం రేవంత్ రెడ్డి లాగు తడిసిందని అన్నారు. మనం పోరాటం చేస్తేనే మూసీ కుట్రలు ఆగాయని చెప్పారు. లగచర్లలో రేవంత్ రెడ్డి అల్లుడి కంపెనీ కోసం గిరిజనుల భూములు లాక్కోవడానికి కుట్రలు పన్నారని విమర్శించారు. లగచర్ల ఆడబిడ్డలకు బీఆర్ఎస్ అండగా నిలిచిందని తెలిపారు. కంచ గచ్చిబౌలి భూములపై పోరాటం చేసింది విద్యార్థులేనని అన్నారు. మీ పోరాటాలకు మన లీగల్ సెల్ అండగా నిలిచిందని తెలిపారు.
పోరాడిన వారికే రాజకీయంగా అవకాశాలు వస్తాయని స్పష్టం చేశారు. లీగల్ సెల్ ద్వారా జిల్లాల వారీగా విద్యార్థులకు శిక్షణ ఇస్తామని తెలిపారు. రాష్ట్రాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు.



# బిసి రిజర్వేషన్లపై ఎక్కడైనా చర్చకు సిద్ధమే

**కాంగ్రెస్ పార్టీ నేతలు గోబెల్స్ ప్రచారం**
**మంత్రివర్గంలో బిసిలకు పెద్దపీట వేయాలి**
**బిజెపి మెదక్ ఎంపి రఘునందన్ రావు డిమాండ్**




హైదరాబాద్,జూలై26:బీసీ రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ప్రచారంపై బీజేపీ ఎంపీ రఘునందన్ రావు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ లకు ఆయన బహిరంగ సవాల్ విసిరారు. గత మూడు రోజులుగా ఎక్కడ చూసినా బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ పార్టీ నేతలు గోబెల్స్ ప్రచారం చేస్తున్నారని రఘునందన్ రావు ధ్వజమెత్తారు.
నాలుగున్నర దశాబ్దాలలో బీజేపీ బీసీలకు ఏం చేసిందో నేను చెబుతా. మరి బీసీలకు కాంగ్రెస్ పార్టీ ఏం చేసిందో పీసీసీ చీఫ్, విప్ ఆది శ్రీనివాస్ చెబుతారా అని రఘునందన్ రావు సవాల్ విసిరారు. తాను గణాంకాలతో చర్చకు వస్తానని, ఎక్కడ రమ్మంటే అక్కడ వస్తానని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి ఉంటే మంత్రివర్గం మళ్ళీ ఏర్పాటు చేయాలని, బిసిలకు పెద్దపీట వేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో 56 శాతం బీసీలు ఉంటే ముగ్గురికి మంత్రి పదవులు ఇవ్వడం కరెక్టేనా ఆది సీనన్నా అని ప్రశ్నించారు.
దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి కాంగ్రెస్ పార్టీ 250 మందిని ముఖ్యమంత్రులను చేస్తే అందులో 43 మంది మాత్రమే ఓబీసీలు ఉన్నారని తెలిపారు. అదే బీజేపీ 68 మంది ముఖ్యమంత్రులను చేస్తే అందులో 21 మంది ఓబీసీలు ఉన్నారని పేర్కొన్నారు. అంటే, బీజేపీ 31 శాతం ఓబీసీలను సీఎంలుగా చేసింది, కాంగ్రెస్ పార్టీ 17 శాతం మందిని మాత్రమే సీఎం చేసిందని వివరించారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా లక్ష్మణ్ ఉన్నప్పుడు కాంగ్రెస్ పార్టీలో ఉత్తమ్ కుమార్ రెడ్డి పీసీసీ చీఫ్‌గా ఉన్నారని గుర్తు చేశారు. బీజేపీకి బండి సంజయ్ ఉన్నప్పుడు రేవంత్ రెడ్డి పీసీసీ చీఫ్‌గా ఉన్నారని పేర్కొన్నారు.
ఎన్‌డీఏ కూటమిలో 20 మంది ముఖ్యమంత్రులు ఉంటే ఐదుగురు ఓబీసీలు, ముగ్గురు ఎస్టీలు, ఇద్దరు మైనార్టీలు ముఖ్యమంత్రులుగా ఉన్నారని తెలిపారు. మన్మోహన్ సింగ్ క్యాబినెట్‌లో కేవలం ఇద్దరు ఓబీసీలు మంత్రులుగా ఉంటే, మోడీ క్యాబినెట్‌లో 21 మంది ఓబీసీలు మంత్రులుగా ఉన్నారని గణాంకాలు చెప్పారు.
దేశానికి రాష్ట్రపతిగా దళితులను, గిరిజనులను చేసిన ఘనత బీజేపీదని రఘునందన్ రావు అన్నారు. తెలంగాణకు రెండు కేంద్ర మంత్రి పదవులు ఇస్తే, అందులో ఒక బీసీకి మంత్రి పదవి ఇచ్చామని గుర్తుచేశారు. ఇకపోతే కేటీఆర్, ఎంపీ సీఎం రమేష్ ఎపిసోడ్ పై పార్టీలో చర్చించి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. హెచ్‌సీయూ భూముల విషయంలో కేటీఆర్ బీజేపీ ఎంపీలపై బట్ట కాల్చి మీద వేశాడని మండిపడ్డారు. హెచ్‌సీయూ విషయంలో కేటీఆర్ మొదట కొండా విశ్వేశ్వర్ రెడ్డి, తనపై ఆరోపణలు చేశారని రఘునందన్ రావు గుర్తుచేశారు.

# రైతు సమస్యలపై కూటమి నిర్లక్ష్యం

**పొగాకు పంటలకు పడిపోయిన ధరలు**
**ఎరువుల సరఫరాలో పూర్తి నిర్లక్ష్యం**
**రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ప్రభాకర్ రెడ్డి**

కర్నూలు,జూలై26: రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ప్రభాకర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం కార్మిక కర్షక భవన్లో పత్రికా విలేకరుల సమావేశం జరిగింది. సమావేశంలో రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె ప్రభాకర్ రెడ్డి, జిల్లాప్రధాన
కార్యదర్శి జి రామకృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో గత రెండు సంవత్సరాల నుండి పొగాకు పంటను విస్తారంగా సాగు చేస్తున్నారు. గత సంవత్సరం బాగా రేటు- పలకడంతో రైతులు పొగాకు పంట వైపు మల్లారని చెప్పారు. అయితే ఈ సంవత్సరం అత్యధికంగా రైతులు పొగాకు పంట సాగు చేయడం వలన కంపెనీ వారు రేటు- పూర్తిగా దిగ్గోచారని ఇది చాలా అన్యాయమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. 18 వేల రూపాయలు గతంలో రేటు- ఉండగా ఈ సంవత్సరం 15000 ఇస్తామని అది కూడా ఇవ్వకుండా 5000, 4000 ,6000 మాత్రమే ఇచ్చారు. ఇప్పుడు చాలామంది రైతుల దగ్గర పూర్తిగా కొనుగోలు చేయకుండా రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఇది సరైన పద్ధతి కాదని ప్రభుత్వం పై విమర్శించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యవసాయ శాఖ మంత్రి అచ్చం నాయుడు మాటల్లో స్వర్గం చూపిస్తున్నారు తప్ప ఆచరణలో రైతులకు మేలు చేసింది లేదని ఆయన ధ్వజమెత్తారు. కర్నూలు జిల్లాలో ప్రధానంగా మూడు మండలాల్లో పంట విస్తారంగా వేశారు. అక్కడక్కడ కొన్ని మండలాల్లో వందల ఎకరాల్లో సాగు చేయడం జరిగినది .కంపెనీ వారు ప్రచారం చేయడం వల్ల పంట విస్తారంగా వేశారని వేసిన పంటను పూర్తిగా కొనుగోలు చేయక పోవడం దుర్మార్గమని ఇప్పటి-కై-నా

మిగిలి ఉన్న పొగాకు కొనుగోలు కేంద్రం ఏర్పాటు-చేసి కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. పంటలు లేక ధరలు లేక ఎరువులు పురుగుల మందులు అందక ఇబ్బందులకు గురవుతున్నారని వాటిని ప్రభుత్వం పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. యూరియా రైతులకు అవసరమైనంత అందించడంలో విఫలమైందని రైతులకు అవసరమైనటు-వంటి డి ఏ పి, యూరియా అందజేయాలని, అవసరంలేని ఎరువులు అంట కట్టకూడదని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. రైతుల సమస్యపై సంఘటితమై రైతు వ్యతిరేక విధానాలపైన పోరాడాలని ఆయన ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి. రామకృష్ణ మాట్లాడుతూ జిల్లాలో పండిన పొగాకుపంటను పూర్తిగా కొనుగోలు చేయాలని ఇప్పటికే అనేక రూపాలలో ఆందోళన చేసినప్పటికీ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు- వ్యవహరిస్తుందని, కంపెనీలకు వత్తాసు పలుకుతుందని, ప్రైవేటు- వ్యక్తులను పంపించి 1000 2000 ఇవ్వాలని డిమాండ్ చేయడం ఎంతవరకు సమంజసం అని ఆయన అన్నారు. ఈ సమస్యపై పాణ్యం నియోజకవర్గ ఎమ్మెల్యే గౌరు చరితా రెడ్డికి విజ్ఞాపన పత్రం ఇచ్చారు. విజ్ఞాపన పత్రం అందుకున్న పాణ్యం ఎమ్మెల్యే ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కానీ హామీ హామీగానే మిగిలిపోయింది తప్ప ఇంతవరకు పొగాకు రైతుల సమస్య పరిష్కారం కాలేదని అన్నారు. ఇదే సమస్యపై కోడుమూరు ఎమ్మెల్యే దస్తగిరి విజ్ఞాపన పత్రం ఇవ్వాలని వెళ్లగా రైతుల పట్ల, రైతు సంఘం నాయకుల పట్ల చాలా దురుసుగా, అనుచితంగా ప్రవర్తించారని ఎక్కువసేపు నిలబడితే మక్కిలు ఇరుగుతాయని అని అనడం ఒక ప్రజాప్రతినిధిగా తగునా అని అన్నారు.రైతు సంఘం కార్యకర్తలపై ఎమ్మెల్యే అనుచరులు చెయ్యి చేసుకోవడానికి పోగా అక్కడున్న పోలీసులు నివారించడంతో సద్దుమణిగిందని ఆయన అన్నారు. రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి. రామకృష్ణ మాట్లాడుతూ కర్నూలు జిల్లాలో పొగాకు పంటను కర్నూలు కల్లూరు, ఓర్వకల్లు, వెల్దుర్తి, ఎమ్మిగనూరు మండలాల్లో పంటను సాగు చేశారని మంచి పంట వచ్చినప్పటికి అమ్ముడు పోక పోవడం వల్ల ప్రభుత్వ దృష్టికి తీసుకుపోవడానికి అనేక రకాలుగా ఇప్పటికే ఆందోళనలు చేయడం జరిగింది. అయినా సమస్య పరిష్కారం కాలేదు రైతుల దగ్గరనే పొగాకు మిగిలి ఉన్నది రైతుల దగ్గర ఉన్న పొగాకును కొనుగోలు కేంద్రం ఏర్పాటు- చేసి పూర్తిగా కొనుగోలు చేయాలని సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక సందర్భంగా కలెక్టర్
దృష్టికి మరొకసారి ప్రభుత్వం దృష్టికి తీసుకుపోవడానికి సోమవారం కలెక్టర్ కార్యాలయం ముందు ఆందోళన చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం పిలుపునిస్తున్నది. కార్యక్రమంలో పొగాకు రైతులందరూ పాల్గొనాలని రామకృష్ణ విజ్ఞప్తి చేశారు.

# ఎరువుల దుకాణాలు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలను,ఆగ్రో రైతు సేవ కేంద్రాలను తనిఖీ

**మహబూబాబాద్ /కేసముద్రం /జూలై 26/అక్షరం న్యూస్:-?**

మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ మెజిస్ట్రేట్,జిల్లా వ్యవసాయ అధికారి ఆదేశాల మేరకు,కేసముద్రం మండలంలోని పలు ఎరువుల దుకాణాలు, మరియు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలను,ఆగ్రో రైతు సేవ కేంద్రాలను కేసముద్రం మండల వ్యవసాయ అధికారి బి వెంకన్న,వ్యవసాయ విస్తరణ అధికారులు తనిఖీలు నిర్వహించారు,పలు దుకాణాలలో యూరియా నిలువలు,లైసెన్స్,పి ఓ ఎస్ మిషన్ బ్యాలెన్స్ మరియు,స్టాక్ బోర్డు,స్టాక్ రిజిస్టర్ బ్యాలెన్స్,గోదాం బ్యాలెన్స్ తనిఖీలు చేయడం జరిగింది.కేసముద్రం మండల వ్యవసాయ అధికారి బి వెంకన్న మాట్లాడుతూ, కేసముద్రం మండలంలోని ఎరువుల డీలర్లు, ప్రాపర్ గా, స్టాక్ బోర్డు మరియు,గోదాం బ్యాలెన్స్,స్టాక్ రిజిస్టర్ బ్యాలెన్స్, పి ఓ ఎస్ బ్యాలెన్స్ మెషిన్ తో సమానంగా ఉండేటట్లుగా ప్రతిరోజు అప్డేట్ చేసుకోవాలని సూచించారు.ఎరువుల డీలర్లు ప్రతి రైతుకు విధిగా బిల్లులు ఇవ్వాలని,బిల్లుల మీద రైతు సంతకాలు తీసుకోవాలని, ఎవరైనా డీలరు బ్లాక్ మార్కెటింగ్ పాల్పడిన,అధిక ధరలకు విక్రయించిన,నిత్యావసర వస్తువుల చట్టం 1955 మరియ ఎరువుల నియంత్రణ చట్టం 1985 ప్రకారం చర్యలు తీసుకుంటామని సూచించారు.అదేవిధంగా రైతులు ఆధార్ కార్డు మరియు పట్టాదార్ పాస్ బుక్ జిరాక్సు తీసుకువెళ్లి యూరియా మరియు ఇతర ఎరువులను కొనుగోలు చేయాలని వారు సూచించారు.నానో యూరియా వాడకాన్ని రైతులు అలవాటు చేసుకోవాలని,అది కూడా గ్రాన్యూలార్ యూరియా



వలె పని చేస్తుందని, వారు తెలిపారు.కేసముద్రం మండలంలో యూరియా నిల్వలు 389 మెట్రిక్ టన్నులు అందుబాటులో ఉందని, 1) ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, ఆగ్రో రైతు సేవ కేంద్రాల వద్ద 210 మెట్రిక్ టన్నులు, 2) ప్రవేట్ దుకాణాల వద్ద 179 మెట్రిక్ టన్నులు యూరియా రైతులకు అందుబాటులో ఉన్నందున రైతులు ఎవరు ఆందోళన చెందువద్దని, విడతలవారీగా మండలానికి యూరియా వస్తున్నందున రైతులు పత్తి, మొక్కజొన్న మరియు ఇతర పంటలకు మోతాదులో మాత్రమే వినియోగించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కేసముద్రం మండల వ్యవసాయ అధికారి బి వెంకన్న ఆయా క్లస్టర్ల వ్యవసాయ విస్తరణ అధికారులు పాల్గొన్నారు.

# రామగుండం ఈఎస్ఐ ఆసుపత్రి నిర్మాణంలో అధికారుల నిర్లక్ష్యం

## – పెద్దపల్లి ఎంపీ వంశీకృష్ణ ఆరోపణ



**పెద్దపల్లి టౌన్ జూలై 26 అక్షరం న్యూస్**

రామగుండం పట్టణంలో కేంద్ర ప్రభుత్వ ఆమోదంతో మంజూరైన ఈఎస్ఐ ఆసుపత్రి నిర్మాణం ఇంకా ప్రారంభం కాకపోవడంపై పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ కృష్ణ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే రూ. 100 కోట్లు నిధులు కేటాయించినా జిల్లా పరిపాలన అధికారి మాత్రం ఈ ప్రాజెక్టును పట్టించుకోకపోవడం బాధాకరమని ఈ అంశాన్ని ఎంపీ పార్లమెంటులో ప్రస్తావించారు జిల్లా కలెక్టర్ నిర్లక్ష్యం వల్లే ఈ ప్రాజెక్టు నత్తనడకన సాగుతోందని ఆరోపించారు పారిశ్రామిక ప్రాంతమైన రామగుండంలో వేలాది మంది కార్మికులు ఉన్నప్పటికీ ప్రాథమిక హెల్త్ సెంటర్ మినహా ఎటువంటి మెరుగైన వైద్య సదుపాయాలు లేవన్నారు అనారోగ్యంతో బాధపడే కార్మికులు హైదరాబాద్ దాకా వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందని ప్రజలు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారని గళమెత్తారు. ఈఎస్ఐ ఆసుపత్రి కోసం కేంద్రం నిధులు ఇచ్చినా కలెక్టర్ అలసత్వం చూపడంతో నిర్మాణం మొదలు కాకపోవడం దురదృష్టకరమన్నారు ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి ప్రాజెక్టును ముందుకు తీసుకురావాలని ఎంపీ వంశీకృష్ణ కోరారు ఆసుపత్రి నిర్మాణం పూర్తయ్యే వరకు నా పోరాటం ఆగదని ఢిల్లీలో ఎంపీ వంశీకృష్ణ గళం విప్పారు

# ఆశ్వరావుపల్లి రిజర్వాయర్ కుడి కాలువల పరిశీలన



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్)జూలై 26:**

ఆశ్వరావుపల్లి కుడి ప్రధాన కాలువతో పాటు చీటకోడూరు రిజర్వాయర్ కాలువను స్టేషన్ ఘనాపూర్ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆదేశాల మేరకు కాలువల ద్వారా సాగు నీరు సక్రమంగా వెళ్తుందా..లేదా అని జిల్లా గ్రంథాలయ చైర్మన్ మారజోడు రాంబాబు, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు లింగాల జగదీష్ చందర్ రెడ్డి శనివారం పరిశీలించారు. ఆశ్వరావుపల్లి రిజర్వాయర్ నుంచి కుడి ప్రధాన కాలువతో పాటు చీటకోడూరు రిజర్వాయరు వెళ్లే కాలువకు ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఈ నెల 23న సాగు నీరు విడుదల చేసిన విషయం విదితమే. ఈ సందర్భంగా వారు మాట్లాడ తూ కాలువలలో పేరుకపోయిన నాచు, చెత్తను తొలగించి నీరు సక్రమంగా వెళ్లేటట్లు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్తామని రైతులకు తెలిపారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోళ్ల రవిగౌడ్, మేకల నరేందర్, నామాల బుచ్చయ్య, పోకల శ్రీనివాస్. గంగిడి లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు

# ఉపాధ్యాయులు కాంప్లెక్స్ సమావేశాలను సద్వినియోగం చేసుకోవాలి

## – డిఈవో దర్శనం భోజన్న



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరంన్యూస్), జూలై 26: ద**

ఉపాధ్యాయులు కాంప్లెక్స్ సమావేశాలను సద్వినియోగం చేసుకుని భోదన స్థాయిని మరింత మెరుగుపర్చుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారి దర్శనం భోజన్న అన్నారు. మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో మండలంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలలోని 50 శాతం మంది ఉపాధ్యాయులతో శనివారం నిర్వహించి న రెండవ కాంప్లెక్స్ సమావేశానికి కాంప్లెక్ ప్రధానోపాధ్యాయుడు భారత రవిందర్ అధ్యకతవహించగా, డిఈవో దర్శనం భోజన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రాథమిక స్థాయి విద్యార్థులు నేర్చుకునే దశలో ఉంటారని, వారికి కాంప్లెక్స్ సమావేశాలలో రిసోర్స్ పర్సన్స్ ద్వారా నేర్చుకున్న విషయాలను అర్థమయ్యే రీతిలో భోదించినట్లయితే చదువులో రాణిస్తారని అన్నారు. విద్యార్థులు చదవడం, రాయడం వంటి వాటికే ఎక్కువ సమయం కేటాయించేటట్లు ఉపాధ్యాయులు వ్యవహరిం చాల్సిన అవసరం ఉందని అన్నారు. నాస్ పరీక్షలో జిల్లాకు జాతీయ స్థాయిలో ఉత్తమ ర్యాంకులు సాధించడానికి కృషి చేసినజాతీయ స్థాయిలో ఉత్తమ ర్యాకులు సాదిచడానికి కృషి చేసిన ఉపాధ్యాయులను

ఈ సందర్భంగా అభినందించారు. కార్యక్రమంలో ఎంఈవో రఘునందన్ రెడ్డి, ఆనంద్ కుమార్, రిసోర్స్ పర్సన్స్ సురేష్, వి.వి.రావు సిఆర్పిలు కనకయ్య, ఎడ్ల శ్రీనివాస్, రమేష్,

# జర్నలిస్ట్ అనిల్ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే కవ్వంపల్లి



**కరీంనగర్, తిమ్మాపూర్ జూలై 24 (అక్షరం న్యూస్)**

తిమ్మాపూర్ మండలం అల్గునూరు చెందిన తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టీయూడబ్ల్యూజే) కరీంనగర్ జిల్లా కార్యవర్గ సభ్యుడు, ప్రైమ్ 9 న్యూస్ చానెల్ రిపోర్టర్ సిరిసిల్ల అనిల్ కుమార్ తండ్రి నర్సయ్య ఇటీవల మరణించడంతో పితృ వియోగానికి గురైన అనిల్ ను ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ శనివారం పరామర్శించారు.నర్సయ్య మృతికి కారణాలు తెలుసుకుని తీవ్ర సంతాపం ప్రకటిస్తూ ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయ ఇంచార్జి గోపు మల్లారెడ్డి, మాజీ వైస్ ఎంపిపి తుమ్మనపల్లి శ్రీనివాస్ రావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గు దామోదర్, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు బండారి రమేశ్ గౌడ్, నాయకులు ముక్కిస రత్నాకర్ రెడ్డి,సిరిసిల్ల బాలయ్య, తదితరులు ఎమ్మెల్యే వెంట పరామర్శలో పాల్గొన్నారు.

# శ్రీమహాదేవ స్వామి ఆలయంలో శ్రావణ శనివారం సందడి...






**జనగామ జిల్లా/రఘునాదపల్లి/( అక్షరం న్యూస్ )జూలై 26:**

మండలంలోని అన్ని ఆలయాలలో మొదటి శ్రావణ శనివారం సందడి కనిపించింది.. తెల్లావారుజామున నుండే భక్తుల ప్రత్యేక పూజలతో శ్రావణ సందడి మొదలయింది. మండల కేంద్రంలోని శ్రీమహాదేవస్వామి, ఆంజనేయ స్వామి ఆలయాలలో భక్తులు భక్తి పారవశ్యంతో అర్చనలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమం లో ఆలయ పూజారి పిండిప్రోలు శ్రీనివాస శర్మ. బెల్దే శ్రీనివాస్, కూరెళ్ల వేదకుమార్, చింతకింది కృష్ణమూర్తి, రమేష్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు

# కొడ్చిరా గ్రామస్తునికి ముఖ్యమంత్రి సహాయ నిది అందజేత



**మద్నూర్ / జూలై 26(అక్షరం న్యూస్ - కామారెడ్డి )**

మద్నూర్ మండలం కొడ్చిరా గ్రామస్తునికి ముఖ్యమంత్రి సహాయ నిది చెక్కు అందించడం జరిగిందని మండల్ యుత్ అధ్యక్షుడు హన్మంత్ యాదవ్ తెలిపారు. శనివారం రోజున గ్రామానికి చెందిన రామేల్లివార్ వెంకటి కు సహాయ నిది చెక్కు గ్రామ మాజీ సర్పంచులు సంతోష్ పటేల్, నాగయ్య ఆధ్వర్యంలో చెక్కు అందించడం జరిగింది. యుత్ మండల అధ్యక్షుడు హన్మంత్ యాదవ్ మాట్లాడుతూ అనారోగ్య కారణంగా ప్రవేటు ఆసుపత్రి లో మెరుగైన వైద్యం కోసం చేసిన ఖర్చులను ఎమ్మెల్యే కాంతారావు దృష్టికి తీసుకోవెల్లగా తక్షణమే స్పందించి వెంకటికి ముఖ్యమంత్రి సహాయ నిది ద్వారా నిధులు మంజూరు చేసి చెక్కు రూపంలో అందించడం జరిగింది. సహాయ నిది చెక్కు మంజూరు చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు వెంకటి ప్రత్యక ధన్యవాదములు తెలిపారు. అనారోగ్యాలతో బాధ పడుతున్న వారికి ముఖ్యమంత్రి సహాయ నిది చెక్కు వారి మెరుగైన ఆరోగ్యం కోసం కొండంత బలాన్ని అందించడం జరుగుతుందని లబ్ధిదారుడు తెలిపారు.

# ఎన్టిపిసి ఉద్యోగుల ప్రమోషన్ జాబితా విడుదల

జ్యోతి నగర్ ఎన్టిపిసి జూలై 26 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస

ఎన్ టి పి సి రామగుండం ఉద్యోగులకు ప్రతి ఏటా ఏప్రిల్ నెలలో ఇచ్చే ప్రమోషన్ల జాబితా శనివారం ప్రకటించారు. మొత్తం 145 మంది అర్హత గల ఉద్యోగులకు గాను 143 మందికి ప్రమోషన్లు లభించాయి. డబ్ల్యు 6 నుంచి 7 వరకు ఇద్దరికి మినహా మొత్తం మంది ఉద్యోగులకు ప్రమోషన్లు వచ్చాయి. 90 శాతం ప్రమోషన్లు ఇప్పించడంలో వివిధ ఫోరమ్లలో చర్చించి కృషిచేసిన ఎన్టిపిసి జాతీయ ద్వైపాక్షిక కమిటీ సభ్యుడు యూనియన్ సెక్రటరీ జనరల్ బాబర్ సలీం పాషా కు గుర్తింపు యూనియన్ కార్యదర్శి ఆరేపల్లి రాజేశ్వర్ కృతజ్ఞతలు తెలిపారు. ఎన్ టి పి సి రామగుండం చరిత్రలోనే ఎంత పెద్ద ఎత్తున ప్రమోషన్లు ఇప్పించడం ఇదే మొదటి సారి అని అన్నారు. కాగా అన్ని కేటగిరీలలో 100% ప్రమోషన్లు లభించడంతో కార్మికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# గంజాయి అమ్ముతున్న వ్యక్తి అరెస్ట్



**రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/జులై-26(అక్షరం న్యూస్)**

గంజాయికి బానిసై సు లాభ మార్గంలో డబ్బులు సంపాదించాలనే ఉద్దేశ్యంతో గంజాయి విక్రయిస్తున్న వ్యక్తి ని ముస్తాబాద్ పోలీసులు అ రెస్టు చేశారు.స్థానిక ఎస్ ఐ గణేష్ తెలిపిన వివరాల ప్రకారం.. ముస్తాబాద్ మండల కేంద్రానికి చెందిన మందాట చందు (22)తన స్నేహితుడు ఐనా మనోజ్ దగ్గర గంజాయి కొనుగోలు చేసాడు.దానిలో కొంత త్రాగి మిగిలిన గంజాయి ని ముస్తాబాద్ శివారులో అమ్మడానికి వస్తున్న క్రమంలో అతని ని పట్టుకొని అతని వద్ద నుండి102గ్రాముల గంజాయి,ఒక.మొబైల్ ఫోన్ స్వాధీనం చేసుకొని రిమాండ్ తరలించినట్టు ఎస్సై గణేష్ తెలిపారు అతని స్నేహితుడు పరార్ లో ఉన్నట్టు తెలిపారు నిషేధిత గంజాను కలిగి ఉన్న విక్రయించిన కఠిన చర్యలు తప్పవని ఎస్ ఐ హెచ్చరించారు

## డిఎస్పీగా పదోన్నతి పొందిన దుమ్ముగూడెం ఇన్స్పెక్టర్ బి.అశోక్ ను అభినందించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ 26 జూలై/ అక్షరం న్యూస్ :**



మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో సమర్థవంతంగా విధులు నిర్వర్తించినందులకు గాను దుమ్ముగూడెం సిఐగా విధులు నిర్వర్తిస్తున్న బి.అశోక్ డిఎస్పీగా పదోన్నతిని కల్పిస్తూ నిన్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులను జారీ చేయడం జరిగింది.ఇందులో భాగంగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ ఎస్పీ కార్యాలయంలో ఇన్స్పెక్టర్ అశోక్ మర్యాదపూర్వకంగా కలిశారు.డిఎస్పీగా పదోన్నతి పొందిన బి.అశోక్ ను ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

## విద్యార్థులకు ఆయుధాలపై మరియు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

**పొత్కపల్లి పోలీస్‌స్టేషన్ లో ఓపెన్ హౌజ్ కార్యక్రమం నిర్వహించిన ఎస్సై దికొండ రమేష్**



**ఓదెల/ పెద్దపల్లి జూలై 26(అక్షరం న్యూస్)**



విద్యార్థులకు ఆయుధాలపై మరియు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని స్థానిక పోత్కపల్లి పోలీస్ స్టేషన్లో ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఎస్సై విద్యార్థులకు ఆయుధాలు మరియు వాటి ఉపయోగాలు గురించి అదే విధంగా పోలీస్ స్టేషన్లో ఉండే రిసెప్షన్ వ్యవస్థ కేసుల డైరీలు స్టేషన్లో ఉపయోగించి ఆయుధాలు విధులు గంజాయి వలన అవస్థలపై సైబర్ మోసాలపై అవగాహన కల్పించారు ఈ సందర్భంగా ఎస్ఐ దీకొండ రమేష్. మాట్లాడుతూ నేరాలకు పాల్పడిన వారిపై నేర నియంత్రణ పై దాని శిక్షలపై పలు సూచనలు చేశారు అదేవిధంగా, ట్రాఫిక్ నిబంధనలు, దొంగతనాల్లో శిక్షలు, శాంతి భద్రతలు పరిరక్షణపై పోలీసుల విధులు, నిర్వహించే కార్యక్రమాలు ఫింగర్ ప్రింట్ ఐడెంటిఫికేషన్ నెట్‌వర్క్ సిస్టమ్, పోలీస్ కంట్రోల్ రూమ్ పరికరాలు, మరియు కమ్యూనికేషన్ మ్యాన్ ప్యాక్ సెట్లు, ఆయుధాలు, చట్టాలపై విద్యార్థులకు అవగాహన ఎంతో ముఖ్యమని అదేవిధంగా యువత గంజాయి, మాదక ద్రవ్యాలకు బానిసకావడం వల్ల జీవితాలు నాశనమైపోతాయని, మత్తు పదార్థాల జోలికి పోవద్దని, వాటి వల్ల కలిగే నష్టం జరిగే అవకాశం ఉన్నదని విద్యార్థులు మంచి పట్టుదలతో ఉన్నత చదువులు చదివి తల్లిదండ్రుల కన్న కలలను నిజం చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఎస్సై దీకొండ రమేష్ తో పాటు ఎస్ఐ వీరస్వామి ఎంఈఓ వై రమేష్ తోపాటు ఉపాధ్యాయులు పోలీస్ సిబ్బంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## హమాలీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి



**మహబూబాబాద్ /కేసముద్రం /జూలై 26/అక్షరం న్యూస్ :-**

వస్తువుల ఎగుమతి దిగుమతి చేస్తూ దేశ అభివృద్ధిలో కీలకపాత్ర పోసిస్తున్న హమాలీల కోసం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టియుసిఐ) మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి రవి అన్నారు.సంఘం రాష్ట్ర మహాసభల పిలుపులో భాగంగా జులై 31న జిల్లా కేంద్రాల్లో జరుగు ప్రదర్శన, ధర్నాలు జయప్రదం చేయాలని ప్రచారంలో భాగంగా కేసముద్రంలో కరపత్రాలు పంచుతూ ఆవిష్కరణ చేయడం జరిగింది.సుమారు నాలుగు కోట్ల మంది దేశవ్యాప్తంగా హమాలి కార్మికులు ఉన్నారని, రాష్ట్రంలో ఐదు లక్షల మంది రోజు అనేక వస్తువులు ఎగుమతి దిగుమతులు చేస్తున్నారని వారికి కనీస వేతనాలుచట్టం,సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని రవి డిమాండ్ చేశారు.రెక్కలు ముక్కలు చేసుకుని పొద్దంతా కష్టపడ్డ కార్మికునికి కనీస కూలి గిట్టుబాటు కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మరోవైపు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా కార్మిక వ్యతిరేక విధానాల వల్ల నిత్యవసర సరుకుల ధరలు విపరీతంగా పెరిగి వచ్చే కూలి జీతం సరిపోవటం లేదని అన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్ తీసుకొచ్చి కార్మిక వర్గ సమస్యలపైపుండు మీద కారం చల్లిందని ఆవేదన వ్యక్తం చేశారు కనీస వేతనం 26000 ఇవ్వాలని సమాన పనికి సమాన వేతనం అందించాలని తదితర డిమాండ్లపై ఈనెల 31న జిల్లా కేంద్రాలలో జరుగు నిరసన ప్రదర్శన జయప్రదం చేయాలని రవి పిలుపునిచ్చారు.ఇంకా ఈ కార్యక్రమంలో టియుసిఐ నాయకులు గూగుల్లోత్ సురేష్,రవీందర్ వెంకన్న ఎల్లయ్య రాములు, లక్ష్మయ్య మంకీ లాల్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సంఘాల ద్వారా జామ్ తయారీ సెంటర్ ఏర్పాటు

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**నిష్టమ్ ప్రాజెక్టు పై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్**



**పెద్దపల్లి ప్రతినిధి, జూలై 26 అక్షరం న్యూస్**

మహిళా సంఘాల ద్వారా జామ్ తయారీ సెంటర్ ఏర్పాటుకు కార్యాచరణ తయారు చేసుకోవాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి అన్నారు.శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి %చీ×ఖీజువీ% ప్రాజెక్టు పై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి తాటి ముంజలతో జామ్ తయారీ సెంటర్ మహిళా సంఘాల ద్వారా ఏర్పాటు చేసేందుకు కార్యాచరణ తయారు చేయాలని అన్నారు. జిల్లాలో ఎన్ని ఈత, తాటి చెట్లు ఉన్నాయి, దిగుబడి ఎంత అవుతుంది, జామ్ తయారీ సెంటర్ ఏర్పాటు వల్ల గీత కార్మికులకు ఎటువంటి లాభం కల్గుతుందో స్పష్టంగా అవగాహన కల్పించాలని అన్నారు. జిల్లాలో పైలెట్ ప్రాజెక్టు కింద 100 లీటర్ల తయారీ సెంటర్ లను 6 నెలల పాటు నడపాలని అన్నారు. ఈత చెట్లు అధికంగా ఉన్న ప్రాంతంలో సెంటర్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు.ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం.కాళిందిని, ఎక్సైజ్ సూపరిండెంట్ మహిపాల్ రెడ్డి , ఎల్.డి.ఎం. వెంకటేష్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# యూరియా అక్రమ రవాణా అరికట్టాలి

**అంతర్రాష్ట్ర సరిహద్దుల్లో పటిష్టమైన బందోబస్తు చేపట్టాలి.**

**భారీ వర్షాలు, వరదలు పట్ల ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి.**

**అత్యవసరమైతే తప్ప వైద్య శాఖ సిబ్బంది సెలవులు రద్దు.**

**అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు అందించాలి.**

**వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా ప్రత్యేక అధికారి సురేంద్రమోహన్ ఐఏఎస్.**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ 26 జూలై/ అక్షరం న్యూస్ : భద్రాద్రి కొత్తగూడెం మరియు ఖమ్మం జిల్లా ప్రత్యేక అధికారిగా రాష్ట్ర ప్రభుత్వం నియమించిన సురేంద్ర మోహన్ ఐఏఎస్ శనివారం హైదరాబాదు నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లాలో భారీ వర్షాలు వరదలు, యూరియా నిల్వలు, సీజనల్ వ్యాధులు పట్ల ముందస్తు జాగ్రత్తలు మరియు రేషన్ కార్డులు మంజూరు తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్ మరియు సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సురేందర్ మోహన్ ఐఏఎస్ మాట్లాడుతూ...

జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాలు మరియు గోదావరి వరదల పట్ల ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. భారీ వర్షాలు వరదల పట్ల ఏ ఒక్క ప్రాణ హాని జరగకుండా అన్ని చర్యలు చేపట్టాలన్నారు. అత్యవసర సమయంలో ఎన్డీఆర్ఎఫ్ ఎస్ డి ఆర్ ఎఫ్ బృందాలను అందుబాటులో ఉంచాలన్నారు. ఆపదమిత్ర వాలంటీర్లు అందుబాటులో విధంగా చర్యలు చేపట్టాలన్నారు. డిజాస్టర్ మేనేజ్మెంట్ ను పటిష్టంగా అమలు చేయాలన్నారు.

రాష్ట్రంలో యూరియా కు సంబంధించి రెండు లక్షల టన్నుల దిగుమతి తగ్గిందని దీనిపై రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి తెచ్చి తగినంత యూరియా అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు 65 వేల మెట్రిక్ టన్నుల యూరియాను రైతులు గత సంవత్సరం కంటే అదనంగా కొనుగోలు చేశారని, దానికి కారణం యూరియా దొరకదు అనే భయంతో పాటుగా యూరియా నిల్వలపై ఉన్న తప్పుడు సమాచారం ద్వారానే అని ఆయన అన్నారు. జిల్లాలో వ్యవసాయ మార్కెటింగ్ మరియు రవాణా అధికారులు యూరియా అక్రమ రవాణాను అరికట్టాలని అక్రమ రవాణా పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో అంతర్రాష్ట్ర సరిహద్దులు వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. యూరియా నిల్వలు దారి మళ్లించి కొన్ని పరిశ్రమలు చట్ట వ్యతిరేకంగా వినియోగిస్తున్నాయని అన్నారు. రైస్ మిల్లులు, యాడ్ బ్లూ, సోలార్ కనెక్షన్, లిక్కర్, పాడి తదితర పరిశ్రమలలో యూరియాను చట్ట వ్యతిరేకంగా వినియోగిస్తున్నారని అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో అశ్వరావుపేటలో ఐదు యాడ్ బ్లూ పరిశ్రమలు ఈ యూరియాను వినియోగిస్తున్నట్లు గుర్తించామని ఆయన తెలిపారు. వాటిపై తగిన పరిశీలన జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఉన్నటువంటి మారుమూల గిరిజన ప్రాంతాల్లో వర్షాకాలం సమయంలో వచ్చే సీజనల్ వ్యాధులను అరికట్టే విధంగా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అవసరమైనన్ని మందుల నిల్వలు ఉండేలా చర్యలు చేపట్టాలన్నారు. వైద్యులు 24 గంటలు అందుబాటులో ఉండాలని అత్యవసరమే సమయాల్లో తప్ప సాధారణ సెలవులు రద్దు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. మందుల కొరత, సిబ్బంది అందుబాటులో లేకపోవడం వల్ల ఏ ఒక్క ప్రాణహాని జరిగినా కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులను హెచ్చరించారు.అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులను మంజూరు అయ్యేలా తగిన చర్యలు చేపట్టాలని అన్నారు. జిల్లావ్యాప్తంగా అన్ని మండలాల్లో నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాలు నిర్వహించాలని ఈ సందర్భంగా ఆయన అధికారులకు ఆదేశించారు.




జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ..

జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల పట్ల అన్ని ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నామని తెలియజేశారు. గోదావరిలో ప్రస్తుతం 33 అడుగులు ఉందన్నారు. గోదావరి వరదలు ముందస్తు జాగ్రత్తలో భాగంగా జిల్లాలో రెండు ఎన్డీఆర్ఎఫ్ బృందాలు ఒకటి భద్రాచలం రెండవది పాల్వంచలో అందుబాటులో ఉంచినట్టు ఆయన వివరించారు. కొత్తగూడెం చాతకొండ ఎస్ డి ఆర్ ఎఫ్ లో 100 మంది కానిస్టేబుల్ కు అత్యవసర పరిస్థితుల్లో తీసుకోవలసిన చర్యలపై శిక్షణ పొందినట్లు తెలిపారు. వారు వివిధ ప్రాంతాల్లో మాక్ డ్రిల్స్ కూడా నిర్వహించారన్నారు. ఆపద మిత్ర వాలంటీర్ల కోసం అగ్నిమాపక శాఖ సమన్వయంతో భద్రాచలం మరియు పాల్వంచలో మీటింగ్ నిర్వహిస్తామన్నారు. అత్యవసర సమయంలో అవసరానికి అనుగుణంగా ఏడు బోట్లు, మైకులు, రోప్ మరియు టార్చ్ లైట్లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. భద్రాచలం కరకట్ట పైన సైరన్ ఏర్పాటు చేస్తామన్నారు.

జిల్లాలో మూడు వేల మెట్రిక్ టన్నులు యూరియా అందుబాటులో ఉందని, ఖమ్మం నుంచి యూరియా రావాల్సి ఉన్నదని వర్షం వలన ఆలస్యమైందని ఆయన తెలిపారు. జిల్లాలోని రైతులకు అందరికీ తెలియజేశామని వారి యొక్క ఫోన్ నెంబర్లు తీసుకుని యూరియా రాగానే అందిస్తామని తెలియజేశామని వివరించారు. జిల్లాలో నానో యూరియా పై రైతులకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. జిల్లాలోని అశ్వరావుపేటలో గుర్తించినటువంటి ఐదు యాడ్ బ్లూ పరిశ్రమలపై చర్యలు తీసుకుంటామని, అంతర్రాష్ట్ర సరిహద్దుల్లో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసి యూరియా అక్రమ రవాణాను అడ్డుకుంటామని కలెక్టర్ తెలిపారు.సీజనల్ వ్యాధులు పట్ల ముందస్తు చర్యల లో భాగంగా అన్ని రకాల మందులు అందుబాటులో ఉన్నాయని, ఇటీవల ఇన్సులిన్ కొరత ఉన్నప్పటికీ ప్రస్తుతం అవి కూడా అందుబాటులోకి వచ్చాయని తెలియజేశారు. వైద్య శాఖ సిబ్బందికి ఇప్పటికే ఆదేశాలు జారీ చేశామని అత్యవసర సమయంలో తప్ప సాధారణ సెలవులు రద్దు చేసినట్లు ఆయన తెలిపారు. అవసరమైనటువంటి రాపిడ్ టెస్ట్ కిట్లు అన్ని అందుబాటులో ఉన్నాయని ఆయన వివరించారు.జిల్లావ్యాప్తంగా రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా ఆయన మీసేవ ద్వారా దరఖాస్తు చేసుకున్న రేషన్ కార్డుల మంజూరు పూర్తి అయినప్పటికీ ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న వారి దరఖాస్తులు రాష్ట్రస్థాయిలో పెండింగ్లో ఉన్నాయని జిల్లా ప్రత్యేక అధికారి దృష్టికి తీసుకువెళ్లారు.

జిల్లా వ్యాప్తంగా 13,844 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా 7747 ఇండ్లు గ్రౌండ్ పూర్తి పూర్తి చేసుకున్నామని, మిగిలిన వాటిని కూడా గ్రౌండింగ్ పూర్తి చేసేందుకు తగిన చర్యలు



చేపట్టామన్నారు. ప్రతి సోమవారం ఇందిరమ్మ ఇండ్లకు నిధులు జమ చేస్తున్నామన్నారు. జిల్లా వ్యాప్తంగా అన్ని రిజర్వాయర్లు నీటి నిల్వలు అనుకూలంగా ఉన్నాయని, ఈసారి సీజన్లో రెండున్నర లక్ష ఎకరాలకు సాగునీరు విడుదల చేయడానికి అవకాశం ఉందన్నారు. అత్యవసరమైన పరిస్థితుల్లో అవసరమైన ఇసుక బస్తాలను అందుబాటులో ఉంచినట్టు వివరించారు. వనమహోత్సవంలో భాగంగా జిల్లాలో 70.65 లక్షల మొక్కలు నాటడం లక్ష్యం కాగా ఇప్పటికే 35 లక్షల మొక్కలను నాటినట్లు తెలియజేశారు. ఈత చెట్లు 1.35 లక్షలు, తాటి చెట్లు26 వేలు కాగా ఇప్పటికే 41 శాతం పూర్తి చేసినట్లు తెలిపారు ఆగస్టు 15 నాటికి వనమహోత్సవ లక్షణాలను పూర్తి చేస్తామని తెలియజేశారు. జిల్లావ్యాప్తంగా 2192 పాఠశాలలో గుడ్ల సరఫరా కోసం ఈనెల 28న పేపర్ నోటిఫికేషన్ ఇస్తామని ఆగస్టు 6న టెండర్లను ఓపెన్ చేస్తామని టెండర్ల ప్రక్రియ కొనసాగుతుందని ఈ సందర్భంగా జిల్లా ప్రత్యేక అధికారి సురేంద్రమోహన్ కు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, సిపిఓ సంజీవరావు, హౌసింగ్ పీడీ రవీంద్రనాథ్, వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, పౌరసరఫరాల శాఖ అధికారి రుక్మిణి, వైద్య శాఖ అధికారి జయలక్ష్మి, ఇరిగేషన్ ఎస్ ఈ రవికుమార్, ఈ ఈ అర్జున్ రావు మరియు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆగస్టు 15 నాటికి రెవెన్యూ సదస్సు దరఖాస్తుల పరిష్కారం

**.....జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**పెండింగ్ రెవెన్యూ సదస్సుల దరఖాస్తులు డిస్పోజ్ చేసే వరకు రెవెన్యూ సిబ్బంది సెలవులు రద్దు**

**రెవెన్యూ శాఖ పై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్**




**పెద్దపల్లి, ప్రతినిధి జూలై 26 అక్షరం న్యూస్**

ఆగస్టు 15 నాటికి రెవెన్యూ సదస్సు దరఖాస్తులను పూర్తి స్థాయిలో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రెవెన్యూ శాఖ పై అదనపు కలెక్టర్ డి.వేణుతో కలిసి సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు.రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన భూ సమస్యల దరఖాస్తుల పరిష్కారం, భూ భారతి దరఖాస్తుల, ప్రజావాణి దరఖాస్తులు, మీ సేవా దరఖాస్తులు, , రేషన్ కార్డు దరఖాస్తుల సర్వే పై కలెక్టర్ సమీక్ష నిర్వహించి అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి రెవెన్యూ సదస్సులో ప్రజల నుంచి భూ సమస్యల పై వచ్చిన ప్రతి దరఖాస్తు ఆన్ లైన్ లో నమోదు చేయాలని అన్నారు. భూ సమస్యల దరఖాస్తుల డిస్పోజల్ చాలా నెమ్మదిగా ఉందని కలెక్టర్ తెలిపారు. సాధా బైనామా దరఖాస్తులు కూడా వెరిఫికేషన్ చేసి పెట్టుకోవాలని, హై కోర్టు నుంచి అనుమతి రాగానే సదరు దరఖాస్తుల పరిష్కరించేందుకు సిద్దంగా పెట్టుకోవాలని అన్నారు. ఆగస్టు 15 నాటికి భూ భారతి దరఖాస్తులను పూర్తి స్థాయిలో డిస్పోజ్ చేయాలని, ఇక నుంచి జిల్లాలో రెవెన్యూ సిబ్బంది సెలవు రోజుల్లో కూడా పని చేయాలని కలెక్టర్ తెలిపారు. మనం తిరస్కరించే ప్రతి దరఖాస్తుకు ఖచ్చితమైన కారణం ఉండాలని, సదరు వివరాలు దరఖాస్తు దారుడికి సమర్పించాలని కలెక్టర్ తెలిపారు. రాబోయే 15 రోజులు రెవెన్యూ శాఖ అధికారులు చాలా కీలకంగా పరిగణించాలని అన్నారు. నూతన ఆర్వోఆర్ భూ భారతి చట్టం నిబంధనల ప్రకారం అర్హత ఉన్న ప్రతి దరఖాస్తు పరిష్కరించాలని అన్నారు. మనమే రెవెన్యూ సదస్సులు నిర్వహించి దరఖాస్తులు తీసుకుని తిరస్కరిస్తే అనవసరంగా అసంతృప్తి వస్తుందని, అర్హత ఉన్న ప్రతి దరఖాస్తు తప్పనిసరిగా పరిష్కరించాలని, తిరస్కరించే దరఖాస్తులు ఏదైనా డాక్యుమెంట్ ఉంటే ఆమోదించే పరిస్థితి ఉంటే వాటిని ఫాలో అప్ చేయాలని అన్నారు. ఈ సమావేశంలో రెవెన్యూ డివిజన్ అధికారులు బి.గంగయ్య, సురేష్, తహసిల్దార్ లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బాలల గ్రంథాలయాలు ఏర్పాటు చేయాలి

**:-ఎం ఈ ఓ కాలేరు యాదగిరి**



**మహబూబాబాద్ /కేసముద్రం /జూలై 26/ అక్షరం న్యూస్ :-**

బాలల గ్రంథాలయాలు ప్రతి పాఠశాలలో ఏర్పాటు చేయాలని తాళ్ళపూసపల్లి కాంప్లెక్ సమావేశంలో కేసముద్రం మండల విద్యాధికారి కాలేరు యాదగిరి తెలియజేశారు.ఉపాధ్యాయులను ఉద్దేశించి పఠన నైపుణ్యాలను మెరుగు పడుటకు గ్రంథాలయాలు దోహదపడతాయని అన్నారు. తాళ్ళపూసపల్లి కాంప్లెక్ హెడ్ మాస్టర్ కోట కనకయ్య పాఠశాల గ్రంథాలయాల వలన విద్యార్థులసర్వతో ముఖాభివృద్ధికి దోహదపడతాయని అన్నారు.రిసోర్స్ పర్సన్ వట్నాల సత్యనారాయణ ఉపాధ్యాయులకు గ్రంథాలయ ఏర్పాటు ఉపాధ్యాయుల పాత్ర, బాలల గ్రంథాలయాల కమిటీ తదితర విషయాలు ఉపాధ్యాయులకు వివరించారు సెక్రటరీ గోపాల శ్రీధర్ ఉపాధ్యాయులు గ్రంథాలయాల ఏర్పాటుకు ఏర్పాటు పట్ల ప్రత్యేక శ్రద్ధ ఏర్పాటు చేయాలన్నారు ఈ కార్యక్రమంలో సిఆర్పి పద్మ, ఉపాధ్యాయులు రత్నమాల, ఉల్లి దీపిక, ప్రభాకర్, జెల్ల రాజు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పాల్వంచ టీజీఎస్‌డబ్ల్యూఆర్ఎస్ పాఠశాల ఆకస్మిక తనిఖీ..

## విద్యార్థులతో కలిసి భోజనం చేసిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.






**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ 26 జూలై/ అక్షరం న్యూస్:**

జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ శనివారం పాల్వంచలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల (టి జి ఎస్ డబ్ల్యూరీ ఆర్ఎస్ ) ను ఆకస్మికంగా సందర్శించారు. పాఠశాల తరగతులు, వసతి గృహాలు, భోజనాల గది, మరుగుదొడ్లు, మంచినీటి వసతి తదితర సదుపాయాలను నిష్ణాతంగా పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేసి, భోజన నాణ్యతను ప్రత్యక్షంగా తనిఖీ చేశారు.విద్యార్థులతో మమేకమవుతూ వారి అభిప్రాయాలు, ఆవశ్యకతలు తెలుసుకున్నారు. భోజనం నాణ్యత, వసతి సౌకర్యాలు, విద్యా విధానం వంటి అంశాలపై వారికి ప్రశ్నలు వేశారు. విద్యార్థుల సమాధానాలను స్వయంగా నోట్ చేసుకుంటూ, తక్షణమే సంబంధిత అధికారులకు తగిన సూచనలు ఇచ్చారు.భోజనశాలలో బెంచీలు లేక విద్యార్థులు ఇబ్బంది పడుతున్న విషయం గమనించిన కలెక్టర్ త్వరలోనే అవసరమైన బెంచీలు భోజనశాల కోసం, కంప్యూటర్ ల్యాబ్ కోసం ఐరన్ స్టూల్స్ అందజేస్తానని హామీ ఇచ్చారు. వర్షాకాలం కారణంగా పాఠశాల ప్రాంగణంలో పాదదారులు చిత్తడిగా ఉండటం వల్ల విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని గుర్తించి, రూఫ్‌తో కూడిన టైల్స్ రోడ్ నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు.అనంతరం 7వ, 8వ, 9వ తరగతుల విద్యార్థులతో పరస్పర సంభాషణ జరిపారు. విద్యా సంవత్సరానికి అనుగుణంగా నిర్వహిస్తున్న "బెస్ట్ అవుట్ ఆఫ్ వేస్ట్" కార్యక్రమంలో విద్యార్థులు రూపొందించిన సృజనాత్మక వస్తువులను పరిశీలించి, వారి ప్రతిభను అభినందించారు. వారి ఆలోచనా శైలి ప్రశంసనీయం అని పేర్కొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, సాంఘిక సంక్షేమ బాలికల విద్యా అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం నిష్ఠతో పలు కార్యక్రమాలు అమలు చేస్తోంది. పాఠశాలల నాణ్యతపై నిరంతర సమీక్ష జరుగుతోంది. విద్యార్థులు పట్టుదలతో చదివి ఉన్నత స్థానాలకు ఎదగాలి అని పేర్కొన్నారు.కలెక్టర్ పర్యటన సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ మైథిలి, ఉపాధ్యాయులు, సిబ్బంది మరియు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## కొత్తగా పీవీకే 5గని ఏజెంట్ గా విధులలోకి చేరిన రామ్ బరోస్ మహతో గారిని ఘనంగా సన్మానించిన ఐ ఎన్ టీ యు సి నాయకులు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ రుద్రంపూర్ /26 జూలై/ అక్షరం న్యూస్ :**

పీవీకే 5 గనిలో కొత్తగా విధులలో చేరిన ఏజెంట్ రామ్ బరోస్ మహతో గారిని మేనేజర్ శ్యామ్ ప్రసాద్ గారి ఆఫీస్ లో ఐ ఎన్ టీ యు సి వైస్ ప్రెసిడెంట్ ఎండీ రజాక్ ఆధ్వర్యంలో ఏజెంట్ గారిని కలసిపూల బొకే, శాల్వతో ఐ ఎన్ టీ యు సి నాయకులు సత్కరించడం జరిగినది. ఈసందర్భంగా మైన్ కోసం చర్చిస్తూ 72సంవత్సరాల నుండి నడుస్తున్న అతి పురాతనమైన మైన్ లో యువ కార్మికులతోపాటు అనుభవం గల సీనియర్ కార్మికులు సేఫ్టీ తో పాటు ప్రొడక్షన్, ప్రొడక్టివిటీ నీ పెంచడంలో దోహద పడతారని ఏజెంట్ గార్కి తెలపడం జరిగినది. అదేవిదంగా మానేజ్మెంట్ సైడ్ నుండి అండర్ గ్రౌండ్ లో వున్న పని ప్రదేశాలలో సేఫ్టీ, వెంటిలేషన్, మంచినీటి సౌకర్యాలతో పాటు పనికి అవసరమైన పని ముట్లను కార్మికులకు అందుబాటులో ఉంచాలని అదేవిదంగా గతంలో పనిచేసిన ఏజెంట్లు గని జీవిత కాలాన్ని పెంచడంలో కృషి చేసారని మీరుకూడా అదేవిదంగా కృషి చేయాలనీ ఏజెంట్ ను కోరడం జరిగినది.ఐ ఎన్ టీ యు సి యూనియన్ నుండి అన్నివిషయాలలో సహాయసహకారాలు అందిస్తామని ఏజెంట్ కు తెలడం జరిగినది. కార్యక్రమం లో పాల్గొన్నవారు పిట్ సెక్రటరీ చిలక రాజయ్య, డిప్యూటీ జనరల్ సెక్రెటరీ బుటిక రాజేశ్వర్ రావు, సెంట్రల్ కౌన్సిల్ మెంబెర్స్ సకినాల సమ్మయ్య, మల్లారపు కొమరయ్య,వర్కమెన్ ఇన్స్పెక్టర్ జి నవీన్,సేఫ్టీ కమిటీ మెంబెర్ సాయిప్రసాద్ ఓ ఎం, మైన్స్ కమిటీ మెంబెర్ ఘన్ శ్యామ్,అసిస్టెంట్ పిట్ సెక్రటరీ వల్లలా సాంబమూర్తి, ఐ ఎన్ టీ యు సి నాయకులు షబ్బీర్, రంగినేని వెంకటేశ్వర్లు, రామారావు, రామస్వామి, రఘు, వీరాస్వామి, సోమయ్య, రమేష్, పవన్, రహీం,వెల్ఫేర్ ఆఫీసర్ షకీల్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలోని పరిశ్రమలు,వ్యాపార సముదాయాలు కాలనీలు,కమ్యూనిటీ లలో సీసి కెమెరాలను

# ఏర్పాటు చేసుకోవాలి

### బ్యాంకులు, ఏటీఎం ల వద్ద నిఘా వ్యవస్థను పటిష్టం చేసుకోవాలిలి సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాలను అరికట్టవచ్చు

### జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్.




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా /26 జూలై /అక్షరం న్యూస్ :**

సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం వలన నేరాలను అరికట్టే అవకాశం ఉందని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ అన్నారు.జిల్లా పరిధిలోని పరిశ్రమలు,వ్యాపార సముదాయాలు,కాలనీలు మరియు ఇండ్ల పరిసరాలలో సీసీ కెమెరాల ఏర్పాటుపై ప్రజలకు అవగాహన కల్పించాలని పోలీస్ అధికారులకు ఆదేశాలు జారీ చేస్తూ ఈ రోజు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ ఒక ప్రకటనలో తెలిపారు.ముఖ్యంగా బ్యాంకులు, ఏటీఎం

## కొత్తగూడెం 2టౌన్ పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా సందర్శించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్.

### పోలీస్ స్టేషన్ పరిధిలోని సమస్యాత్మక వ్యక్తులను గుర్తించి వారి కదలికలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసుకోవాలి.





**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ రామవరం /26 జూలై /అక్షరం న్యూస్ :**

జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ కొత్తగూడెం 2టౌన్ పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా సందర్శించారు.ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు.అనంతరం అక్కడ ఉన్న పోలీస్ అధికారులు మరియు సిబ్బందికి పలు సూచనలు చేశారు.పోలీస్ స్టేషన్ పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని,వివిధ సమస్యలతో పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులకు న్యాయం చేకూర్చే విధంగా బాధ్యతగా మెలగాలని సూచించారు.విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే క్రమశిక్షణా చర్యలు తప్పవని హెచ్చరించారు.అనంతరం పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన పలు కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు.పోలీస్ స్టేషన్ పరిధిలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. సమస్యాత్మక వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వారి కదలికలపై ఎప్పటికప్పుడు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు.పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు.పోలీస్ స్టేషన్లో పనిచేసే అధికారులు సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో 2టౌన్ ఇన్స్పెక్టర్ ప్రతాప్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## మురుగునీటి కాలువల్లో పూడిక తీసివేత పనులను పర్యవేక్షించిన డిప్యూటీ కమిషనర్

**జ్యోతి నగర్ ఎన్టిపిసి జూలై 26 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**



మురుగు నీటి కాలువల్లో చెత్త వేయవద్దని రామగుండం నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి ప్రజలను కోరారు. వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా శనివారం






వివిధ డివిజన్ లలో చేపట్టిన మురుగు నీటి కాలువల్లో పూడిక తీత పనులను ఆయన పర్యవేక్షించి స్థానికులకు అవగాహన కల్పించారు. పరిసరాలలో నివసిస్తున్నవారు కాలువ లో చెత్త , ప్లాస్టిక్ కవర్లు వేయడం వలన మురుగు నీరు సాఫీగా ప్రవహించకుండా అడ్డుపడి వర్షాకాలంలో వరదలతో పాటు నిత్యం చుట్టు ప్రక్కల దుర్గంధం వ్యాపిస్తుందని అన్నారు . కావున ప్రజలు సహకరించి కాలువలు , రోడ్లపై చెత్త వేయకుండా సహకరించాలని కోరారు. గాంధీ నగర్ లోని గోశాల ను సందర్శించి మున్సిపల్ వాహన సేవలు ఉపయోగించుకొని క%శీ%పోస్ట్ యార్డ్ కు వ్యర్థాలు తరలించాలని నిర్వాహకులకు సూచించారు. కాగా వంద రోజుల ప్రణాళికలో భాగంగా విలీన గ్రామమైన లింగా పూర్ లో ప్రత్యేక పారిశుధ్య పనులతో పాటు రోడ్ల ప్రక్కన పెరిగిన తుమ్మ చెట్లు , పొదలు తొలగించి శుభ్రం చేశారు . ఫైవ్ ఇంక్ లైన్ బస్ స్టాప్ ఆక్రమించిన వారిని ఖాళీ చేయించి ఆవరణ అంతా శుభ్రం చేయించి ప్రయాణికులకు ఉపయోగపడే విధంగా తీర్చిదిద్దారు. ఐ డి ఎస్ ఎం టి షాపింగ్ కాంప్లెక్స్ వెనుక పెద్ద కాలువ శుభ్రం చేశారు. ఈ కార్యక్రమాల్లో సానిటరీ ఇన్స్పెక్టర్లు నాగ భూషణం , కిరణ్ , మెప్మా సి ఓ లు ప్రియ దర్శిని , శమంతకమణి , వార్డు అధికారులు , ఎం ఐ ఎస్ ఆపరేటర్ శ్రీకాంత్ , ఆర్ పి లు , స్వశక్తి మహిళలు , సానిటరీ జవాన్లు , సిబ్బంది పాల్గొన్నారు.

## స్మశాన వాటికల కోసం కృషి చేస్తున్నాం

### రాష్ట్ర మైనారిటీ నాయకులు డా.నయీామ్ ఖురేషి



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా /26 జూలై/ అక్షరం న్యూస్ :**

ఓల్డ్ డిపో నయీామ్ ఖురేషి మైనార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఒక సమావేశంలో మాట్లాడుతూ కొత్తగూడెం మూర్రేడు వాగు వద్ద ఉన్న ఖాబ్రాస్తాన్/ స్మశాన వాటిక కు సిసి రోడ్లకు సంబంధించి రూ. 20 లక్షలు నిధులు ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా చొరవతో మంజూరు అయ్యాయాన్ని అతి త్వరలో సీసీ రోడ్డు పనులు ప్రారంభమవుతాయని ఖురేషి తెలిపారు. అయితే ఈ యొక్క స్మశాన వాటిక గత 50 – 60 సంవత్సరాల నుంచి వాడకంలో ఉందని పెరుగుతున్న జనాభా దృష్టిలో పెట్టుకొని ఇప్పుడు కనునానికి భూమి సరిపోవట్లేదని ఈ విషయమై గౌరవ కొత్తగూడెం శాసనసభ్యులు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని గారి దృష్టికి తీసుకెళ్లగా వారు వెంటనే స్పందించి పాత కొత్తగూడెం లో ఉన్న సుమారు మూడు ఎకరాల భూమిని దాంతోపాటు చుంచుపల్లి మండలంలో ఉన్న సుమారు ఎకరం 10 గుంటల భూమిని అతి త్వరలో ముస్లిం సోదరులకు ఇప్పించడానికి సానుకూలంగా స్పందించారని గత నెల నుండి మండల సర్వేయర్లు తమ ట్రైనింగ్ లో ఉన్న కారణంగా కొంత ఆలస్యం జరిగిందని త్వరలో పాత కొత్తగూడెం లో ఉన్న సుమారు మూడు ఎకరాల భూమి అక్రమణకు గురైందని వారికి తొలగించి ముస్లింల స్మశాన వాటిక కొరకు ఉర్దూ ఘర్ కమిటీ కృషి చేస్తుందని ఒక ప్రకటనల్లో నయీాం ఖురేషి తెలిపారు. ఈ కార్యక్రమంలో అంజుమన్ ప్రెసిడెంట్ అమీర్ ఖాదిరి, బాబు జానీ ఖాన్, ఉర్దూగర్ సెక్రటరీ మొహమ్మద్ షరీఫ్, జావీద్ సాటే, జుబేర్ సాబ్,ఖమర్ భాయ్, ఎండి హమీద్, యకూబ్, ఉర్దూ ఘర్ మేనేజర్ బాబర్, జమాల్,షైక్ షమ్మీద్దీన్,షైక్ హుస్సేన్, ఎండీ ఇక్బాల్ తదితరులు పాల్గొన్నారు

## విశ్వ భారతి విద్యార్థులకు లీగల్ అవేర్నెస్ ప్రోగ్రాం....

### విశ్వ భారతి నూతన కార్యాలయాన్ని ప్రారంభించిన జిల్లా జడ్జి టి శ్రీనివాసరావు






**జ్యోతి నగర్ ఎన్టిపిసి జూలై 26 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

ఎన్ టి పి సి లోని విశ్వభారతి హైస్కూల్లో శనివారం జిల్లా జడ్జి టి శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా లీగల్ అవేర్నెస్ కార్యక్రమం నిర్వహించారు.విశ్వభారతి లో చదువుతున్నటువంటి ఎనిమిదవ తొమ్మిదవ పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు ప్రస్తుతం జరుగుతున్నటువంటి సైబర్ క్రైమ్ మీద మరియు నేరాల మీద ఒక అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల్ లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ మరియు అదనపు జిల్లా జడ్జి గోదావరిఖని అయినటువంటి డాక్టర్ టి శ్రీనివాసరావు పాల్గొన్నారు . ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ న్యాయవ్యవస్థ గురించి నేరాల గురించి లా అండ్ ఆర్డర్ గురించి స్పష్టంగా వివరించారు. అనంతరం విశ్వభారతి నూతన కార్యాలయం ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు తౌటమ్ సతీష్ ,మొహమద్ ఉమర్ ,కుమార్ ,వరలక్ష్మి, గ్లోరీ మేడం మరియు ఎన్ టి పి సి సబ్ ఇన్స్పెక్టర్ లచ్చన్న గారు హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాల చైర్మన్ శ్రీ బందారపు యాదగిరి గౌడ్ మాట్లాడుతూ జిల్లా జడ్జి పాఠశాలకు వచ్చి పిల్లలకు అవేర్నెస్ కల్పించడం అనేది మా పాఠశాల యొక్క అదృష్టం అని ఆనందం వ్యక్తం చేశారు. విద్యార్థులు పెద్ద లక్ష్యాలు కలిగి ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్మాస్టర్ తిరుపతి గౌడ్ ప్రిన్సిపాల్ ప్రవీణ్ కుమార్ గౌడ్ పాల్గొన్నారు.

## లయూరప్ ఖండంలోని అత్యంత ఎత్తైన శిఖరాన్ని అధిరోహించనున్న తండ్రి కొడుకులు

### .....జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

### సే నో టు డ్రగ్స్ పోస్టర్ ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్

**పెద్దపల్లి, ప్రతినిధి జూలై 26 అక్షరం న్యూస్**




యూరప్ ఖండంలోని అత్యంత ఎత్తైన శిఖరం మౌంట్ ఎల్బ్రోస్ 5642 మీ (18,150 అడుగుల) పర్వతాన్ని పెద్దపల్లి జిల్లాకు చెందిన తండ్రి కొడుకులు అధిరోహించనున్నట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష %బాౌ చీూ ఆా ణ=ఖ+ూ% పోస్టర్ ను ఆవిష్కరించారు ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి 9వ తరగతి చదువుతున్న వివేకానంద రెడ్డి, అతని తండ్రి మహిపాల్ రెడ్డి జూలై 28 న యూరప్ ఖండంలోని అత్యంత ఎత్తైన శిఖరం మౌంట్ ఎల్బ్రోస్ పర్వతారోహణకై బయల్దేరుతారని, దాదాపు 10 రోజుల పాటు జరిగే ఈ ప్రయాణంలో పర్వతాన్ని అధిరోహించి పర్వతంపై లిసే నో టు డ్రగ్స్,లి అనే పెద్దపెల్లి డిస్ట్రిక్ట్ అడ్మినిస్ట్రేషన్, తెలంగాణ రాష్ట్ర లోగో కలిగిన త్రివర్ణ పతాకం కలిగిన బ్యానర్ ని ప్రదర్శిస్తారని తెలిపారు. విద్యార్థి వివాకానంద రెడ్డి తన తండ్రి లెంకల మహిపాల్ రెడ్డి ఇంటర్నేషనల్ మౌంట్ నియర్ గిన్నిస్ వరల్డ్ రికార్డ్ హోల్డర్, మాజీ సైనికుడు అయినటువంటి వాళ్ల నాన్నగారి దగ్గరే శిక్షణ తీసుకోవడం జరిగింది, తన తండ్రి ఆధ్వర్యంలోనే పర్వతాన్ని విజయవంతంగా అధిరోహించి పెద్దపెల్లి జిల్లాకు, తెలంగాణ రాష్ట్రానికి గొప్ప పేరు ప్రఖ్యాతలు తీసుకొస్తానని ఈ సందర్భంగా వివేకానంద రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# లక్షకు చేరువైన తులం బంగారం..
# సరికొత్త గరిష్ఠాలకు పసిడి, వెండి ధరలు..!



%+శీశ్రీస ాతీఅఎవ% ఎ పుత్తడి ధర బెంబేతెత్తిస్తున్నది. రోజు రోజుకు పసిడి ధర సరికొత్త గరిష్ఠాలను తాకుతున్నది. ఈ క్రమంలోనే బుధవారం మరోసారి ఆల్‌టైమ్ గరిష్ఠానికి చేరి.. తులానికి రూ.లక్షకు చేరువైంది. అమెరికా-చైనా వాణిజ్య యుద్ధం రోజు రోజుకు ముదురుతున్నది. ప్రపంచవ్యాప్తంగా బంగారానికి డిమాండ్ పెరుగుతున్నది. ఈ క్రమంలో ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. బుధవారం దేశ రాజధాని ఢిల్లీలో 99.9 ప్యూరిటీ బంగారం ధర ఒకే రూ.1,650 పెరిగి తులానికి రూ.98,100 చేరింది. పుత్తడి ధర రూ.96,450 వద్ద ఉండేదని ఆల్ ఇండియా సరాఫా అసోసియేషన్ తెలిపింది. మరో వైపు 99.5 ప్యూరిటీ గోల్డ్ ధర సైతం రూ.1,650 పెరిగి తులానికి రూ.97,650కి పెరిగి గరిష్ఠానికి చేరుకుంది. అదే సమయంలో వెండి ధర సైతం రూ.1,900 పెరగడంతో కిలో రూ.99,400కి పెరిగింది. ప్రపంచ మార్కెట్‌లో స్పాట్ గోల్డ్ ఔన్స్‌కు రికార్డు స్థాయిలో 3,318 డాలర్లు చేరింది. ఆ తర్వాత స్వల్పంగా తగ్గి 3,299.99 డాలర్లకు పతనమైంది. %అమెరికా, చైనా మధ్య సుంకాల యుద్ధం నడుస్తున్నది. ఈ క్రమంలో బంగారం ధర పెరుగుతోందని కొటక్ సెక్యూరిటీస్లోని ఏవీపీ కమోడిటీ రీసెర్చ్ కైనత్ చైన్వాలా తెలిపాడు. బుధవారం అమెరికా చైనా నుంచి దిగుమతి చేసుకునే వస్తువులపై సుంకాలను 254 శాతానికి పెంచింది. ఈ క్రమంలో మార్కెట్‌పై మరింత ఒత్తిడి పడింది. అబాన్స్ ఫైనాన్షియల్ సర్వీసెస్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ చింతన్ మెహతా మాట్లాడుతూ.. అమెరికా డాలర్ ఇండెక్స్ 100 మార్కు కంటే దిగువకు పడిపోవడంతో, మూడేళ్ల కనిష్ఠానికి చేరుకోవడంతో బంగారం ధరలు రికార్డు స్థాయిలో గరిష్ఠాలను తాకుతున్నాయన్నారు. వడ్డీ రేట్లు తగ్గింపు అంచనాలు పెరగడం, యూఎస్ ఫెడరల్ రిజర్వ్ చైర్మన్ జెరోమ్ పావెల్ ప్రసంగాన్ని పెట్టుబడిదారులు నిశితంగా గమనిస్తున్నారని.. ఈ క్రమంలో బంగారం ధర పెరుగుతోందని పేర్కొన్నారు. మరో వైపు ఆసియా మార్కెట్‌లో స్పాట్ సిల్వర్ దాదాపు 2శాతం పెరిగి 32.86 డాలర్లకు చేరుకుంది.

# బిజినెస్

## రోజు గరిష్ఠాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్ సూచీలు



ఈక్విటీ బెంచ్‌మార్క్‌లు ఇవాళ్టి సెషన్‌ను రోజు గరిష్ఠ స్థాయిలో ముగించాయి. బ్యాంకింగ్, ఫైనాన్స్ షేర్లలో బలమైన కొనుగోళ్ల కారణంగా వరుసగా మూడవ రోజు లాభాలను నమోదు చేశాయి. దలాల్ స్ట్రీట్‌లో బ్యాంకులు ముందంజలో ఉన్నాయి. ఇవాళ (బుధవారం) భారత స్టాక్ మార్కెట్ సూచీలు లాభాలతో ముగిశాయి. ఈ ఉదయం గ్యాప్ డౌన్ తో స్టార్ట్ అయిన మార్కెట్లు.. నిమిషాల వ్యవధిలోనే కోలుకొని బుల్ ర్యాలీ తీశాయి. మార్కెట్లు ముగిసే సమయానికి సెన్సెక్స్ 309.40 పాయింట్లు (0.40 శాతం) లాభంతో.. 77,044.29 వద్ద, నిఫ్టీ 108.65 పాయింట్ల(0.47శాతం) లాభంతో.. 23,437.20 పాయింట్ల వద్ద నిలిచాయి. నిఫ్టీ ఇవాళ రెండు వారాల గరిష్ఠ స్థాయిని తాకడం మరో విశేషం. నిఫ్టీ బ్యాంక్ ఇండెక్స్ 738.25 పాయింట్లు(1.41 శాతం) పెరిగి 53,117.75 వద్ద, నిఫ్టీ మిడ్‌క్యాప్ 100 371 పాయింట్లు పెరిగి 52,345 వద్ద స్థిరపడటంతో మార్కెట్ సెంటిమెంట్ ఉత్సాహంగా ఉంది. ఈక్విటీ బెంచ్‌మార్క్‌లు ఇవాళ్టి సెషన్‌ను రోజు గరిష్ఠ స్థాయిలో ముగించడం మరో ఆసక్తికర అంశం. బ్యాంకింగ్, ఫైనాన్షియల్ రంగం షేర్లలో బలమైన కొనుగోళ్ల కారణంగా వరుసగా మూడవ రోజు లాభాలను నమోదు చేశాయి. దలాల్ స్ట్రీట్‌లో బ్యాంకులు ముందంజలో ఉన్నాయి. యాక్సిస్ బ్యాంక్, ఇండస్‌ఇండ్ బ్యాంక్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ నిఫ్టీ లాభాల్లో కీలక పాత్ర పోషించాయి. ప్రభుత్వ రంగ బ్యాంకులు ఇండియన్ బ్యాంక్, యూనియన్ బ్యాంక్ 4-5% ర్యాలీ తీసి మిడ్‌క్యాప్ సూచీలను ముందుకు తీసుకెళ్లాయి. నిన్న భారత స్టాక్ మార్కెట్లు భారీ స్థాయిలో పెరిగిన సంగతి తెలిసిందే. అదే ఊపును మార్కెట్లు ఇవాళ వరుసగా మూడో రోజు కొనసాగించడం విశేషం. నిన్న మంగళవారం సెన్సెక్స్ 1,671.65 పాయింట్లు లేదా 2.22 శాతం లాభంతో.. నిఫ్టీ 513.45 పాయింట్లు లేదా 2.25 శాతం లాభంతో ముగిసిన సంగతి తెలిసిందే.

# ఆరోగ్యం- మహాభాగ్యం

## ఎండు రొయ్యలు తింటున్నారా.. ఈ విషయాలు తప్పక తెలుసుకోండి..




చాలా మందికి ఎండు రొయ్యలు అంటే ఇష్టం ఉండదు. ఎందుకంటే అవి చాలా ఘాటుగా వాసన వస్తాయి. అయితే, ఎండు రొయ్యలు ఆహారంగా తీసుకుంటే ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం..

ఎండు రొయ్యలు తినడం ఆరోగ్యానికి చాలా మంచిది. వీటిలో ప్రోటీన్లు, విటమిన్లు, జింక్, అయోడిన్, పొటాషియం, మెగ్నీషియం, ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్ వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. అయితే, చాలా మందికి ఎండు రొయ్యలు అంటే ఇష్టం ఉండదు. ఎందుకంటే అవి చాలా ఘాటు వాసన వస్తాయి. కానీ, ఎండు రొయ్యలు ఆహారంగా తీసుకుంటే బోలెడు ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం..

బోలెడు ఆరోగ్య ప్రయోజనాలు.. ఎండు రొయ్యలు తినడం వల్ల బోలెడు ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. అందులోని ఒమేగా త్రీ ఫ్యాటీ యాసిడ్స్ గుండె ఆరోగ్యానికి మేలు చేస్తుంది. అంతేకాకుండా, సెలీనియం క్యాన్సర్ తో మరణించే ప్రమాదాన్ని తగ్గిస్తుంది. ఎండు రొయ్యల్లోని విటమిన్ బి 12, మెగ్నీషియం మన శరీరానికి కావలసిన శక్తిని ఇస్తుంది. ఎండు రొయ్యలు జుట్టును దృఢంగా ఉంచడంలో కూడా సహాయపడతాయి. వారానికోసారి కానీ 15 రోజులకోసారి కానీ ఎండు రొయ్యలు తింటే ఎంతో మంచిదని నిపుణులు చెబుతున్నారు. ఎండు రొయ్యలను తరచూ తినడం వల్ల గుండెకు, చర్మ ఆరోగ్యానికి ఎంతో మంచిది. ఎండు రొయ్యలను తింటే చర్మ సమస్యలు దూరం అవుతాయి. వీటి లోని విటమిన్స్ చర్మం మెరిసేలా చేస్తుంది. మొత్తంగా ఎండు రొయ్యలను తినడం వల్ల బోలెడు ఆరోగ్య ప్రయోజనాలు ఉంటాయి. కాబట్టి, ఎండు రొయ్యల వాసన చూసి ఛీ..ఛీ అనకుండా నిరభ్యంతరంగా వీటితో కూర తాయారు చేసి కుమ్మేయండి.


## ముఖానికి ఈ సబ్బు రాసుకునేటప్పుడు జాగ్రత్త..

### ఇన్ఫెక్షన్ వచ్చే ప్రమాదం



ముఖానికి ఇలాంటి సబ్బు వాడితే చర్మ సంబంధిత సమస్యలు వస్తాయని నిపుణులు చెబుతున్నారు. అయితే, ఎలాంటి సబ్బు వాడటం చర్మ ఆరోగ్యానికి మంచిది కాదో ఇప్పుడు తెలుసుకుందాం. బ్బు నాణ్యత కాలక్రమేణా క్షీణిస్తుంది. గడువు ముగిసిన సబ్బును వాడటం వల్ల చర్మ సమస్యలు వస్తాయి. బ్యాక్టీరియా, ఫంగస్ పెరుగుదల కారణంగా ఇన్ఫెక్షన్ వచ్చే ప్రమాదం ఉంది. కాబట్టి, సబ్బును సరిగ్గా నిల్వ చేయడం, కొత్త సబ్బును మాత్రమే ఉపయోగించడం వల్ల చర్మ ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు. మనం గడువు ముగిసిన సబ్బును ఉపయోగిస్తే ఏమి జరుగుతుందో ఇప్పుడు తెలుసుకుందాం..సబ్బు బార్ పై ఫంగస్ కనిపిస్తే వెంటనే దాన్ని వాడటం మానేయాలని నిపుణులు అంటున్నారు. ఆహార ఉత్పత్తులతో పాటు మీరు మీ శరీరంపై ఉపయోగించే సబ్బులు వంటి ఉత్పత్తుల లేబుల్‌లను చదవడం కూడా ముఖ్యం. గడువు తేదీ ముగిసిన సబ్బు వాడటం ఆరోగ్యానికి హానికరం. సబ్బు కాలక్రమేణా చెడిపోదు, కానీ దాని ప్రభావం తగ్గుతుందని నిపుణులు అంటున్నారు. సబ్బులోని యాంటీ బాక్టీరియల్ లక్షణాలు కొత్త సబ్బు కంటే తక్కువగా ఉండవచ్చు. ఎందుకంటే కాలక్రమేణా రసాయన మార్పులు సంభవిస్తాయి, ఇది సబ్బు ప్రభావాన్ని తగ్గిస్తుంది.చర్మ సమస్యలు.. గడువు ముగిసిన సబ్బును వాడటం వల్ల చర్మ సమస్యలు వస్తాయి. సబ్బులో ఉండే యాంటీ బాక్టీరియల్ లక్షణాలు పోతాయి. స్థాయి మారుతుంది. ఈ మార్పుల వల్ల చర్మం చికాకు, పొడిబారడం, అలెర్జీలు సంభవించవచ్చు. సున్నితమైన చర్మం ఉన్నవారికి ఇది చాలా ఇబ్బందికరమైన విషయం. కొంత సమయం తర్వాత గడువు ముగిసిన సబ్బులో బాక్టీరియా లేదా ఫంగస్ పెరగవచ్చు. దీనివల్ల చర్మ ఇన్ఫెక్షన్ వచ్చే ప్రమాదం ఉంది. గడువు ముగిసిన సబ్బు ఉత్పత్తులను వీలైనంత త్వరగా వాడకుండా ఉండాలని నిపుణులు అంటున్నారు. అదే సమయంలో, సబ్బును సరిగ్గా నిల్వ చేస్తే, దాని గడువు తేదీ తర్వాత కూడా దాని ప్రభావం కొనసాగుతుంది. అయితే, కాలక్రమేణా, సబ్బు వాసన మసకబారుతుంది, రంగు మారుతుంది. తక్కువ తేమ ఉన్న ప్రదేశంలో సబ్బును నిల్వ చేయడం వల్ల దాని జీవితకాలం పెరుగుతుంది. సబ్బు గడువు తేదీ దాటిపోయిందో లేదో మీరు దాని గడువు తేదీని చూడటం ద్వారా తెలుసుకోవచ్చు,

## ఖాళీ కడుపుతో వాల్‌నట్స్ తింటే 4 అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలు



ప్రతి ఉదయం ఖాళీ కడుపుతో 4-5 వాల్‌నట్‌లు తింటే ఆరోగ్యానికి ఎంతో మంచిదని మీకు తెలుసా? ఈ వాల్‌నట్‌లు ఒమేగా-3 కొవ్వు ఆమ్లాలు, శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లు, ఫైబర్, అవసరమైన విటమిన్లు, ఖనిజాలతో నిండి ఉంటాయి. ఇవి మెదడు పనితీరును పెంచడం తోపాటు, గుండె ఆరోగ్యాన్ని కూడా మెరుగుపరుస్తుంది. అంతేకాకుండా, మీరు ప్రతి ఉదయం ఖాళీ కడుపుతో వీటిని తిన్నప్పుడు, మీ శరీరం సహజంగానే అన్ని పోషకాలను మరింత సమర్థవంతంగా, సులభంగా గ్రహిస్తుంది. ఇది మీ శరీరానికి సహజ శక్తిని పెంచడానికి సహాయపడుతుంది. మీ జీవక్రియను మెరుగుపరుస్తుంది. ప్రతి ఉదయం వాల్‌నట్స్ తినడం వల్ల కలిగే కొన్ని అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం..మెరుగైన చర్మం.. ప్రతిరోజూ ఉదయం వాల్‌నట్‌లను తింటే మొటిమలు, గాయాలు నయం అవుతాయి. చర్మ క్యాన్సర్‌ను నివారించడంలో కూడా ఇవి సహాయపడుతాయి. మీ చర్మ ఆరోగ్యం మెరుగుపడుతుంది.ఆరోగ్యకరమైన మెదడు..క్రమం తప్పకుండా వాల్‌నట్స్ తినడం వల్ల కలిగే మరో ప్రయోజనం ఏమిటంటే అవి వాపును తగ్గించడంలో సహాయపడతాయి. మీ ఆలోచన, జ్ఞాపకశక్తిని మెరుగుపరుస్తాయి. వాల్‌నట్స్ మెదడును ఆక్సీకరణ ఒత్తిడి నుండి రక్షిస్తాయి, మొత్తం మెదడు ఆరోగ్యానికి మద్దతు ఇస్తాయి.ఆరోగ్యకరమైన గుండె.. వాల్‌నట్‌లో ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్ అధిక మొత్తంలో ఉంటుంది. ఈ మంచి కొవ్వు గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది. అదనంగా, వాల్‌నట్ కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడంలో సహాయపడుతుంది. మీ ధమనులను సరిగ్గా పనిచేసేలా చేస్తుంది.ఊబకాయాన్ని నివారిస్తుందివాల్‌నట్స్ తీసుకోవడం వల్ల ఊబకాయాన్ని నివారించవచ్చు.

## తల్లాడ ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శిగా దేవబత్తిని సీతారాములు ఎన్నిక..



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్/తల్లాడ జూలై 26 (అక్షరంన్యూస్)
తల్లాడ ప్రెస్ క్లబ్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా ఎండి బహదూర్ (వార్త), ప్రధాన కార్యదర్శిగా దేవబత్తిని సీతారాములు (అక్షరం ), ఎన్నుకున్నారు. వీరితోపాటు గౌరవాధ్యక్షులుగా టీకే ప్రసన్నన్ (ప్రజా పక్షం), గౌరవ సలహాదారుడిగా దాసరి శ్రీనివాసరావు (ఆంధ్రప్రభ )కోశాధికారిగా గొడ్ల బాబురావు (ప్రజా జ్యోతి), ఉపాధ్యక్షులుగా ఇనపనూరి కుటుంబరావు (జ్యోతి), గొల్లమందల ప్రేమ్ కుమార్ (మనమే సాక్ష్యం), సంయుక్త కార్యదర్శులుగా ఇసనపల్లి శ్రీనివాస్ (ఎస్ న్యూస్), కాంపాటి రవి (అన్వేషణ), ప్రచార కార్యదర్శిగా నారపోగు ప్రసాదు (జర్నలిస్టు వార్త), సభ్యులుగా కొప్పాల నిర్మల్ రాజు, ( ఆంధ్రప్రభ) కొత్తపల్లి విజయ్, (సికే న్యూస్)బోనాసి శ్రీనివాసరావు (నవ జ్యోతి) లను ఎన్నుకొన్నారు. ఈ సందర్భంగా సీతారాములు మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ప్రభుత్వం జర్నలిస్టులకు ఇందిరమ్మ ఇళ్లు, ఇళ్ల స్థలాలు, అక్రిడేషన్ కార్డులు సకాలంలో అందించాలని కోరారు. తల్లాడ ప్రెస్ క్లబ్ నూతన కమిటీని రాష్ట్ర నాయకులు రామ్ నారాయణ, జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఏనుగు వెంకటేశ్వరావు ప్రత్యేకంగా అభినందించారు. టీయూడబ్ల్యూజే (ఐజేయు)జిల్లా కమిటీ సభ్యుడు ఇటుకల చలపతి గౌడ్ (సూర్య), ఈ కార్యక్రమంలో వేము విజయ్ (అక్షర విజేత), రేగళ్ల శ్రీనివాసరావు(ఆంధ్రప్రభ రూరల్), గొడ్ల నరసింహారావు, (ప్రజా దర్బార్) సురేందర్ రెడ్డి (మన తెలంగాణ) తదితర జర్నలిస్టులు పాల్గొన్నారు.

## ఆదివాసి సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ని కలసి మెమోరండం ఇవ్వడమైనది



భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం /జులై 26 /అక్షరం న్యూస్ : ఆదివాసి సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో శ్రీ డాక్టర్ తెల్లం వెంకట రావు ఎమ్మెల్యే భద్రాచలం నియోజకవర్గ ని కలసి మెమోరండం ఇవ్వడమైనది అనంతరం శ్రీ పూనెం శ్రీనివాస్ రాష్ట్ర అధ్యక్షులు ఆదివాసి సంక్షేమ పరిషత్ మాట్లాడుతూ ఈనెల 28న జరగనున్న ట్రైబల్ అడ్వైజర్ కమిటీ ఎజెండలో నమోదు చేసి ఈ క్రింది అంశాలపై తీర్మానం చేయాలని కోరడమైనది.ఏజెన్సీ ప్రాంతంలోని ఆదివాసి నిరుద్యోగులు ఎదుర్కొంటున్న ఉద్యోగ సమస్యలు పరిష్కారానికి 31శాఖలను కలుపుకొని జీవో ఎంఎస్ నెంబర్ 3ను చట్టం చేసే విధంగా తీర్మానం చేయుట. వివరించారు. ఏజెన్సీ పరిధిలోని అన్ని శాఖల ప్రమోషన్ లో జి వో యమ్ ఎస్ నంబర్ 2 ద్వారా అడ్వాకసి అనే విధానం తెచ్చి రూల్ ఆఫ్ రిజర్వేషన్ కూడా వర్తించకుండా మనం పూర్తిగా అన్యాయం అవుతున్నము కావున ఈ విధానం ఏజెన్సీ నందు చెల్లనేరాదు కావున ఈ %+ూ% ను రద్దు చేయాలి.ఆయన అన్నారు
ఏజెన్సీ ప్రాంత పరిపాలన సౌలభ్యం కోసం షెడ్యూల్ ప్రాంతం మండలాలను కలిపి ప్రత్యేక జిల్లా చేసే విధంగా తీర్మానం చేసే దిశగా అడుగులు వెయ్యాలి అన్నారు పైన తెలుపబడిన సమస్యలను ట్రైబల్ అడ్వైజర్ కమిటీ ఏజెండాలో నమోదు చేసి వాటిపై తీర్మానం చేయాలని కోరడమైనది. స్థానిక ఎమ్మెల్యే స్పందించారు నా నియోజకవర్గంలో ట్రైబల్ చట్టాల పై ట్రైబల్ కు జరుగుతున్న అన్యాయం అంశాల పై అసెంబ్లీలో వాదిస్తా అని హామీ ఇచ్చారు. ఈయొక్క కార్యక్రమంలో సోంది మల్లుదొర జిల్లా జాయింట్ సెక్రటరీ భద్రాద్రి కొత్తగూడెం, తాటి సుధాకర్ జిల్లా అధ్యక్షులు మహబూబాబాద్,మంకిడి సురేష్ జిల్లా ఉపాధ్యక్షులు మహబూబాబాద్ జిల్లా, సనప గోవర్ధన్ జిల్లా కార్యదర్శి లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ఊకె చైతన్య డివిజన్ అధ్యక్షులు కొత్తగూడెం ,చింత ఉపేందర్ మండల అధ్యక్షులు ఇల్లందు, ఈసాల రామచంద్ర మండల ఉపాధ్యక్షులు ఇల్లందు, రాకేష్, బచ్చల భాస్కర్ మరియు కిన్నెర వినోద్ అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన గోదావరి బ్రిడ్జిపై డ్రైనేజ్ వ్యవస్థ సరిగా లేదు...

**అధికారుల స్పందనకై ఎదురుచూపులు.**



భద్రాద్రి కొత్తగూడెం / భద్రాచలం / జూలై 26 /అక్షరం న్యూస్ : గోదావరి నదిపై ఉన్న బ్రిడ్జిపై డ్రైనేజ్ వ్యవస్థ సరిగా లేకపోవడం వల్ల వర్షపు నీరు నిలిచిపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నీరు నిలిచిపోవడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉండటంతో పాటు, బ్రిడ్జి జీవితకాలం కూడా తగ్గుతుందని ఆందోళన వ్యక్తమవుతోంది. ఈ సమస్యను గుర్తించిన చేతన మీసేవ నిర్వాహకులు భూక్యా రంజిత్ నాయక్, ప్రభుత్వ ఉపాధ్యాయులు బానోత్ బాసు లు స్వయంగా డ్రైనేజ్‌ను శుభ్రపరిచి, నీటి నిల్వ సమస్యను తాత్కాలికంగా నివారించారు.ప్రమాదాలు జరగక ముందే సంబంధిత అధికారులు ఈ సమస్యపై దృష్టి సారించి, బ్రిడ్జి నిర్వహణకు శాశ్వత చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. యుద్ధప్రాతిపదికన డ్రైనేజ్ వ్యవస్థను మెరుగుపరచడం ద్వారా ప్రయాణీకుల భద్రతను, బ్రిడ్జి మన్నికను కాపాడా లని చేతన మీసేవ నిర్వాహకులు భూక్యా రంజిత్ నాయక్, ప్రభుత్వ ఉపాధ్యాయుడు బానోత్ బాసు లు సంబంధిత అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు.

# పదేళ్లుగా ఒక్క రేషన్ కార్డు ఇవ్వని గత ప్రభుత్వం





- అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు
- 102 లక్షలతో, బీ టి ,సిసి రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన
- రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

కరీంనగర్/చిగురుమామిడి జులై 26(అక్షరం న్యూస్)
గత పదేళ్లుగా ఒక్క రేషన్ కార్డు గత టిఆర్ఎస్ ప్రభుత్వం ఇవ్వలేదని, కొత్తగా పుట్టిన వారు పెళ్లి అయి వచ్చిన వారికి కూడా రేషన్ కార్డ్ ఇవ్వలేదని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.చిగురుమామిడి మండలంలో, రేకొండ ,చిగురుమామిడి ,కొండాపూర్ ,ఓగాళాపూర్ , ఉల్లంపేల్లి,సీతారాం పూర్,లంబాడి పల్లె,గాగిరెడ్డి పల్లిలో మంత్రి పొన్నం ప్రభాకర్ పర్యటించారు. 40 లక్షల రూపాయలతో, ఓపెన్ జిమ్లా నిర్మాణానికి శంకుస్థాపన చేసి, మొక్కలు నాటిన మంత్రి.మండల కేంద్రంలో ఇందిరమ్మ మోడల్ హౌస్ ను ప్రారంభించి, లబ్ధిదారులకు మహాలక్ష్మి గార్డెన్ లో కొత్త రేషన్ కార్డులు, కల్యాణ లక్ష్మి చెక్కులు, సి ఎం ఆర్ ఎఫ్ చెక్కులు, మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు చెక్కులు,స్టీల్ బ్యాంక్ సామాగ్రి, కాటమయ్య రక్షక కవచాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని, కొత్తగా పుట్టిన వారు, పెళ్లయిన వారికి కూడా ఇవ్వలేదన్నారు. ప్రజా పాలన ప్రభుత్వంలో రాజకీయాలకతీతంగా రేషన్ కార్డులు అప్లై చేసుకున్న అర్హులందరికీ రేషన్ కార్డులు ఇస్తున్నామన్నారు.మండలంలో 17 27 కొత్త రేషన్ కార్డులు ఇస్తున్నామని వారు ,కొత్తగా 39



88 మంది రేషన్ కార్డులో పేర్లు నమోదు చేసుకున్నారని తెలిపారు. హుస్నాబాద్ నియోజకవర్గంలో మొత్తం 1224 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసుకుంటే అందులో 400 ఇండ్లు మాత్రమే కట్టారన్నారు. ఇందిరమ్మ ఇల్లు కట్టుకునే వారికి ఇబ్బంది ఉంటే మహిళా సంఘాల నుండి లక్ష రూపాయల వరకు రుణం ఇస్తున్నారని తెలియజేశారు. మండలంలో ఇప్పటికీ 20 యూనిట్ల స్టీల్ బ్యాంక్ పంపిణీ చేస్తున్నామని, త్వరలో మరో 17 యూనిట్లు పంపిణీ చేస్తామన్నారు. పర్యావరణాన్ని కాపాడుకోవడానికి మన ఆరోగ్యాలను కాపాడుకోవడానికి స్టీల్ సామాగ్రి వాడాలన్నారు. భవిష్యత్తులో ప్లాస్టిక్ వాడకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇల్లు కట్టే ప్రతి ఇంట్లో కరివేపాకు, నిమ్మ, జామ, మునగ చెట్లు నాటి పెంచాలన్నారు. అందరూ ఊహించిన దానికన్నా ఎక్కువ ప్రభుత్వ కార్యక్రమాలు జరుగుతున్నాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ, లక్ష్మి కిరణ్, హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి, మాజీ జెడ్పిటిసి రవీందర్, తహసిల్దార్ రమేష్, ఎంపీడీవో మధుసూదన్, ఎంఈవో పావని, ఏపీఎం మట్టెల సంపత్, సీసీలు వెంకటేశ్వర్లు, గంప సంపత్, సత్యనారాయణ, వెంకట మల్లు,కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, మాజీ ప్రజా ప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వాగు నీటి ప్రవాహంలో చిక్కుకున్న కూలీలు తాడు సహాయంతో కాపాడిన యువకులు



ఓదెల/ పెద్దపల్లి జూలై 26(అక్షరం న్యూస్)
కాల్వ శ్రీరాంపూర్ మండలం జొన్నల మల్యాల సమీపంలోని నక్కల వాగులో వ్యవసాయ కూలీలు చిక్కుకున్నారు. మల్యాల నుండి పోచంపల్లి వెళ్లే దారిలో నక్కల వాగు అవతలి ఒడ్డు వైపు ఉన్న రైతుల పొలాల్లో ఉదయం వరి నాట్ల కోసం పెద్దపల్లి మండలం గౌరెడ్డి పేట గ్రామం నుండి 15 మంది కూలీలు రావడం జరిగింది.
ఉదయం వర్షం అంతంతమాత్రంగా ఉండడంతో అవతలి వైపుకు దాటిన కూలీలందరూ పని ముగించుకుని తిరిగి వచ్చే క్రమంలో మధ్యాహ్నం కురిసిన కొండపోత వర్షానికి నక్కల వాగు నీటి ప్రవాహం ఎక్కువ అవడంతో వ్యవసాయ కూలీలు వాగు నీటిలో నుండి దాటేందుకు ప్రయత్నించగా మద్దెలకు రాగానే పరిస్థితి విషమించడంతో అరుపులు కేకలు పెట్టడంతో అక్కడే ఉన్న కొంతమంది యువకులు తాడు తీసుకొని వచ్చి దాన్ని సహాయంతో అందులో చిక్కుబడిపోయారు. వెంటనే విషయం తెలుసుకున్న మల్యాల గ్రామానికి చెందిన కొందరు యువకులు తాళ్ల సహాయంతో కూలీల అందరిని క్షేమంగా బయటికి తీసుకొచ్చారు. వాగు దాటే క్రమంలో ఇద్దరు మహిళలు ప్రాణాపాయ స్థితి నుండి బయటపడ్డారు. కూలీ కోసం వస్తే ప్రాణాల మీదికి వచ్చిందంటూ ఒడ్డుకు చేరుకున్న మహిళలు ఊపిరి పీల్చుకుని ఆవేదనతో చెప్పారు. మల్యాల గ్రామానికి చెందిన
వేల్పుల సంపత్, రాపర్తి వేణు, రాపర్తి మల్లయ్య, శీలం సుధాకర్ రెడ్డి, శీలం ప్రభాకర్ రెడ్డి లెక్కల వేణుగోపాల్ రెడ్డి, వేల్పుల కల్పన, మూడెత్తుల సదయ్య, ఆకుల ప్రమీల, ఇందుర్తి సదయ్య, బొడ్డు రాజయ్య, గడ్డం రమేష్, పడాల కుమారస్వామి, మూడెత్తుల శంకరయ్య, ఇందుర్తి నాగరాజులు ధైర్యంగా వాగులోకి దిగి తాల సహాయంతో వారందరినీ కాపాడారు. ఎన్నికల సమయంలో స్థానిక ఎమ్మెల్యే విజయ రమణారావు ఇచ్చిన వాగ్దానం ప్రకారం వెంటనే నక్కల వాగుపై బ్రిడ్జిని నిర్మించి తమ కష్టాలను తీర్చాలని మల్యాల గ్రామస్తులు కోరుతున్నారు. గత రెండు సంవత్సరాలుగా ఎన్నిసార్లు విన్నవించినా కూడా ఎవరూ పట్టించుకోవడంలేదని.. నిత్యం వాగు దాటి వ్యవసాయ పనులు చూసుకోవడానికి అవతలి వైపుకు వెళ్లక తప్పని పరిస్థితులు ఉన్నాయని, ఏ క్షణంలో ఏమవుతుందో తెలియక ప్రాణాలు పోగొట్టుకునే పరిస్థితి వచ్చిందన్నారు. గతంలో ఈ వాగులో మల్యాల గ్రామానికి చెందిన మామిడి కొమురయ్య ఎడ్ల బండితో సహా కొట్టుకుపోవడం జరిగిందని ఈ ప్రమాదంలో ఎడ్లు చనిపోవడం కూడా జరిగింది. అలాగే మీర్జంపేట గ్రామానికి సెక్రటరీగా పనిచేసిన ఒక ప్రభుత్వ ఉద్యోగి కూడా తన వాహనంతో సహా ఇదే వాగులో కొట్టుకొని పోయి చనిపోయాడు. ఇలా ఇంకెన్ని మరణాలు సంభవిస్తే మా బతుకులు బాగుపడుతాయి అంటూ గ్రామస్తులు ఆవేదనతో చెబుతున్నారు.



# తక్షణమే అహోబిలం మఠం వెనుక ఉన్న చెరువు నీటిని బయటకు తోడించాలి..

- అధికారులు స్పందించకుంటే ప్రత్యక్ష కార్యాచరణకు దిగుతాం
- సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్...



భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం /జులై 26 /అక్షరం న్యూస్ : స్థానిక సమస్యలపై అధికారులు స్పందించకపోతే సిపిఎం పార్టీగా ప్రజల భాగస్వామ్యంతో ప్రత్యక్ష కార్యాచరణకు దిగుతామని, తక్షణమే అహోబిలం మఠం వెనుక ఉన్న చెరువు నీటిని బయటకు తోడించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్ డిమాండ్ చేశారు.స్థానిక సమస్యలపై సిపిఎం పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ముదిరాజ్ బజార్, అంబా సత్రం ఏరియాలలో క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యలను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా ఏజే రమేష్ మాట్లాడుతూ గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు అహోబిలం మఠం వెనుక కరకట్టకు ఆనుకొని ఉన్న చెరువు పూర్తిగా నిండిపోయి దాని బ్యాక్ వాటర్ తో చుట్టూ ఉన్న సుమారు 150 కుటుంబాలు ముంపు గురయ్యే ప్రమాదం ఏర్పడిందని అన్నారు. చెరువు నీరు బయటకు వెళ్లే డ్రైను పూడిక తీయకపోవడంతో ఈ ప్రమాదం ఏర్పడిందని తక్షణమే డ్రైను పూడిక తీయించాలని చుట్టూ ఉన్న చెట్లు, పిచ్చి మొక్కలు తొలగించాలని అన్నారు. గతంలో ఇదే ప్రాంతంలో చెరువు నీరు బయటకు పోకుండా ఇండ్లు ముంపు గురయ్యే పరిస్థితిలో ఆనాటి ఎమ్మెల్యే అమరజీవి కామ్రేడ్స్ సున్నం రాజయ్య గారు నాటి సబ్ కలెక్టర్ భవేష్ మిశ్రా ఇతర అధికారులతో మాట్లాడి మణుగూరు సింగరేణి నుండి మోటార్లు తెప్పించి చెరువు నీటిని మొత్తం బయటకు తోడించారని,ఆ ప్రాంతం ముంపు గురికాకుండా కాపాడారని గుర్తు చేశారు. నేడు ఉన్న పరిస్థితిపై స్థానికులు పంచాయితీ అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన స్పందించటం లేదని సిపిఎం నాయకుల దృష్టికి ప్రజలు తీసుకువచ్చారు . ఒకపక్క వర్షాలు, మరోపక్క గోదావరి వరద పెరుగుతున్న నేపథ్యంలో తక్షణమే అధికారులు స్పందించి చెరువులోని నీటిని బయటకు పంపించే విధంగా పూడికలు తీయించి, ఈ ప్రాంత ప్రజలను కాపాడాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యపై స్థానిక ప్రజా ప్రతినిధులు స్పందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి జిల్లా కమిటీ సభ్యులు బండారు శరత్ బాబు పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు వై వెంకట రామారావు పట్టణ కమిటీ సభ్యులు సిహెచ్ మాధవరావు, ధనకొండ రాఘవయ్య, శాఖ కార్యదర్శి ధనలక్ష్మి, పార్టీ సభ్యులు హైమావతి మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు..

# భాగ్యనగర సౌభాగ్యం నిలిపేదెలా? !



**హైదరాబాద్, జూలై26 :** (అక్షరం న్యూస్)

చిన్న వర్షం వచ్చినా హైదరాబాద్ రోడ్లు వరదలను తలపిస్తున్నాయి. మామూలు రోజుల్లో ట్రాఫిక్ చిర్రెత్తు కొచ్చేలా చేస్తోంది. ఎక్కడికి వెళ్లాలన్నా ఇబ్బందిగా మారుతోంది. వర్షాం వస్తే నరకం కనిపిస్తోంది. హైదరాబాద్ విస్తరిస్తున్నా అందుకు తగ్గట్లుగా డ్రైనేజీని ఆధునీకరించడం లేదు. అలాగే వానవస్తే నీరు పోయేలా చేయడం లేదు. వేలకోట్ల ఆదాయం వస్తున్నా నగరం అభివృద్ధి విషయంలో పాలకులు శ్రద్ద వహించడం లేదు. కెసిఆర్ హైదరాబాద్ గురించి కాకమ్మ కబుర్లు ఎన్నో చెప్పారు. హుస్సేన్ సాగర్‌ను కొబ్బరినీళ్లలా తయారు చేస్తానని ప్రగల్భాలు పలికారు. దాదాపు పదేళ్లు అధికారంలో ఉన్నా ఆ వైపు కన్నెత్తి చూడలేదు. ఇప్పుడు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర కావస్తోంది. అయినా ఎలాంటి పురోగతి కానరావడం లేదు. ప్రలను బుజ్జగించే పనులు తప్ప కఠినంగా నగర సుందరీకరణ, ట్రాఫిక్ ఫ్రీ రోడ్లను అభివృద్ది చేయడం లేదు. హైదరాబాద్ సమగ్రాభివృద్దికి ప్రణాళికలు సిద్దం కావాలి. ప్రధానంగా మురుగునీరు, చెత్త, ప్లాస్టిక్ వ్యర్థాలు,ట్రాఫిక్ సమస్యలు ఎప్పటినుంచో వేధిస్తున్నాయి. నగరంలో చెత్తను ఎక్కడపడితే అక్కడ వేసేస్తున్నారు. ఈ విషయంలో కఠిన నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంది. చెత్తను వీధుల్లో ఎక్కడ పడితే అక్కడ పడేసే విధానాలకు స్వస్తి పలకాలి. అవసరమైతే జరిమానాలు విధించాలి. దీనికితోడు నగరంలో రోడ్లపై వెలసిన ఆలయాలు,దర్గాలు, ఇతర కట్టడాల తొలగింపుపై కఠిన చర్చలకు ఉపక్రమించాలి. లేకుంటే అవి రోడ్లకు అడ్డంగా ఉండడం వల్ల ట్రాఫిక్ సమస్యలు వస్తున్నాయి. వీటి గురించి ఏ పార్టీ వారు కూడా మాట్లాడడం లేదు. మత కట్టడాలను తొలగించడం పాపమనా లేక, పార్టీలకు భయపడో కానీ వాటి జోలికి వెళ్లడం లేదు. హైదరాబాద్‌తో అనుబంధం ఉన్న వారిని, రాజకీయ పార్టీలను కూర్చోబెట్టి ఈ సమస్యలపై చర్చించాలి. రోడ్డు మధ్యలో ఉన్న ప్రార్థనా స్థలాలు, దర్గాల తొలగింపు అనివార్యం కావాలి. నగర సుందరీకరణ, విస్తరణలో వీటి తొలగింపు అత్యంత ముఖ్యం. అలాగే నాలాల ఆక్రమణలపై ఉక్కుపాదం మోపాలి. హైడ్రా కొంతమేర కూల్చివేతలు చేపట్టడం ఆహ్వానించదగ్గదే. అయితే నాలాల ఆక్రమణలను పెద్ద ఎత్తున తొలగించాలి. డ్రైనేజీ వ్యవస్థను పటిష్టం చేసుకోవాలి. వర్షం వస్తే కాలనీలు మునిగే పరిస్థితి నుంచి బయటపడేలా ప్రణాళికలు సిద్దం చూసుకో వాలి. హైదరాబాద్ రూపు రేఖలు మారబోతున్నాయన్న విశ్వాసం ప్రజల్లో కలగాలి. ప్రజలను కూడా ఇందులో బాధ్యులను, భాగస్వాములను చేయాలి. ఇప్పటికే శివారు ప్రాంతాలు బాగా అభివృద్ది చెందాయి. తెలంగాణకు మణిహారమైన హైదరాబాద్ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని సిఎం రేవంత్ రెడ్డి పదేపదే చెప్పడం కాకుండా ప్రణాళికలు సిద్దం చేయాలి. నగరంలో పారిశుద్ధ్య, మురుగు నీటి, తాగునీటి సమస్యలు గత కొన్నేళ్లుగా నిర్లక్ష్యానికి గురైనట్లు ఎవరైనా అంగీకరించాల్సిందే. భాగ్యనగరాన్ని మరింత ప్రణాళికా బద్ధంగా తీర్చిదిద్దేందుకు చర్యలు చేపట్టాల్సి ఉంది. దీనికితోడు మెట్రో విస్తరణ, మూసీ సుందరీకరణతో నగర రూపురేఖలు మారుతాయి. పట్టణ విపత్తుల నివారణకు, వాటిని ఎదుర్కొన డానికి తీసుకోవాల్సిన చర్యలను చేపట్టడంతో పాటు, ఎలాంటి విపత్కర పరిస్థితినైనా ఎదుర్కొని తక్షణ రక్షణ చర్యలు తీసుకొనే విషయంలో జాతీయ, రాష్ట్రేతర సంస్థలతో సమన్వయం చేసుకోవాలి. ఇప్పుడు హైడ్రా తన పనిని వేగంగా చురుకుగా చేపట్టడం కలసి వస్తోంది. అలాగే అన్యక్రాంతం అయిన భూములను పరిరక్షించేందుకు చర్యలు తీసుకుంటోంది. ఇకపోతే ప్రధానంగా నగరంలో డ్రైనేజీ సమస్య తీవ్రంగా ఉంది. సరైన డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో పాటు శివారు ప్రాంతాలు విస్తరించి, నగరంలో కలిసి పోవడం, పట్టణీకరణ విషయంలో క్రమపద్దతి లేకపోవడంతో నగరం నరకకూపంగా మారుతోంది. మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టులో భాగంగా సుమారు 110 చదరపు కి.మీల పట్టణ ప్రాంతం పునరుజ్జీవనం చేస్తామని సిఎం రేవంత్ పదేపదే ప్రకటించారు. అలాగే, నదీ తీర ప్రాంతంలో క్రొత్త వాణిజ్య, నివాస కేంద్రాలు వెలిసి, పాత హెరిటేజ్ ప్రాంతాలు క్రొత్తదనాన్ని సంతరించు కుంటాయి. ఇకపోతే జిహెచ్ఎంసి పరిధిలో మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక నిధులు కేటాయించాలి. ఎయిర్ పోర్ట్ వరకూ మెట్రో విస్తరణ సాకారమయితే మరింత సౌకర్యంగా ఉంటుంది. పాత నగరానికి మెట్రో విస్తరణ, మల్టీ మోడల్ సబర్బన్ రైలు ట్రాన్స్‌పోర్ట్ సిస్టమ్ వంటివన్నీ కూడా ట్రాఫిక్‌ను కంట్రోల్ చేసేవే. ఇకపోతే నగరంలో విలువైన భూములు అన్యాక్రాంతం అయినా గత పదేళు ్లగా పట్టింపు లేకుండా పోయింది. ఉమ్మడి రాష్ట్రంలో హైదరాబాద్‌లోని ప్రభుత్వ భూములు ఏ విధంగానైతే అన్యాక్రాం తమయ్యాయో, స్వరాష్ట్రంలో దానికి రెట్టింపు భూ విధ్వంసం జరిగింది. ఆనాటి గొలుసుకట్టు చెరువులు చాలా మాయం చేసి, కొండలు, గుట్టలను పిండి చేసి రియల్ ఎస్టేట్ ప్లాట్లుగా మార్చేసి అమ్మేశారు. గత ప్రభుత్వం క్షేత్రస్థాయిలో ప్రభుత్వ భూములకు రక్షణగా ఉండే వీఆర్ఓ, వీఆర్ఏలను రెవెన్యూశాఖ నుంచి దూరం చేయడంతో కబ్జాలకు ప్రభుత్వమే ఉసిగొలిపినట్టయ్యింది. అధికార అండతో విలువైన భూములను కాజేశారు. ఈ నేపథ్యంలో ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం హైదరాబాద్‌లో జరిగిన భూ విధ్వంసంపై దృష్టి పెట్టి కఠిన చర్యలకు ఉపక్రమించాలి. ప్రభుత్వ భూములను, చెరువులను కాపాడేందుకు హైడ్రా చేస్తున్న కృషికి అందరూ తోడ్పాటు అందించాలి. జీహెచ్ఎంసీ పరిధిని ఔటర్ రింగు రోడ్డు వరకు విస్తరిం చేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నందున, జీహెచ్ఎంసీతో పాటు ఔటర్ వరకు ఉన్న ప్రాంతాలు హైడ్రా పరిధిలోకి వచ్చాయి. చెరువుల కబ్జాలకు అడ్డుకట్ట వేయడం, ప్రభుత్వ స్థలాల పరిరక్షించడం, అక్రమ నిర్మాణాలను నియంత్రించడంలో ప్రధాన భూమికను పోషించనుంది. ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణతో పాటు విపత్తుల నిర్వహణలోనూ అది కీలకం. జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ పరిధిలో వేలాది ఎకరాల ప్రభుత్వ, చెరువు, వక్ఫ్, దేవాదాయశాఖ, పార్కులు, ఇనాం భూములు కబ్జాదారుల చెరల్లో ఉన్న విషయం తెలిసిందే. గత కొన్నేళ్లుగా ఈ ఆక్రమణలపై అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో ఇంకా చెరువులు, కుంటలు, నాలాలు, ప్రభుత్వ భూములు కబ్జాల పాలవుతూనే ఉన్నాయి. ఈ నేపథ్యంలో కబ్జాదారుల బారి నుంచి సర్కారు భూములకు విముక్తి కల్పించడంతోపాటు ఇకముందు ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా నిరోధించడం కోసం హైడ్రా చేపట్టిన పనులను స్వాగతించాలి.ఈ నేపథ్యంలో చెరువులు, కుంటల కబ్జాలపై వచ్చే ఫిర్యాదుల మీద హైడ్రా తక్షణమే స్పందిస్తుంది. హైదరాబాద్ నగరంలో శాటిలైట్ ఉపగ్రహ ఛాయాచిత్రాలతో ప్రభుత్వ రికార్డులను ఆధారంగా చేసుకొని హైడ్రా అధికారులు నీటిపారుదల, రెవెన్యూ, ఇంజినీరింగ్, టౌన్ ఎ÷–లానింగ్ అధికారులతో కలిసి సర్వే చేసి ఆక్రమిత భూముల వివరాలను వెలికితీసి, అక్రమ నిర్మాణాలను క్షేత్రస్థాయిలో పరిశీలించాలి. నగరంతో పాటు నగర శివారు ప్రాంతాల్లో ట్రాఫిక్ ఇబ్బందులు తగ్గించేలా పోలీసులతో సమన్వయం చేయాలి. ప్రధాన రహదారుల పక్కన ఫుట్‌పాత్‌లపై శాశ్వత ఆక్రమణల తొలగింపుపై ప్రత్యేక దృష్టిసారించాలి. వరద నిర్వహణకు జీహెచ్ఎంసీ, వాటర్ బోర్డు, ట్రాఫిక్ పోలీసులు ఏర్పాటు చేసిన బృందాల పనితీరును క్షేత్రస్థాయిలో నిరంతరం అప్రమత్తం చేయాలి. నిర్దిష్టమైన బృహత్ లక్ష్యాలతో సాగితేనే హైదరాబాద్ మంచి నగరంగా రాణించగలదు.

## పెండింగ్ స్కాలర్షిప్పు విడుదల చేయాలి

- ప్రైవేట్ స్కూల్లో అధిక ఫీజులు అరికట్టాలి
- ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ పేద విద్యార్థులకు 25 శాతం రాయితీ కల్పించాలి
- మాల మహానాడు జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లాడి పాల్ రాజ్ డిమాండ్



భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం /జులై 26 /అక్షరం న్యూస్ : మాల మహానాడు ముఖ్య కార్యకర్తల సమావేశం స్థానిక అయ్యప్ప కాలనీలో జరిగింది ఈ కార్యక్రమం దేగల శివ అధ్యక్షన జరిగింది .ఈ కార్యక్రమానికి మాల మహానాడు జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లాడి పౌల్ రాజ్ హాజరై మాట్లాడుతూ పేద విద్యార్థులు చదువుకోవాలంటేనే భయమేస్తుంద నీ గత ప్రభుత్వంలో సంవత్సరం కాలం స్కాలర్షిప్పు ఆగిపోయిన ఇప్పుడు రెండు సంవత్సరాలుగా స్కాలర్షిప్ ఆగిపోయి మొత్తం మూడు సంవత్సరాల నుంచి పేద విద్యార్థులు చాలా ఇబ్బందులు పడుతున్నార నీ చదువుకోకుండా స్కాలర్షిప్పు రాక ఇంట్లో డబ్బులు కట్టలేక రోజువారి కూలీగా మారారు ఏజెన్సీలో ఉన్న దళితుల పరిస్థితి చాలా దుర్భరమైన జీవితాన్ని అనుభవిస్తున్నారని పేదవాడు చదువుకుంటాని కి కూడా నోసుకొని పరిస్థితి వచ్చినయ ని ఏ ప్రభుత్వం వచ్చిన స్కాలర్షిప్ లేక మూడు సంవత్సరాలు గడుస్తున్నా గాని విద్యార్థులకు స్కాలర్షిప్స్ ఏద్దాం అన్న ఆలోచన కలగట్లేదని ఇకనైనా పేదరికం పోయే విధంగా చర్యలు చేపట్టాలని ఇంత మట్టుగా విద్యాశాఖ మంత్రి లేకపోవడం ఎంత దౌర్భాగ్యమో ఆలోచించాలని ఆయన దుయ్యబట్టారు కెసిఆర్ పాలన పునరావృతం అవుతుందని పెద్ద తేడా లేకుండా పోతుందని ఇప్పటికైనా రేవంత్ రెడ్డి పాలన విద్యార్థులకు అందుబాటులో ఉండాలని అది మన రాష్ట్ర విద్యార్థుల భవిష్యత్తుకి మంచిదని తక్షణమే పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్లను విడుదల చేసి విద్యార్థుల చదువుకి సహకరించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు ఈ కార్యక్రమంలో శ్యాము ,నాని ,తేగల రాజు , సాత్విక్ నాని ,దసింబాబు ,శాంతిరాజు, బర్ల రామకృష్ణ శ్రీశాంత్ దేగల రాజు తదితరులు పాల్గొన్నారు

## కమ్యూనిటీ హాల్‌కు భూమి పూజ



రాజన్న సిరిసిల్ల / ముస్తాబాద్/జులై-26(అక్షరం న్యూస్)

ముస్తాబాద్ మండలం గూడూరు గ్రామంలో బీ ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గా సాయం తో రాజ్య సభ సభ్యులు సురేష్ రెడ్డి నిధులతో శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానం వద్ద రూ. 5లక్షలు రూపాయలు తో యాదవ సంఘం కమ్యూనిటీ హాల్ కు భూమి పూజ చేశారు ఈ కార్యక్రమం లో గూడూరు గ్రామ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ చీటి వెంకటనర్సింగ రావు,బి ఆర్ ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు తాటాకర్ల ప్రభాకర్. కేటీఆర్ సేన ముస్తాబాద్ మండల అధ్యక్షుడు వంగూరి దిలీప్, గ్రామ మాజీ ఉపసర్పంచ్ మందటి పద్మ నాంపల్లి, యాదవ సంఘం అధ్యక్షుడు జాంపెల్లి వెంకటేష్, కోశాధికారి మందటి మహేందర్, యాదవ సంఘ సభ్యులు మరియు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన వారందరికీ రేషన్ కార్డు పత్రాలు అందజేత



మద్నూర్ / జూలై 27 (అక్షరం న్యూస్ -కామారెడ్డి )

మద్నూర్ మండల కెంద్రంలోని ఆయా గ్రామాలలో అర్హులై మంజూరైనా రేషన్ స్లిప్ లను వారికి అందించడం జరిగింది. శనివారం రోజున మద్నూర్ మండల కాంగ్రెస్ పార్టీ క్రియ శిలా నాయకులు పెద్ద తడుగుర్, చిన్న తదుగురు, అంతపూర్, సోమూర్, పెద్ద ఎక్లరా తదితర ఆయా గ్రామాలకు వెళ్లి మంజూరైనా రేషన్ స్లిప్ లు వారికి అందించడం జరిగింది. గ్రామాలలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలనలో అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు మంజూరు కావడం జరిగిందని తెలిపారు. ఎన్నో ఏళ్ళ నుండి ఎదురుచూస్తున్న రేషన్ కార్డులు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మంజూరు కావడం పట్ల లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ పార్టీ కు ప్రత్యక ధన్యవాదములు తెలిపారు. పేద వారికి నేనున్నాను అనీ కాంగ్రెస్ పార్టీ చేయూత అందిస్తున్న విధానం పట్ల రాష్ట్ర అన్ని వర్గాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ ఆనందం వ్యక్తం పర్చడం జరుగుతుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ చేయూతకు ప్రతి ఒక్కరు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి రుణపడి ఉంటామని తెలిపారు. జుక్కల్ ఎమ్మెల్యే కాంతారావు కు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులకు రేషన్ స్లిప్ లు అందుకున్న లబ్ధిదారులు ప్రత్యక ధన్యవాదములు తెలుపుతున్నారు. ఈ కార్యక్రమం లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దారస్వార్ సాయిలు, మీర్జాపూర్ ఆలయ చైర్మన్ రామ్ పటేల్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చౌలవార్ హన్మాండ్లు స్వామి, మెనూర్ మాజీ సర్పంచ్ విట్టల్ గురూజీ, సూసైటీ చైర్మన్ శ్రీనివాస్ పటేల్, మహేష్, కొండవార్ గంగన్నా, రాజు, ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఖైదీ-2 తరవాత తలైవాతో మరో మూవీ

**లోకేశ్ కనగరాజ్ మరో ప్రాజెక్ట్‌కు సిద్ధం**



తమిళ స్టార్ దర్శకుడు లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో రాబోతున్న తాజా చిత్రం కూలీ. రజినీకాంత్ కథానాయకుడిగా నటిస్తున్న ఈ చిత్రంలో అగ్ర నటులైన నాగార్జున, ఆమిర్ ఖాన్, సత్యరాజ్, ఉపేంద్ర, షౌబిన్ షబీర్, శృతి హాసన్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రం ఆగష్టు 10న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా వరుసగా ప్రమోషన్స్ చేస్తుంది చిత్రయూనిట్. అయితే ఈ మూవీ ప్రమోషన్స్‌లో భాగంగా ఒక ఇంటర్వ్యూలో పాల్గోన్న లోకేష్ తన అప్‌కమింగ్ ప్రాజెక్ట్‌ల గురించి స్పందించాడు.కూలీ' చిత్రాన్ని చూసిన తర్వాత రజనీకాంత్ సార్ తనతో కలిసి మరో సినిమా చేయాలని కోరారని లోకేష్ కనగరాజ్ తెలిపారు. అయితే, ఈ కొత్త ప్రాజెక్ట్ 'కూలీ 2' కాదని లోకేష్ స్పష్టం చేశారు. 'కూలీ సినిమాకు సరైన ప్రారంభం మరియు ముగింపు ఉన్నాయి కాబట్టి, అది 'కూలీ 2' అయ్యే అవకాశం లేదు' అని ఆయన పేర్కొన్నారు. దీనిబట్టి, రజనీకాంత్, లోకేష్ కాంబినేషన్‌లో రాబోయే తదుపరి చిత్రం పూర్తిగా కొత్త కథాంశంతో ఉంటుందని తెలుస్తోంది. అయితే ఈ ప్రాజెక్ట్ ఖైదీ 2 తర్వాత ఉంటుందని లోకేష్ వెల్లడించాడు.

## ఎస్ఎస్ఎంబీ 29 ఆడియో ఆల్బమ్ పనులు

**ఫిలింనగర్ సర్కిల్‌లో ఓ వార్త హల్**



గ్లోబల్ స్టార్ డైరెక్టర్ ఎస్ఎస్ రాజమౌళి కాంపౌండ్ నుంచి వస్తోన్న ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ ఎస్ఎస్ఎంబీ 29 . మహేశ్ బాబు హీరోగా తెరకెక్కుతున్న ఈమూవీ షూటింగ్ దశలో ఉంది. బాలీవుడ్ భామ ప్రియాంకా చోప్రా ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. జక్కన్న ఇంట్లో ఎంఎం కీరవాణి మూవీ ఆడియో ఆల్బమ్ కంపోజింగ్ మొదలు పెట్టాడట. ప్రస్తుతం రాజమౌళి ఫామ్‌హౌస్‌లో ఎస్ఎస్ఎంబీ 29 ఆడియో ఆల్బమ్ పనులు కొనసాగుతున్నాయని ఫిలింనగర్ సర్కిల్‌లో ఓ వార్త హల్ చల్ చేస్తోంది. అంతేకాదు మ్యూజిక్ ఆల్బమ్ మేకింగ్‌లో జక్కన్న కూడా భాగం కాబోతున్నాడని టాక్. మరోవైపు సుమారు 100 మంది స్టంట్‌మెన్లు భారీ యాక్షన్ సీక్వెన్స్ కోసం హైదరాబాద్‌లోని అల్యూమినియం ఫ్యాక్టరీలో రిహార్సల్స్ సెషన్‌లో పాల్గొంటు-న్నారని ఇన్‌సైడ్ టాక్. ఈ థ్రిల్లింగ్ సీక్వెన్స్‌ను టాంజానియాలో సాగే మేజర్ షెడ్యూల్‌లో షూట్ చేసేందుకు జక్కన్న టీ-ం రెడీగా ఉన్నట్టు-ఆసక్తికర వార్త ఇండస్ట్రీ సర్కిల్‌లో రౌండప్ చేస్తోంది. మొత్తానికి జక్కన్న టీ-ం క్రేజీ అప్‌డేట్‌తో మహేశ్ బాబు ఫాలోవర్లు, అభిమానులు ఫుల్ ఖుషీ అవుతున్నారు. మహేశ్‌బాబు ఈ సినిమా కోసం ఇప్పటికే మేకోవర్ మార్చుకుని.. లాంగ్ హెయిర్, గడ్డం, పోనీ-టె-యిల్ లుక్‌లోకి మారిపోయి అందరిలో జోష్ నింపుతున్నాడు. యాక్షన్ డ్రామా నేపథ్యంలో ఆఫ్రికన్ అడ్వెంచరస్ ప్రాజెక్ట్‌గా వస్తోన్న ఈ చిత్రాన్ని దుర్గా ఆర్ట్స్ బ్యానర్‌పై కేఎల్ నారాయణ తెరకెక్కిస్తున్నారు. ఈ మూవీని 2027 మొదటి త్రైమాసికంలో ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేయబోతున్నట్టు తెలుస్తోండగా.. జక్కన్న టీం నుంచి క్లారిటీ- రావాల్సి ఉంది.

## 37 బంతుల్లో సెంచరీ..

**టిమ్ డేవిడ్ సునామీ**



ఆస్ట్రేలియా, విండీస్ మద్య జరుగుతున్న %u%20 సిరీస్‌లో మూడో మ్యాచ్‌లో అ ద ్ ు భ ు త ్ వి జ య ్ ం ం సాధించింది ఆసీస్. టిమ డేవిడ్ రికార్డుస్థాయిలో కొట్టిన సెంచరీ ఇన్నింగ్స్‌కే హైలైట్. 37 బంతుల్లోనే సెంచరీ చేసిన సెయింట్ కిట్స్‌లో మ్యాచ్‌లో ఆరు వికెట్ల తేడాతో విజయాన్ని అందించాడు. కేవలం 37 బంతుల్లోనే 11 సిక్సర్లు బాది తన తొలి టీ20 సెంచరీని నమోదు చేశాడు డేవిడ్. వెస్టిండీస్ 4 వికెట్ల నష్టానికి 214 పరుగులు చేసినప్పటికీ ఆస్ట్రేలియా ఇంకా 23 బంతులు మిగిలి ఉండగానే విజయం సాధించి ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో 3-0 ఆధిక్యాన్ని సంపాదించింది.పవర్‌ప్లేలో మూడు వికెట్లు కోల్పోయిన తర్వాత ఒత్తిడిలో ఉన్న ఆసిస్‌కు టిమ్ డేవిండ్ అండగా నిలబడ్డాడు.

# ఇంగ్లాండ్ 669 ఆలౌట్..భారత్‌పై 311 రన్స్ ఆధిక్యం!



ఇంగ్లండ్ వర్సెస్ భారత్ మధ్య జరుగుతున్న నాలుగో టెస్టులో ఇంగ్లండ్ జట్టు భారీ స్కోరుతో చెలరేగింది. తొలి ఇన్నింగ్స్‌లో కంగారు జట్టు 669 పరుగులకు ఆలౌటైంది. నాలుగో రోజు శనివారం ఆటను 544/7తో ప్రారంభించిన ఇంగ్లాండ్... మిగతా మూడు వికెట్లతో మరో 125 పరుగులు జత చేసి ఆఖరికి 311 పరుగుల ఆధిక్యం సాధించింది. ఓవర్‌నైట్ స్కోరులో 77 పరుగులతో క్రీజులో ఉన్న కెప్టెన్ బెన్ స్టోక్స్ తన అద్భుత ఆటతీరుతో శతకం పూర్తి చేసి, 141 పరుగులు (198 బంతుల్లో 11 ఫోర్లు, 3 సిక్స్‌లు) సాధించాడు. బ్రైడన్ కార్స్ 47 పరుగులతో (54 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్స్‌లు), లియామ్ డాసన్ 26 పరుగులతో తోడిచ్చారు. ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్ హైలైట్స్‌గా – జో రూట్ 150 పరుగులు (248 బంతుల్లో 14 ఫోర్లు) చేస్తూ మెరిశాడు. ఓపెనర్లు జాక్ క్రాలీ 84 (113 బంతుల్లో 13 ఫోర్లు, 1 సిక్స్), బెన్ డకెట్ 94 (100 బంతుల్లో 13 ఫోర్లు) పరుగులు చేశారు. వన్‌డౌన్ ప్లేయర్ ఓలీ పోప్ 71 (128 బంతుల్లో 7 ఫోర్లు) కూడా కీలకంగా నిలిచాడు. భారత బౌలింగ్ విభాగంలో రవీంద్ర జడేజా నాలుగు వికెట్లు తీసినప్పటికీ, భారీ స్కోర్‌ను అడ్డుకోవలేకపోయాడు. బుమ్రా, వాషింగ్టన్ సుందర్ చెరో రెండు వికెట్లు, అనంతు కాంబోజ్, మహ్మద్ సిరాజ్ చెరో వికెట్ తీశారు. ఇంతలో బెన్ స్టోక్స్ అరుదైన ఘనతను సొంతం చేసుకున్నాడు. ఒకే టెస్టులో ఐదు వికెట్లు (5/72) పడగొట్టి, సెంచరీ (141) చేసిన ఐదో ఆటగాడిగా రికార్డుల్లోకి ఎక్కాడు. టెస్టు క్రికెట్‌లో 42 ఏళ్ల తర్వాత ఈ ఫీట్ సాధించడంతో, అతని ఘనత మరింత ప్రత్యేకతను సంతరించుకుంది. గతంలో ఈ ఘనతను డెన్నిస్ అట్కిన్సన్ (1955), గ్యారీ సోబర్స్ (1966), ముస్తాక్ మహమ్మద్ (1977), ఇమ్రాన్ ఖాన్ (1983) మాత్రమే నమోదు చేశారు. భారత బౌలర్లలో రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్ రెండేసి వికెట్లు తీయగా.. సిరాజ్, బమ్రా, అన్షుల్ కంబోజ్ తలో వికెట్ పడగొట్టారు.ఇంగ్లండ్ ఆధిక్యం ఇప్పటికే 186 పరుగులు చేరింది. ఈ మ్యాచ్‌లో టీమిండియా విజయవకాశాలు సన్నగిల్లాయి. డ్రా చేసుకోవడం మినహా భారత జట్టు ముందు మరో ఆప్షన్ లేదు.225/2 ఓవర్‌నైట్ స్కోర్‌తో మూడో రోజు ఆటను ప్రారంభించిన ఇంగ్లండ్‌కు ఓవర్‌నైట్ బ్యాటర్లు ఓలీ పోప్, జోరూట్ అదిరిపోయే ఆరంభాన్ని అందించారు. అద్భుతంగా బ్యాటింగ్ చేసిన ఈ జోడీ.. భారత బౌలర్లను సమర్థవంతంగా ఎదుర్కొంది. ఈ క్రమంలో ఓలీ పోప్ 93 బంతుల్లో హాఫ్ సెంచరీ సాధించగా.. జోరూట్ 99 బంతుల్లో అర్ధశతకాన్ని సాధించాడు. ఈ జోడీని విడదీసేందుకు శుభ్‌మన్ గిల్ చేసిన ప్రయత్నాలన్నీ విఫలమయ్యాయి. దాంతో ఇంగ్లండ్ 332/2 స్కోర్‌తో లంచ్ బ్రేక్‌కు వెళ్లింది.రెండో సెషన్ ఆరంభంలో వాషింగ్టన్ సుందర్‌కు బంతిని అందించిన శుభ్‌మన్ గిల్..ఆశించిన ఫలితాన్ని అందించాడు. ఓలీ పోప్‌ను క్యాచ్ ఔట్‌గా పెవిలియన్ చేర్చిన సుందర్.. నాలుగో వికెట్‌కు నమోదైన 144 పరుగుల భాగస్వామ్యానికి తెరదించాడు. ఆ వెంటనే డేంజరస్ హ్యారీ బ్రూక్(3)ను స్టంపౌట్ చేశాడు. అప్పటికే 80 ఓవర్లు పూర్తవ్వడంతో భారత్ కొత్త బంతిని తీసుకుంది. బెన్ స్టోక్స్‌తో జత కలిసిన జోరూట్.. తన జోరును కొనసాగించాడు. తనదైన శైలిలో బ్యాటింగ్ చేస్తూ పరుగుల మోత మోగించాడు. అన్షుల్ కంబోజ్ వేసిన 96వ ఓవర్ తొలి బంతిని బౌండరీకి తరలించిన జో రూట్ 178 బంతుల్లో సెంచరీ పూర్తి చేసుకున్నాడు. మరోవైపు స్టోక్స్ కూడా అతనికి అండగా నిలవడంతో ఇంగ్లండ్ 433/4 స్కోర్‌తో టీ బ్రేక్‌కు వెళ్లింది. ఆఖరి సెషన్‌లోనూ ఇంగ్లండ్ తన దూకుడు కొనసాగించింది. స్టోక్స్ 97 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. అనంతరం వేగంగా ఆడే ప్రయత్నం చేశాడు. ఈ క్రమంలో అతనికి క్రాంప్స్ రావడంతో 66 పరుగుల వ్యక్తిగత స్కోర్ వద్ద రిటైర్డ్ హర్ట్‌గా మైదానం వెనుదిరిగాడు. క్రీజులోకి జెమీ స్మిత్ రాగా.. జోరూట్ 246 బంతుల్లో 150 పరుగుల మార్క్ అందుకున్నాడు. జోరూట్‌ను జడేజా స్టంపౌట్‌గా పెవిలియన్ చేర్చగా.. స్మిత్‌ను బుమ్రా కీపర్ క్యాచ్‌గా ఔట్ చేశాడు. దాంతో స్టోక్స్ మళ్లీ బ్యాటింగ్‌కు దిగాడు. క్రిస్ వోక్స్‌ను సిరాజ్ ఔట్ చేయగా.. లియామ్ డాసన్‌తో కలిసి స్టోక్స్ ఆచితూచి ఆడాడు. మరో వికెట్ పడకుండా మూడో రోజు ఆటను ముగించాడు.

## టెస్ట్ క్రికెట్ నుంచి జస్ప్రీత్ బుమ్రా రిటైర్డ్ అవుతారు

మహ్మద్ కైఫ్ వీడియో సంచలనం!

ఇండియా, ఇంగ్లాండ్ జట్ల మధ్య నాలుగో టెస్ట్ మ్యాచ్ మాంచెస్టర్‌లోని ఓల్డ్ ట్రాఫోర్డ్ స్టేడియంలో జరుగుతుంది. ఈ మ్యాచ్‌లో టీమిండియా బౌలింగ్ అంతగా ప్రభావం చూపలేదు. దీంతో మూడో రోజు ఇంగ్లాండ్ బ్యాటర్లు భారీగా పరుగులు సాధించారు. టీమిండియాకు చెందిన ఇద్దరు కీలక బౌలర్లు జస్ప్రీత్ బుమ్రా, మహ్మద్ సిరాజ్ వికెట్ల కోసం చాలా కష్టపడ్డారు. ఈ మ్యాచ్‌లో జస్ప్రీత్ బుమ్రా బౌలింగ్ అత్యంత ఆశ్చర్యం కలిగించింది.మూడో రోజు జస్ప్రీత్ బుమ్రా తన పాత ఫామ్‌లో అస్సలు కనిపించలేదు. బుమ్రా వేగం కూడా 125 నుంచి 130 కేఎంపీహెచ్ మధ్యనే ఉంది. ఇది సాధారణంగా ఎప్పుడూ కనిపించదు. టీమిండియా బుమ్రా నుంచి ఎక్కువ వికెట్లు ఆశిస్తున్నప్పటికీ.. ఈ స్టార్ బౌలర్ ఈ మాంచెస్టర్ టెస్ట్ మ్యాచ్‌లో ఇప్పటివరకు కేవలం ఒక వికెట్ మాత్రమే తీయగలిగాడు. ఇప్పుడు జస్ప్రీత్ బుమ్రా గురించి మాజీ క్రికెట్ మహ్మద్ కైఫ్ వీడియో ఒకటి వెలుగులోకి వచ్చింది. ఆ వీడియోలో కైఫ్ బుమ్రా రిటైర్మెంట్ గురించి మాట్లాడారు.మూడో రోజు జస్ప్రీత్ బుమ్రా బౌలింగ్‌ను చూసి మహ్మద్ కైఫ్ కూడా ఆశ్చర్యపోయాడు. దీని తర్వాత మహ్మద్ కైఫ్ తన ఇన్‌స్టాగ్రామ్‌లో ఒక వీడియోను షేర్ చేశాడు. ఈ వీడియోలో కైఫ్ ఇలా అన్నాడు. "జస్ప్రీత్ బుమ్రా భవిష్యత్తులో టెస్టు క్రికెట్ ఆడే అవకాశం లేదని నేను భావిస్తున్నాను. అతను తన శరీరంతో చాలా ఇబ్బందులు పడుతున్నాడు. టెస్టు క్రికెట్ నుండి రిటైర్ అయ్యే అవకాశం ఉంది. ఈ మ్యాచ్‌లో అతని వేగం స్పష్టంగా కనిపించలేదు. అతను చాలా నిజాయితీ గల వ్యక్తి. తాను 100 శాతం ఇవ్వలేకపోతున్నానని, వికెట్లు తీయలేకపోతున్నానని అతనికి అనిపిస్తే, అతను స్వయంగా నిరాకరించవచ్చని నేను అనుకుంటున్నాను. వికెట్లు వచ్చినా రాకపోయినా, అతని వేగం 125-130 %ఎజూప్త% మాత్రమే ఉంది. అతను తీసిన ఒకే ఒక్క వికెట్ కూడా కీపర్ ముందు డైవ్ చేసి పట్టిన క్యాచ్ ద్వారా లభించింది. ఫిట్‌గా ఉన్న బుమ్రా వేగం ఇంత తక్కువగా ఉండదు. అతని బంతి చాలా వేగంగా వెళుతుంది." అని మహ్మద్ కైఫ్ పేర్కొన్నారు.ఇంగ్లాండ్ సిరీస్‌కు ముందు జస్ప్రీత్ బుమ్రా గురించి చాలా చర్చ జరిగింది. ఈ ఆటగాడు బాగా రాణిస్తే టీమిండియా సిరీస్‌ను గెలుస్తుందని, అయితే జస్ప్రీత్ బుమ్రా ప్రభావవంతంగా లేకపోతే గెలవడం కష్టమని భావించారు. బుమ్రా అద్భుతంగా బౌలింగ్ చేసినప్పుడు, ఇతర బౌలర్ల మద్దతు లభించకపోవడం తరచుగా కనిపిస్తుంది. బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో కూడా ఇలాంటిదే జరిగింది. మాంచెస్టర్ టెస్టులో బుమ్రా బౌలింగ్‌లో అంతగా పదును కనిపించలేదు. నాలుగో టెస్టులో ఇప్పటివరకు బుమ్రా 28 ఓవర్లు వేసి 95 పరుగులు ఖర్చు చేసి కేవలం ఒక వికెట్ మాత్రమే తీయగలిగాడు.

## జో రూట్ సరికొత్త చరిత్ర

జో రూట్ శుక్రవారం నాల్గో టెస్ట్ మూడవ రోజున, భారత్‌పై 150 పరుగులు సాధించాడు. దీంతో కొత్త చరిత్ర సృష్టించాడు. రూట్ ఈ సమయంలో అనేక రికార్డులను బద్దలు కొట్టాడు. అతను ఇప్పుడు టెస్ట్ క్రికెట్‌లో అత్యధిక పరుగులు చేసిన రెండో ఆటగాడిగా నిలిచాడు. అదే సమయంలో, అతను భారతదేశానికి వ్యతిరేకంగా అత్యధిక సెంచరీలు సాధించిన ఆటగాడిగా కూడా నిలిచాడు. రూట్ ఇంకా టెస్ట్ క్రికెట్‌లో మరిన్ని రికార్డులను బద్దలు కొడతాడు. కానీ భారత దిగ్గజం విరాట్ కోహ్లీ టెస్ట్ క్రికెట్‌లో ఒక రికార్డును కలిగి ఉన్నాడు, రూట్ ఎప్పటికీ బద్దలు కొట్టలేడు.రూట్ టెస్ట్ క్రికెట్‌లో బ్యాట్స్‌మెన్‌గా కోహ్లీ కంటే చాలా ముందుకు వెళ్ళాడు. కానీ అతను కెప్టెన్సీలో కోహ్లీ కంటే చాలా వెనుకబడి ఉన్నాడు. కెప్టెన్‌గా కోహ్లీ రూట్ కంటే ఎక్కువ మ్యాచ్‌లు గెలిచాడు. అదే సమయంలో, కెప్టెన్‌గా బ్యాటింగ్‌లో కూడా కోహ్లీ, రూట్ కంటే ముందున్నాడు. రూట్ ఎప్పటికీ బద్దలు కొట్టలేని ఒకే ఒక్క రికార్డు ఇదే. ఎందుకంటే రూట్ ఇప్పుడు ఇంగ్లాండ్ కెప్టెన్సీని వదిలేశాడు. అదే సమయంలో కోహ్లీ టెస్ట్ క్రికెట్ నుంచి రిటైర్మెంట్ తీసుకున్నాడు.కోహ్లీ 68 టెస్ట్ మ్యాచ్‌లలో భారత జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించాడు, ఇందులో టీమ్ ఇండియా 40 సార్లు విజయం సాధించింది. కేవలం 17 మ్యాచ్‌లలో మాత్రమే అతను ఓడిపోయాడు, అయితే 11 మ్యాచ్‌లు డ్రాగా ముగిశాయి. ఈ సమయంలో కోహ్లీ విజయ శాతం దాదాపు 59గా ఉంది.కెప్టెన్‌గా కోహ్లీ బ్యాటింగ్‌లో కూడా అద్భుత ప్రదర్శన కనబరిచాడు. కోహ్లీ కెప్టెన్‌గా టెస్ట్ మ్యాచ్‌లలో దాదాపు 55 సగటుతో 5864 పరుగులు చేశాడు. ఈ సమయంలో అతను 20 సెంచరీలు , 7 డబుల్ సెంచరీలు సాధించాడు.రూట్ 64 మ్యాచ్‌లలో ఇంగ్లాండ్ జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించాడు. ఈ సమయంలో అతను కెప్టెన్‌గా 27 మ్యాచ్‌లు గెలిచాడు. అతను 26 మ్యాచ్‌లలో ఓడిపోయాడు. అయితే 11 మ్యాచ్‌లు డ్రాగా ముగిశాయి. రూట్ కెప్టెన్‌గా దాదాపు 43 శాతం విజయాలను సాధించాడు.కెప్టెన్‌గా రూట్ దాదాపు 47 సగటుతో 5295 పరుగులు చేశాడు. అతను 26 అర్ధ సెంచరీలు, 14 సెంచరీలు సాధించాడు. రూట్ కెప్టెన్‌గా బ్యాటింగ్‌లో కూడా కోహ్లీ కంటే వెనుకబడి ఉన్నాడు.మాజీ కెప్టెన్ జో రూట్ మాస్టర్ క్లాస్ మూడో రోజు హైలైట్, అతను అవుట్ అయ్యే ముందు అద్భుతమైన 150 పరుగులు చేశాడు.రూట్ ఇన్నింగ్స్ ఇంగ్లాండ్‌ను భారత స్కోరును దాటడానికి దోహదపడ్డాయి, అంతేకాకుండా అతను అనేక దీర్ఘకాల రికార్డులను కూడా బద్దలు కొట్టాడు. అతను 12,000 టెస్ట్ పరుగులు సాధించిన అత్యంత వేగవంతమైన ఇంగ్లీష్ బ్యాట్స్‌మన్ అయ్యాడు, టెస్టులలో అత్యధికంగా 150ం స్కోర్‌లకు అలిస్టర్ కుక్ రికార్డును కూడా అధిగమించాడు.ఓల్డ్ ట్రాఫోర్డ్‌లో




జరుగుతున్న %×చీణ జం జుచీ+% 4వ టెస్ట్ మ్యాచ్‌లో 3వ రోజు ఇంగ్లాండ్ తన ఆధిపత్యాన్ని ప్రదర్శించింది., ఎందుకంటే భారతదేశం తొలి ఇన్నింగ్స్‌లో 358 పరుగులకు ఆధిక్యంలో ఉండగా, ఆట ముగిసే సమయానికి ఇంగ్లాండ్ 544/7 పరుగులు చేసింది. కెప్టెన్ బెన్ స్టోక్స్ 77 పరుగులతో అజేయంగా, లియామ్ డాసన్ 21 పరుగులతో అజేయంగా ఉన్నారు. 4వ రోజు ఆట ముగిసే సమయానికి ఆతిథ్య జట్టు 186 పరుగుల ఆధిక్యంలో ఉంది.2021 తర్వాత తొలిసారిగా, భారతదేశం ఒక టెస్ట్ ఇన్నింగ్స్‌లో 500 కంటే ఎక్కువ పరుగులు చేయడానికి అనుమతించింది. భారత పేస్ విభాగం ప్రభావాన్ని చూపడంలో విఫలమైంది. జస్ప్రీత్ బుమ్రా ఒక్క వికెట్ మాత్రమే తీయగలిగాడు, అరంగేట్రం చేసిన అన్షుల్ ఒక వికెట్ మాత్రమే పడగొట్టాడు. మహమ్మద్ సిరాజ్ అలసిపోయినట్లు కనిపించి ఒక వికెట్‌తో తన వంతు పాత్ర పోషించాడు. రవీంద్ర జడేజా , వాషింగ్టన్ సుందర్ స్పిన్ ద్వయం చెరో రెండు వికెట్లు పడగొట్టింది.

## ఆసియా కప్ టోర్నీ షెడ్యూల్ వచ్చేసింది


**సెప్టెంబర్ 9 నుంచి ప్రారంభం**

ఆసియాలోని క్రికెట్ టీమ్స్ ప్రతిష్టాత్మకంగా తీసుకునే ఆసియా కప్ 2025 తేదీలు ఎట్టకేలకు ఖరారయ్యాయి. ఈ టోర్నీని సెప్టెంబర్ 9 నుంచి ప్రారంభించేందుకు ఆసియా క్రికెట్ కౌన్సిల్ నిర్ణయించింది. సెప్టెంబరు 9 నుంచి ప్రారంభమై సెప్టెంబర్ 28తో ముగించేందుకు ప్రణాళికలు చేస్తున్నారు. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ) వేదికగా ఈ టోర్నమెంట్ జరుగుతుందని నిర్వాహకులు వెల్లడించారు. దుబాయ్, అబుదాబి నగరాల్లో ఆటగాళ్లకు ఆతిథ్యం ఇవ్వనున్నారు. అయితే ఈ సారి ఆసియా కప్ నిర్వహణ బాధ్యత భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ)దే అయినప్పటికీ తటస్థ వేదికల్లో నిర్వహించేందుకు బీసీసీఐ అంగీకారం తెలిపింది. పాకిస్థాన్ దేశంలో రాజకీయంగా, వీసాల పరంగా కొన్ని ఆంక్షలున్న నేపథ్యంలో ఈ టోర్నీని యూఏఈలో నిర్వహించేందుకు రంగం సిద్ధం చేశారు. ఆసియా కప్ టోర్నీలో మొత్తం 8 దేశాల జట్లు పాల్గొంటాయి. వాటిలో భారత్, పాకిస్థాన్, శ్రీలంక, బంగ్లాదేశ్, ఆఫ్ఘానిస్థాన్, యూఏఈ, హాంకాంగ్, ఓమన్ జట్లు ఈ టోర్నీలో తలపడనున్నాయి. ఇందులోని మ్యాచ్‌లన్నీ టీ-20 ఫార్మాట్‌లో జరుగుతాయి. భారత్‌కు చిరకాల ప్రత్యర్థి అయిన పాకిస్థాన్ ఒకే గ్రూపులో ఉండే అవకాశం ఉంది. ఒకవేళ ఒకే గ్రూప్‌లో ఉంటే లీగ్ దశలో ఒక మ్యాచ్.. సూపర్-4లో మరోసారి ఇరుజట్లు తలపడే అవకాశం ఉంది. మరోవైపు ఇరు జట్లు ఫైనల్‌కు అర్హత సాధించవచ్చు. .



# పవన్ సార్ నన్ను నమ్మారు

## కింగ్‌డమ్ సెన్సార్ పూర్తి





విజయ్ దేవరకొండ కథానాయకుడిగా గౌతమ్ తిన్ననూరి దర్శకత్వం లో రూపొందుతోన్న చిత్రం 'కింగ్‌డమ్'. మిస్టర్ బచ్చన్ ఫేమ్ భాగ్య శ్రీ బోర్స్ హీరోయిన్ గా నటిస్తోంది. సితార ఎంటర్-టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగ వంశీ, సాయి సౌజన్య ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. ఇప్పటికే రిలీజ్ అయిన సాంగ్స్, టీ-జర్ సినిమాపై అంచనాలను అమాంతం పెంచేసాయి. వరుస పరాజయాల తర్వాత విజయ్ దేవరకొండ నుండి ఒక హిట్ సినిమా రాబోతుందని ఫ్యాన్స్ ధీమాగా ఉన్నారు. ఈ నెల 31న వరల్డ్ వైడ్ గా థియేటర్స్ లో అడుగుపెడుతోంది కింగ్‌డమ్. ఈ నేపథ్యంలో సెన్సార్ కార్యక్రమాలు పూర్తి చేసుకుంది కింగ్‌డమ్. రొటీన్ రెగ్యులర్ కథ కాకుండా ఒక డిఫ్రెంట్ కథతో వస్తున్న కింగ్‌డమ్ టీమ్ ను సినిమా వీక్షించిన సెన్సార్ సభ్యులు అభినందిచారు. ముఖ్యంగా హీరో విజయ్ దేవరకొండ నటన పట్ల సెన్సార్ సభ్యుల సూపర్బ్ రెస్పాన్స్ వచ్చిందట. అయితే సినిమాలో కాస్త వైలెన్స్ ఎక్కువగా ఉందని, అలాగే లిప్ లాక్స్ వంటివి ఉండడంతో సెన్సార్ టీమ్ నుండి యూఎ సర్టిఫికెట్ ను జారీ చేసారు. అలాగే కొన్ని డబుల్ మీనింగ్ డైలాగ్స్ ను మ్యూట్ చేశారట. మరోవైపు కింగ్‌డమ్ -ట్రైలర్ మరికొన్ని కొన్ని గంటల్లో రిలీజ్ కాబోతుంది. -ట్రైలర్ లాంఛ్ ఈవెంట్ ను తిరుపతిలో గ్రాండ్ గా నిర్వహించబోతున్నారు.

## గర్ల్‌ఫ్రెండ్‌తో గడపాలన్నదే కోరిక



కింగ్డమ్ విడుదల నేపథ్యంలో విజయ్ దేవర కొండ బిజీగా ఉన్నారు. తన గర్ల్‌ఫ్రెండ్ కోసం ఎక్కువ సమయం కేటాయించాల నుందన్నారు. మంచి హిట్ కోసం ఎదురుచూస్తున్న విజయ్ తన ఆశలన్నీ 'కింగ్డమ్' పైనే పెట్టు-కున్నారు. ఈ సినిమా విడుదల తేదీ దగ్గర పడుతుండడంతో వరుస ప్రచారాల్లో పాల్గొం టూ ఆసక్తికర విషయాలు పంచుకుంటున్నారు. మానవ సంబంధాలు ప్రపంచంలో అన్నిటికంటే ముఖ్యమైనవి. గత రెండేళ్లలోనే నాకు వీటి విలువ తెలిసొచ్చింది. గత రెండు, మూడేళ్లుగా నేను జీవించిన విధానం నాకే నచ్చలేదు. కుటుంబంతో కలిసి సమయాన్ని గడపలేదు. అమ్మానాన్న, స్నేహితులు, గర్ల్‌ఫ్రెండ్ ఎవరికీ సమయాన్ని కేటాయించలేదు. ఈ విషయాన్ని నాకు నేనే ఒకరోజు గ్రహించాను. అప్పటినుంచి నా పద్ధతి మార్చుకున్నాను. ఇప్పుడు నా వాళ్ల కోసం సమయాన్ని వెచ్చిస్తున్నాను. వాళ్లందరితో కలిసి విలువైన -టైమ్‌ను ఆస్వాదిస్తున్నాను' అని తెలిపారు. ప్రస్తుతం ఈ కామెంట్స్ వైరల్ అవుతుండగా విజయ్ చెప్పిన గర్ల్‌ఫ్రెండ్ ఎవరంటూ మరోసారి చర్చ మొదలైంది. ఇక స్టార్ హీరోయిన్ రష్మిక, విజయ్ రిలేషన్‌లో ఉన్నట్లు ఎప్పటినుంచో వార్తలు వస్తున్న విషయం తెలిసిందే. ఇదే ఇంటర్వ్యూలో విజయ్ దేవరకొండ తన డ్రెస్సింగ్ స్టైల్ గురించి ప్రస్తావించారు. తనకు సౌకర్యంగా ఉండే దుస్తులు వేసుకుంటానని అన్నారు. ఎలాంటి డ్రెస్ వేసుకున్నా దాన్ని ఎంజాయ్ చేస్తానని చెప్పారు. ఇక 'కింగ్డమ్' జులై 31న ప్రేక్షకుల ముందుకురానుంది. గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో రూపొందిన ఈ సినిమాలో భాగ్యశ్రీ బోర్సే కథానాయిక. సత్యదేవ్ కీలక పాత్ర పోషించారు. జులై 28న దీని ప్రీరిలీజ్ ఈవెంట్ జరగనుంది.





### నటి శృతిహాజన్ ఆసక్తికర కామెంట్స్



టాలీవుడ్ స్టార్ హీరోయిన్‌గా తనకంటూ మంచి గుర్తింపు సంపాదించుకుంది శృతి హాసన్. అనతి కాలంలోనే భాషతో సంబందం లేకుండా దాదాపు అందరు స్టార్ హీరోలతో జతకట్టింది. ప్రజంట్ తెలుగు, తమిళ, హింది, ఇంగ్లీష్ ఇండస్ట్రీలలో తనదైనా మార్క్ క్రియేట్ చేసుకుంటుంది. అయితే ఇండస్ట్రీ ఏదైనప్పటికి నటీ-మణుల తొలి సినిమాలు ఆశించిన విజయాన్ని అందుకోలేకపోతే, వారిపై తక్షణమే విమర్శలు మొదలవుతాయి. 'ఐరన్ లెగ్' అనే అనుచితమైన లేబుల్ వేసి, సినిమా ఫలితం వారిపై మోపడం సాధారణ మైంది. కానీ హీరోల విషయంలో మాత్రం దాని గురించి అంతగా పట్టించుకోరు. నటీ-మణుల పట్ల ఈ వివక్షత శ్రుతి హాసన్ కూడా కెరీర్ ప్రారంభంలోనే ఎదుర్కొందట.. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న శ్రుతి, తన బిగినింగ్ జర్నీ గురించి మాట్లాడుతూ.. గత ఫలితాల్ని పక్కనపెట్టి, నాపై నమ్మకంతో 'గబ్బర్ సింగ్'లో అవకాశం ఇచ్చిన పవన్ కళ్యాణ్ గారికి, హరీష్ శంకర్ గారికి కృతజ్ఞతలు. నన్ను వారు నమ్మి మంచి అవకాశం ఇచ్చారు. అదృష్టవంతురాలు లేదా దురదృష్టవం తురాలు అని పిలవడం నాకు ఇష్టం ఉండదు. నేను నా పనిని ప్రేమిస్తున్నాను. నటన పట్ల నా అభిరుచి నన్ను ఈ స్థాయికి తీసుకొచ్చింది. బాక్సాఫీస్ వద్ద '3' మూవీ పెద్దగా ఆడకపోయినా, 'కొలవెరి డి' పాట మాత్రం ఘన విజయాన్ని సాధించింది. నేటి ఓటీటీ, పాన్ ఇండియా టెండ్‌లో ఆ సినిమా విడుదలై ఉంటే, అది పెద్ద హిట్ అయ్యేదని నమ్ముతున్నాను' అని అన్నారు. అలాగే శ్రుతి హాసన్ రజనీకాంత్ హీరోగా నటిస్తున్న 'కూలీ' సినిమాలో ప్రీతి అనే పాత్రలో నటిస్తున్న విషయం తెలిసిందే ఇందులో భాగంగా ఈ మూవీ గురించి కూడా మాట్లాడుతూ.. 'ఒక మ్యూజిక్ వీడియో పనిలో ఉన్నప్పుడు, దర్శకుడు లోకేష్ కనగరాజ్ కథ చెప్పగా, వెంటనే స్క్రిప్ట్ నచ్చి ఒప్పుకున్నాను. ఈ సినిమాలో సీనియర్ నటు-డు సత్యరాజ్ కుమార్తెగా నటిస్తున్నాను. ఇది నా కెరీర్‌లో చాలా ప్రత్యేకమైన పాత్ర' అని చెప్పారు.

# ముంబై థియేటర్ వద్ద అనూహ్య ఘటన

### నటుడు,నిర్మాత మాన్‌సింగ్‌పై నటి రుచి గుజ్జర్ చెప్పుతో దాడి


ముంబైలోని ఓ థియేటర్ వద్ద నటి రుచి గుజ్జర్.. బాలీవుడ్ యాక్టర్, ప్రొడ్యూసర్ మాన్ సింగ్‌ను చెప్పుతో కొట్టడం ప్రస్తుతం బాలీవుడ్‌లో చర్చనీయాంశంగా మారింది. బాలీవుడ్ యాక్టర్, నిర్మాత, దర్శకుడు మాన్ సింగ్ తాజాగా తెరకెక్కించిన చిత్రం 'సో లాంగ్ వ్యాలీ'. ఈ సినిమా ప్రమోషన్ కార్యక్రమంలో భాగంగా జూలై 25న ముంబైలోని సినీపోలిస్ థియేటర్ వద్ద మాన్ సింగ్ చిత్ర యూనిట్‌తో పాటు-హాజరయ్యారు. ఇదే సమయంలో అక్కడకు వచ్చిన హీరోయిన్ రుచి గుజ్జర్ ఆయనపై చెప్పుతో దాడి చేశారు. అంతటితో ఆగకుండా, 'తనకు మాన్ సింగ్ ఇవ్వాల్సిన డబ్బులు ఇప్పటికీ ఇవ్వలేదని' బహిరంగంగా ఆరోపించారు.

రుచి గుజ్జర్ మాట్లాడుతూ.. మాన్ సింగ్ నాకు రూ. 25 లక్షలు ఇవ్వాలి. చాలా రోజులుగా అడుగుతున్నా, నిర్లక్ష్యం చేస్తున్నారు. చివరికి ఇలా బహిరంగంగా ఎదుర్కోనాల్సి వచ్చింది అని చెప్పారు. చిత్ర నిర్మాతలు గాడిదలపై కూర్చుని ఉన్నట్లు- చిత్రీకరించిన కొన్ని ప్లకార్డులను ఆమె ప్రదర్శించి కాస్త హడావిడి చేసింది. ప్రస్తుతం. ఈ వీడియో నెట్టింట వైరల్ అవుతోంది. అయితే గతంలో మ్యూజిక్ ఆల్బమ్‌లకు సంబంధించి తనకు రావాల్సిన రెమ్యునరేషన్ కోసం ఆమె ఇలా హడావిడి చేసినట్లు- తెలుస్తోంది.

మాన్ సింగ్ పై దాడి చేసే సమయంలో నిర్మాత కరణ్ ఆయనకు మద్దతుగా నిలిచారు. అక్కడే ఉన్న మూవీ టీం సభ్యులు రుచిని అడ్డగించి అక్కడి నుంచి తీసుకెళ్లారు. రుచి గుజ్జర్ ప్రముఖ మోడల్, యాక్ట్రెస్. మ్యూజిక్ వీడియోలు, వెబ్ కంటెంట్ ద్వారా బాలీవుడ్‌లో గుర్తింపు తెచ్చుకున్నారు. 2023లో మిస్ హర్యానా -టైటిల్ గెలుచుకున్నారు. ఈ ఏడాది కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ప్రధాని మోదీ ఫోటోతో కూడిన నెక్లెస్ ధరించి అంతర్జాతీయంగా వార్తల్లో నిలిచారు. ఇప్పుడు నిర్మాతపై చెప్పుతో దాడి చేసి మళ్లీ వివాదాల్లోకి వచ్చారు. ఈ ఘటనకు సంబంధించిన వీడియోలు ఇప్పటికే సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. యాక్టర్స్, క్రిటిక్స్, ప్రేక్షకులు ఈ ఘటనపై విభిన్న అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. రుచి చేసిన పనిని కొంతమంది సపోర్ట్ చేస్తున్నా, మరికొంతమంది ఈ విధానాన్ని తప్పుబడుతున్నారు.




## అందాలను ఈ రేంజ్ లో ఆరబోస్తున్నా పట్టించుకోరేంటయ్యా



ఇండస్ట్రీలో ఎదగాలంటే అందం, అభినయం మాత్రమే కాదు లక్ కూడా ఉండాలి. అలా లక్ లేకపోవడం వలన టాలెంట్ ఉన్నా కూడా పైకి రాలేకపోతున్నవారు చాలామంది ఉన్నారు. స్టార్ హీరోల సినిమాల్లో నటించినా.. మొదటి సినిమా హిట్ తరువాత మరో హిట్ అందుకోలేకపోతున్న హీరోయిన్స్ కుప్పలుతెప్పలుగా ఉన్నారు. అలా అని వారందరూ ప్రేక్షకులకు దూరంగా ఉన్నారు అంటే పొరపాటే. నిత్యం సోషల్ మీడియాలో అందాలను ఆరబోస్తూ మేము దేనికైనా సిద్దమే అని చెప్పుకొస్తున్నారు.

ఇక అవకాశాల కోసం అందాలను ఆరబోస్తూ దేనికైనా సిద్ధం అనే నటీమణుల్లో దేవియాని శర్మ కూడా చేరింది. సేవ్ ది టైగర్స్ వెబ్ సిరీస్ లో ఎంతో పద్దతిగా.. లాయర్ గా కనిపించినా.. సైతాన్ సినిమాలో రక్తం కళ్లచూసి. జనాలను భయపెట్టినా దేవియానిలోని నటన మాత్రమే బయటకు కనిపిస్తుంది. టాలెంట్ ఉన్నా కూడా అవకాశాలు లేక మగ్గిపోతున్న నటీమణుల్లో దేవియాని కూడా ఉంది. ఒక్క ఛాన్స్.. ఒకే ఒక్క ఛాన్స్ ఇచ్చి చూదండి. చెడుగుడు ఆడేసుకుంటాను అని శపథం కూడా చేసేస్తుంది. అవకాశాలు ఇంట్లో కూర్చుంటే రావు కదా. అందుకే తానేంటో.. తానేం చేయగలదో.. ఎలాంటి పాత్రలకు అయినా ఒకే చెప్పగలదో లేదో అనేది ఆమె సోషల్ మీడియా చూస్తేనే తెలిసేలా దేవియాని ఫోటోషూట్స్ తో అదరగొట్టేస్తుంది. చీరకట్టు నుంచి బికినీ వరకు.. మోడ్రన్ పాత్ర నుంచి అమ్మ పాత్ర వరకు ఎలాంటి పాత్రకు అయినా తాను సెట్ అవుతాను అని చెప్పుకొస్తుంది. నిత్యం హాట్ హాట్ ఫోటోషూట్స్ తో కుర్రకారుకు కునుకే లేకుండా చేస్తుంది.మొన్నటికి మొన్న వైట్ బికినీలో అందాలను ఆరబోసి షేక్ చేసిన దేవియాని.. తాజాగా బాత్ టబ్ లో ఎద అందాలను ఆరబోసి పిచ్చెక్కించింది. గ్లిట్టర్ బాడీ కాన్ డ్రెస్ లో అదరగొట్టేసింది. అయితే ఇంతగా అమ్మడు అందాలను ఆరబోసినా కూడా అమ్మడికి మాత్రం అవకాశాలు కరువయ్యాయి. ప్రస్తుతం దేవియాని ఫోటోలు సోషల్ మీడియాను షేక్ చేస్తున్నాయి. అందాలను ఆరబోసినా ఏ డైరెక్టర్ పట్టించుకోవడం లేదంట య్యా.. ఒకసారి చూడండి అమ్మడిని కూడా అంటూ నెటిజన్స్ కామెంట్స్ పెడుతున్నారు.



Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609